ఏప్రిలు 1937. | ఆంధ్రభూమి, సచిత్ర – మాసపత్రిక | సంపుటము-6 సంచిక-3.

ఆంధ్రభూమి

సర్వవిషయములను చర్చించు
సచిత్రాంధ్ర మాసపత్రిక.

స్థాపితము ౧౯౩౩.
సాలుచందా 1-8-0.
సంపాదకుడు :
ఆంధ్ర శేషగిరిరావు, బి.ఏ.

సంపుటి : ౬. ఈశ్వర, ఆశ్వయుజము : అక్టోబరు, 1937. సంచిక : 3.

సంపాదకీయసమాలోచన

౧. మదరాసు శాసనసభలో ఆంధ్రరాష్ట్రము :—

శ్రీయుత అయ్యదేవర కాళేశ్వరరావు మొదలగు ఆంధ్రమహాశయుల యాలోచీవలన మదరాసు శాసనసభాసభ్యులకు నాయకుడుగా ఎన్నుకొనబడిన రాజగోపాలాచార్యులవారు నిండు శాసనసభలో తన్ను నాయకుడుగా ఎన్నుకొన్న ఆంధ్రుల సమక్షమున ప్రస్తుతము ఆంధ్రరాష్ట్రము అప్రస్తుతమన్నారు. ఆచార్యులవారు ఆంధ్రరాష్ట్రమున కిట్లు పంగనామము పెట్టినారు. ఆంధ్రోద్యమ జనకులగు వెంకటప్పయ్య పంతులు, భోగయ్యపంతులు మొదలగువారు ఈవిషయమున మూకబధిరులగుట విచిత్రముగనున్నది. ఆంధ్రరాష్ట్రీయ కాంగ్రెస్ సంఘము ఆంధ్రరాష్ట్ర విషయమున శాసనసభలో తగుమైన ఆందోళనము సలుప ఆంధ్ర కాంగ్రెస్ శాసనసభ్యులకు ఆదేశమిచ్చియున్నది. రాజగోపాలాచార్యులవారి ఆజ్ఞా దృఢబంధమున ఆంధ్రకాంగ్రెస్ [illegible] ములువగలిగిరి. స్వజాతికైన ద్రోహముచేయగలరుగాని ఆంధ్రశాసనసభ్యులు, ఆచార్యుల వారి కనుసన్నను కాదనలేకున్నారు.

౨. కార్యనిర్వాహక న్యాయవిచారణ శాఖల విభజనము :—

విభజనము జరుగవలయునని కాంగ్రెస్‌వారు చిరకాలముగ ఆందోళన చేయుచుండిరి. కాని ఇప్పుడు మద్రాసు ప్రధాని విభజనము అవసరములేదని అనుచున్నాడు. ఇట్లు అనుటకు అతడు చూపిన కారణము చిత్రమైనదిగనున్నది. ఇపుడు ప్రభుత్వము కాంగ్రెస్‌వారి వశమైనది కావున కార్యనిర్వాహక న్యాయవిచారణ శాఖల విభజనము అవసరములేదట! అయితే ఇప్పటిరీతినే ప్రభుత్వము ఎప్పుడును కాంగ్రెస్‌వారి వశమే అయియుండునని ఆచార్యులవారి తలంపు కాబోలును. కలకాలము కాంగ్రెస్‌వారే ప్రభుత్వము సాగింతురని ప్రధానత్వము వహించినప్పటినుండియు మితవాద శిఖామణిగా మారిపోయిన ఆచార్యులవారు నమ్మవచ్చును

గాని మఱియెవ్వరును నమ్మజాలరు. అదియునుగాక కార్యనిర్వాహక న్యాయవిచారణ శాఖల విభజనము అక్కరలేదనుట ఒక్క ఆచార్యులవారి మతమేకాని ప్రకాశముగారి మతము కానట్లున్నది. కానట్లు ప్రకాశముగారు స్పష్టముగ శాసనసభలో సెలవిచ్చియున్నారు. ఇది మంత్రుల సమష్టి బాధ్యతకు ఎట్లు గుఱుతుకాగలదు? కాంగ్రెస్ మంత్రి మాణిక్యుని చర్యలు ఈరీతిని ఎట్లుచూచినను అవకతవకగా నున్నవి.

౬. ఢిల్లీ దోమలకొఱకు పదునాలుగులక్షల రూపాయిలు :—

చలిజ్వరమనబడు మలేరియాజ్వరము ఒకప్పుడు మన్యప్రాంతములందు మాత్రము ఉండునది. ఇప్పుడది హిందూదేశమున అన్నితావులయందును కనిపించుచున్నది. ఈజ్వరము దోమలవలన కలుగునదియనుట అందరును ఎఱిగినదే. కాని దోమలను లేకుండ చేయుటెట్లు? ఢిల్లీనగరమున దోమల నివారణముకొఱకు పదునాలుగులక్షల రూపాయిలను వెచ్చించిరి. రాజధాని నగరమగుటను ఇండియా ప్రభుత్వమువారు అంతసొమ్ము అచ్చట ఖర్చుపెట్టగలిగిరి. మామూలు మునిసిపాలిటీలును, జిల్లాబోర్డులును తమ ఆవరణయందుగల దోమలను నాశనముచేయుటకు వలయు ఖర్చును భరింపజాలవు. దేశమంతయు దోమలమయమైయుండగా ఒక్క నగరమున అవిలేకుండ చేయుట సాధ్యముకాదు; సాధ్యమైనను అందువలన సాధింపబడు ప్రయోజనము విశేషమైనది కాజాలదు. కావున దోమలకొఱకు ఢిల్లీ నగరమున వెచ్చింపబడిన పదునాలుగులక్షల రూపాయిలును వ్యర్థమేయగును.

౭. 'ల్యాండు రెవిన్యూ తగ్గింపబడవలయును' :—

ఈవిషయమునుగూర్చి రావుబహద్దరు సి. యస్. సుబ్రహ్మణ్యముగారు చెప్పిన క్రింది వాక్యములు శాసనసభ్యులెల్లరును తమ ఆలోచనకు కొనిరాతగినవిగానున్నవి: 'ల్యాండు రెవిన్యూ విషయమున ఒక విషమ విషయముకలదు, వసూలుచేయుట కది సులభమైనది. ప్రభుత్వమువారి చిత్తమునుబట్టి అది హెచ్చింపబడుటకు సులభతరమైనది. ఈపన్ను హెచ్చుదలను నిరోధించుటకు రైతులు ఎప్పుడుకాని ఏకీకృతులై ఆందోళన సాగింపలేదు. అప్పుడప్పుడు వారు చేయుచువచ్చిన విన్నపములను రివిన్యూబోర్డువారు బుట్టదాఖలు చేయుచువచ్చిరి. ధనికుడు, దరిద్రుడు అను భేదములేకుండ ఎల్లరును నూటికి అరువదివంతులు పంటలో పన్ను క్రింద కట్టుచున్నారు. ఆదాయపుపన్నున ఇంతటి అక్రమములేదు. రూపాయికి ఆరు పైసలు అనుచో నూటికి మూడువంతులయినది. సూపర్ టాక్సుతో కూడిన ఇన్ కమ్ టాక్సున రూపాయికి ముప్పదిరెండున్నర పైసల పన్నుకలదు. అది అయినను నూటికి పదునారువంతులు మాత్రమే అయినది. దీనినిబట్టి చూచినచో భూమిపన్ను ఎంతటి ఘోరమైనదిగనున్నదో తెలియనగును. నూటికి ఎనుబదిమందికికూడ మించిన జనులకు వ్యవసాయమే ప్రధానవృత్తియైయుండిన హిందూదేశమున వ్యవసాయవృత్తి అంత దుర్భరమైనదిగా చేయబడరాదు. చేయబడినది కావుననే వ్యవసాయమును నిరక్షరాస్యులు, నిర్భాగ్యులు వృత్తిగా

చేకొన్నారు. విద్యావంతుల చిత్తము వ్యవసాయమువైపు మరలుటలేదు. అడ్డులేకుండ భూమిపన్నును పెంచుచువచ్చిన కారణమున దేశమున నిరుద్యోగము పెచ్చుపెరిగినది.'

౯. గ్రామమున ఉపాధ్యాయుడు ఈ పనినికూడ చేయవలయును:—

'గ్రామమున ఉపాధ్యాయుడు చదువుచెప్పుట అను ఒక్కపనినేగాదు గ్రామసౌభాగ్యము నుపలక్షించి అతడు చేయవలసిన పనులు ఇంకను పెక్కుగలవు. అట్టి పెక్కు పనులలో టీకాల ఇనస్పెక్టరునుచూచి గ్రామస్థులు భయపడకుండ చేయుట యొకటి. నాగరకత ప్రబలిన డెల్టాగ్రామములందుకూడ ప్రస్తుతము ప్రజలు టీకాల ఇనస్పెక్టరును చూచిన ఎర్రబట్టను చూచిన ఎద్దులవలె బెదరుచున్నారు. ప్రజారోగ్యదృష్టి గ్రామస్థులలో కొఱవడియున్నదనుట కిదియొక ప్రబల నిదర్శనము. గ్రామములందు ఇట్టి శోచనీయ పరిస్థితులు తొలగించుటకు అచటి ఉపాధ్యాయులు ఉద్యమింపవలయును. చదువుచెప్పుట అను పనికితోడు ఇట్టి పనులనుకూడ చేయుచువచ్చినగాని నిజమైన గ్రామసౌభాగ్యము జరుగదు. ఉపాధ్యాయులీసత్యమును గ్రహింతురుగాక, అని మన్నారుగుడి రేంజి డిప్యూటీ ఇనస్పెక్టర్ ఆఫ్ స్కూల్సు వారిటీవల ఒక ఉపన్యాసమున చెప్పియున్నారు. గ్రామ పునర్నిర్మాణ విషయమున శ్రద్ధ పెట్టుచున్న వారెల్లరును ఉపాధ్యాయు లిట్టివిధినికూడ నిర్వహించునట్లు చూడవలసియున్నది.

గంగమ్మకు నమస్కారము

సీ॥ హరజటాజూట కూటాగ్రపూజితరంగ
సైకతశ్రేణీ విశాలభంగ
కైలాసగిరిసంగ, ఘనకలుషవిభంగ
సుజనగణ స్తుత సుప్రసంగ
మహిత శోభాభాసమానాంబుజతరంగ
జాహ్నుకర్ణాగ్ర సంస్రవదభంగ
నిర్మలవీచికా సీతమోహాసంగ
సౌరభాంభోజ ప్రశాంతరంగ

గీ॥ సాంద్రవనతట పర్వతసైకతముల
దిరిగి జనులను బోషించు ధీరమతివి
దేవీ! మందాకినీ! జగత్పావనీ! ము
దమ్ము ననుబ్రోవుమమ్మ వందనము నీకు.

—(కర్మవీరము నుండి.)

40 ఔన్సుల నెత్తురు

40 ఔన్సుల రక్తమునుండి కాని ఒక ఔన్సు శుక్లము ఉత్పత్తి కాదని శాస్త్రవేత్తలు చెప్పుచున్నారు. దీనినిబట్టి శుక్లము ఎంత విలువయైనదో తెలిసికొనవచ్చును. అట్టి శుక్లము మూత్రములోగాని, స్వప్నములోగాని పోవుచున్నచో ఇక పురుషునకు ఇహలోక సుఖమెక్కడ? కాబట్టి సుఖానందములపై దృష్టియున్నచో

శుక్లనష్టమును

ఎంతమాత్రమును అశ్రద్ధచేయక వెంటనే చికిత్సచేసి శుక్లరక్షణము గావించుకొనవలయును. పలుచబడిన వీర్యమును గట్టిపఱచి అమితముగా వీర్యవృద్ధిని కలిగించు వనమూలికలకు రాజైన రత్నపురుష

ప్రధానద్రవ్యముగా చేయబడిన

రత్నపురుషలేహ్యము

క్రమముగా సేవించుటచే తప్పక శుక్లరక్షణము జరుగును, మరియు ఈరత్నపురుషలేహ్యసేవనమువలన

కండపుష్టి	:	కాయపుష్టి
బలము	:	ఆరోగ్యము
శరీరబింకం	:	జీవితసౌఖ్యం

పొందుదురు. రత్నపురుషతో అమోఘవీర్యములగు పెక్కు ఇతర వనమూలికలుచేర్చి తయారుచేయబడిన తియ్యని రసాయనము. శుక్లనష్టమును సూటిగ కుదుర్చు మధురమగు మందు. మేహరోగుల పాలిటి వరప్రసాదము.

నెలకు ఒక పౌను. వెల రూ. 3-0-0. తపాలాఖర్చులు ప్రత్యేకము.

రత్నపురుష డిపో,

3/40 పెద్దినాయునివీధి,

మదరాసు.



దేవీపూజయెందుకు?

ఇది ఆశ్వజశుక్ల పక్షపాడ్యమి మొదలు నవమివరకు హిందూదేశమంతటను జరుపబడును. 'ఇచ్ఛాశక్తి జ్ఞానశక్తి క్రియాశక్తి' స్వరూపిణియగు మహాకాళిపూజ రాత్రిపూట జరుగును కావుననే నవరాత్రియనిపేరు. అట్లు జరుపలేనివారు మూలానక్షత్రము మొదలు కొనియైనను పూజింతురు: దీనిని తొల్లి రావణుని సంహరింప విజయార్థియై రాముడును, కామాంధుడగు దుర్యోధనునిజయింప ధర్మరాజాదులును చేసిరి, జయార్థులైన రాజులు ఆచరించి జయమునుగాంచిరి. విజయ దశమినాటి సంధ్యాకాలము చాలారమ్యముగా నుండును గాన ప్రజలు దేవునితో సహాయులేగి శమీ వృక్షమును పూజింతురు. శమిప్రీత్యర్థము ఆ పూజ యీదిగువ మంత్రముతో చేయబడును.

శ్లో॥ శమీ శమయతే పాపం శమీ శత్రు వినాశనీ ।
అర్జునస్య ధనుర్ధారీ రామస్య ప్రియవాదినీ ॥
శమీ శమయతే పాపం శమీ లోహిత కంటకా ।
ధారిణ్యర్జునబాణానాం రామస్యప్రియవాదినీ ॥
కరిష్యమాణ యాత్రాయాం ।
యథా కాలం సుఖంమయా ।
తత్రనిర్విఘ్నకర్త్రీత్వంభవ శ్రీరామపూజితే ॥

ఈ నవరాత్రులను రాజులు బేతాళపూజ చేసి, జయధ్వానములతో తమరాష్ట్ర పొలిమేరలను దర్శింతురు.

దీనినే కొందరు సరస్వతీపూజయనియు, దుర్గాపూజయనియు వాడుదురు వారివారి భావముల నాధారపడినది యీవిషయము. ఈనవరాత్రులనే దక్షిణదేశమున బొమ్మల కొలువందురు. యంత్రశాలలందు. ఆయుధపూజ చేయుదురు. ఈదినములలో నేపల్లెటూళ్లయందుగిలకలనుపట్టుకురుపూర్వమునందు యువకులు గురువునొద్ద విలువిద్యనభ్యసించి వీరపూజసలుపుచు, గురువును, తోటి విద్యార్థులను తనగృహమునకు కొనిపోయి తల్లిదండ్రులఎదుట తనవిద్యానైపుణ్యమును చూపి, వారికి నేత్రపర్వముచేసెడివారు. వారు సంతసమంది గురువునకు దక్షిణయిచ్చి వానిచే 'జైవిజయీభవ దిగ్విజయీభవ' అను ఆశీర్వాదము పొందుచుండెడివారు. అట్టి వీరరసమంతరించిన ఈదినములలో ఆశరాసనమున యింతబూడిదపోసి తల్లిదండ్రుల మొఖాన కొడుతున్నారు. ఈఆచారము- ఆంధ్రులరవలైనట్టు—గతీమని ఎప్పుడు మారిపోయినదో తెలియదు. వీరత్వము చెట్లుగుట్టలు పట్టి పోయినది. దేశమున దౌర్భాగ్యము అవహించినది: అట్టి వీరరసము ప్రజ్వలింపజేసి కొనుటకే ఈపూజ అనాదినుండి జరుగుచు

న్నది కాని బూరెలు, పాలముంజిలు, వెన్న ప్పాలు, మొదలైవి ఆమెపేరు చెప్పి తినుటకు కాదు.

కాని మహాఋషులు ఈపూజ ఈకాలము నందు కలుగుఉద్రేకమును మంచిమార్గమున పెట్టుట కేర్పడినదని చెప్పక యే తెలియుచు న్నది. ప్రకృతిలో కలసిమెలసి తిరుగుటచే పురుషునకు స్త్రీకిని నూతన శోభ కలుగు ననుటలో అనుమానము లేదు.

ఆశ్వయుజమాసంతో శరదృతువు ప్రారంభము. గగనలక్ష్మి కారుమబ్బులకౌగిలినుండి తప్పించుకొని ప్రకాశించును. భూదేవిజలకమార్చి తుడుచుకొనట్లు కాంతివంతముగా నుండును. ప్రతివృక్షమునుండీ ఉబికివచ్చు నూతనకొమ్మలు రెమ్మలు ప్రకృతికి ఒకపచ్చని పట్టుశాలువకట్టినట్లుండును. అట్టి చిగురులను తిని పంచమస్థాయిలో కూయు కోకిలగానముతోను ప్రకృతి లక్ష్మి కొప్పులోని పూవులా యనునట్లు పూసిని చంపక, చేమంతి, మాలతీమందార పారుజాత కుసుమములయొక్క కమ్మని వాసనలతోను, సమీరుని శీతల వాయువులతోను, పృథివి యవ్వనాంగవలె శీతకిరణుని కౌగిలిలో నున్నదా యనిపించును. వీటిని పంచేంద్రియములతో అనుభవించు మానవునకు నూతన శోభ కలుగును. అట్లు ఉద్రేకము కట్టుబాటు లేనిచో, ఉబికివచ్చు నది సముద్రమున జేరి నసించునట్లు వీనిజ్ఞానము నసించి అచిరకాలముననే మృతుడగుట తటస్థించును. ఆనకట్టు కట్టి, నదీవేగమును ఆపినట్లు యిట్టి నియమములు పెట్టి మానవుని, జీవితమును పొడగించిరి మహాత్ములు. యీప్రపంచమున ఆయురారోగ్యమునే ప్రధానముగా నెంచువారికి యిది వింతకాదు. ఆఉద్రేకమే కామము. అట్టి దానిని ధ్వంసము చేయుటకు జ్ఞానమవసరము అట్టి జ్ఞానము పెంపొందుటకు మనోనిశ్చలత ప్రధానము. ఆనిశ్చలతను అలవరచుకొనుటకే యీ నియమము.

జ్ఞానమే దేవత్వము. కామమే రాక్షసత్వము. కాని ఇట్లు పెంపొందిన జ్ఞానము పశుతుల్యమగు కామమును నిర్మూలించును అందుచేతనే యీశక్తిని మహిషాసుర మర్దని అని సంబోధించుటలోని యర్థము. మానవునకు జననము మొదలు జ్ఞానబోధచేయునది మాతగనుక అట్టిశక్తిని మాతృరూపముగా నెంచిరి. ప్రేమకు స్థానమగు తల్లిని పూజించుటయే యీశక్తిపూజకు మూలము.

భావదాస్యమున పడిన ఆంధ్రసోదర సోదరీమణులందరూ ఆ ఆదిశక్తిని పూజించి ధన్యులగుదురుగాక!

—కొత్తపల్లి రామమూర్తి.

ఆంధ్రజ్యోతి

మోల్మేన్—వారపత్రిక

సాలుచందా రు 3. విడిపత్రిక 9 పైసలు.

బర్మాలోని 1,60,000 ఆంధ్రుల క్షేమానికి పాటుబడుచున్న వారపత్రిక. ఇందు కార్మిక, సాంఘిక, రాజకీయ, వాణిజ్య విషయములు నిష్పాక్షికముగ చర్చించబడును. దీనికి బర్మా అంతటను ప్రచారము గలదు. పత్రికలో తమసరకులను ప్రకటించిన మంచి లాభమును పొందగలరు. వివరములకు:

ఎడిటర్, "ఆంధ్రజ్యోతి"
185, లోవర్ మెయిన్ రోడ్డు,
మోల్మేన్-అని వ్రాయుడు.

అక్షరాక్షరానికి అర్థముగల "పంచాక్షరి"

జీవామృతము

జీ వి తో త్సా హ ము క లు గ చే యు ను
వా జీ క ర ణ ము
మృ త్యు వు ను దూ ర ము చే యు ను
త ను వు న కు దా ర్ఢ్య ము ని చ్చు ను
ము ద ము ను క లి గిం చు ను

మధురమయ జీవనానికి, అమృతమయమగు ఆరోగ్యానికి

జీ వా మృ త ము

ఆయుర్వేదాశ్రమం 88 మదరాసు.

లక్ష్మీకవచము

వలయుకోరికలొసంగుటలో అమోఘము — వలసినకార్యసాఫల్యమొనగూర్చుటలో అద్భుతము

పరీక్షయందు తీర్ణులు కాదలంచిన విద్యార్థులకు ప్రత్యక్ష సరస్వతి. ఉద్యోగములేక వల్లాడు వారికిఁ బనిగల్పించుటయందును, కోర్టువ్యాజ్యములలో దగుల్కొని బాధపడువారిని గెల్పించుటయందును, దారిద్ర్య సాగరమున క్రుంగి దరిగానక దుఃఖించువారిని లక్ష్మీప్రసన్నులుగా జేయుటయందును, గొప్పకల్పవృక్షము. సంతానములేక చింతించు దంపతులకు సంతానమొసంగి సంతోషవార్ధి నోలలాడించు చింతామణి. వేయేల? ఏకోరికతో నీకవచమును ధరింతురో ఆకోరిక సమకూర్చుటలో నిలవేల్పు. ఈకవచము దైవోపాసకులచే బీజాక్షర సంయుక్తమై లక్ష్మీప్రతిమ నలరారునట్లుగా గల్పింపఁబడినది. దీనిని ధరించి, వలసినకార్యసాఫల్యములు పొందినవారలొసగిన యోగ్యతాపత్రములను, దీనిని ధరించవలసి వచ్చినప్పుడు మీరుచేయవలసిన పూజావిధానము- లక్ష్మీస్తోత్రముగల పొత్తము మీఆర్డరుకవచముతోఁ బంపబడును.

నోటు:—లక్ష్మీప్రతిమతోఁగూడి బీజాక్షర సంయుక్తమైన యీకవచము పంచలోహ నిర్మితమైన మైలగాలిసోకిన బలము చెడకుండాయుండునటుల తావీజుగాచుట్టి ధరించుటకు వీలుగానుండులాగు కొండీలతోను, చక్కనిపట్టుత్రాడులోను సమర్పబడి యున్నది. వెల రూ 1—4—0 మాత్రమే. డిటో వెండిది రూ 1—12—0. లక్ష్మీకవచనిలయం, రాజమండ్రి.

ఆరోగ్యవిజ్ఞానము

పనసపండ్లు రక్తవృద్ధినిచ్చును. మెదడు నరములు, కండరములు వీనికి బలకరముగా నుండును.

... ...

అమితముగా తిన్న అజీర్ణముకలుగును. విరుగుడిగా అరటిపళ్లు తినుట మంచిది.

... ...

సీతాఫలములు వీర్యవృద్ధికరముగా నుండును.

... ...

అమితముగా తినువారు తినినవెంటనే కొంచము నీరుత్రాగుట మంచిది.

... ...

పండ్లనొప్పులు, తీపులు, పోట్లు మున్నగు జబ్బులందు జమ్మిపుల్లతో పండ్లుతోముట మంచిది. లేదా జమ్మిచెక్క కషాయము పుక్కిలిబట్టినను గుణకారిగానుండును.

... ...

గర్భము ధరించినతరువాత కూడా పిల్లకు పాలు యిచ్చుట మాతాశిశువులకు అనారోగ్యము.

... ...

ఆలుబఖారాపండ్లు ప్రతిదినమును పరగడుపున తినినచో పైత్యవికారములను పోగొట్టి సుఖవిరేచనము కలుగజేయును.

... ...

యీడెపండ్లు లేక తునికిపండ్లు మోహావేశమును కల్గజేసి వీర్యమునకు పటుత్వమును ఇచ్చును.

... ...

కాని నేత్రరోగము అజీర్ణము కలుగును. ఉప్పుగాని పంచదారగాని విరుగుడిగా వాడవలెను.

నాగజెముడు పండ్లు పొడిదగ్గులయందు ఉబ్బసములయందు గుణకారిగానుండును.

... ...

రాత్రికాలమందు పడకగదులలో విస్తారముగా దీపములుంచుట అనారోగ్యకరము.

... ...

రంగువస్త్రముకన్న తెల్లనివస్త్రము ఆరోగ్యప్రదము.

... ...

కోలపాల అనుకూరను. కూరగా ఉపయోగించినచో గర్భధారణశక్తిని వృద్ధిచేయును గొడ్డుబోతుదనము పోగొట్టును. స్త్రీలకు పాలను వృద్ధిచేయును.

... ...

చుక్కకూర మలబద్ధమును పోగొట్టును.

... ...

పొన్నగంటికూర నేత్రవ్యాధులను మూలరోగములందును గుణకారిగానుండును

... ...

మెంతికూర స్త్రీలకు గర్భాశయమును బాగుపఱచి ఋతుస్రావమును చక్కజేయును.

... ...

అకాలనిద్రపోయిన నేత్రరోగములు చెవుడు మొదలగు శిరోరోగములు కలుగును.

... ...

తమలపాకు కాడలతో లవంగాలను అరగదీసి పట్టువేసినచో ఎట్టి తలనొప్పియైనా పోవును.

... ...

గడ్డం పెంచితే గొంతు జలుబు చేయదు.

... ...

చింతచెట్టు నీడ మంచిదికాదు.

BRILLIANT ACHIEVEMENT

in the First Valuation of the

SOUTH INDIA CO-OPERATIVE INSURANCE SOCIETY. LTD.

Head office : Chartered Bank Buildings, Madras.

BONUS DECLARED.

On Whole Life Assurance per thousand Rs. 15.

On Endowment Assurance per thousand Rs. 10.

THE ACTUARY OBSERVES:—"By wise planning and Judicious control, well supported by efficient and economic management, you have already attained a stature that is not only stately and sinewy, but is also sound and strong - - - - - far beyond your age." - - - - -

T. AUSTIN ESQ., I. C. S. THE REGISTRAR OF CO-OPARATIVE SOCIETIES, IN HIS AUDIT REPORT SAYS :—"It is satisfactory to note that the very first valuation has disclosed a surplus and that the Society has been able to declare a substantial bonus to its policy holders."

INSURE YOUR LIFE WITH THIS LEADING AND PROGRESSIVE LIFE OFFICE, WHICH OFFERS ALL THAT IS BEST IN LIFE INSURANCE, AND SHARE IN ITS PROSPERITY.

Applications are invited from Ladies and Gentlmen to represent this institution as agents.

యం. బి. స్కాగ్స్

[357 దుకాణములకు అధిపతి.]

తేయాకు, కాఫీవిత్తులు మొదలయిన పలు సరకులు అమ్ము వర్తకులు సాధారణముగ సాహసోపేతులై యుండరు. సాహసము కొఱవడియుండుటచేతనే వారు దుకాణములను పెంచక కొద్దిలాభములకే సంతృప్తులగుచుందురు. సాహసమున వర్తకము విస్తరించి చేయవలయునను అభిలాష వారికి ఉండదు.

పలుసరకు వర్తకుల ఈతీరునకు విరుద్ధముగా వర్తించినవాఁడొకఁడు గలఁడు. అతని నామము యం. బి. స్కాగ్స్. 1930 నాటికి అతను నలుబదివత్సరములవాఁడు. అయినను అప్పటికే అతఁడు అమెరికాఖండమున పశ్చిమభాగమున మూఁడువందల ఏబదియేడు పలుసరకు దుకాణములకు యజమానుఁడును, వ్యవహర్తయునై యుండెను.

1929-వ సంవత్సరమున అతని మూఁడు వందలయేబదియేడు దుకాణముల మొత్తము మీఁద ఏబదియాఱులక్షల పౌనుల పలుసరకులమ్మెను. ఒక్కొక్క శాఖాదారునకు సగటున ఇతరవర్తకులకంటె స్కాగ్స్ హెచ్చు సరకు అమ్మునని ప్రతీతిపొందుకొనిపోయినది.

అయినను పుట్టుకలో స్కాగ్స్ కటిక దరిద్రుఁడు. అతని తండ్రి ఒక పార్సన్. జీతము కొద్ది. కుటుంబము పెద్దది. అతనికి పండ్రెండుగురు పిల్లలు.

పదునాలుగేండ్ల బాల్యముననే యం. బి. స్కాగ్స్ సొంత సంపాదనకు గడంగెను. ఒకానొక పలుసరకుల అంగడిలో వారమునకు ఆరు షిల్లింగుల జీతముమీఁద పనికి కుదిరెను.

పదియు తొమ్మిది యేండ్ల బాలప్రాయమున అతఁడు స్వయముగ ఒక చిన్న దుకాణమును ఏర్పఱించెను. ఏడుసంవత్సరముల పర్యంతము అతఁడాదుకాణమును మామూలుగ నిర్వహించెను.

అతఁడాదినములలో విశేషలాభమును ఆర్జింపలేదు. ఇతర పలుసరకు వర్తకులవలెనే అప్పుడాతఁడు దుకాణము పడిపోకుండ నడుపుచు చాల కొద్దిలాభమునే పొందుచుండెను.

పలుసరకులమ్ము దుకాణదారులు లోనగు కష్ట నిష్ఠురములన్నిటికిని అతఁడుకూడ లోనగుచుండెను' అయినను బండి తాజాగా నడిచిపోవుచుండెను. తనస్థితి గొఱ్ఱెతోకవలె ఎదుగు బొదుగులు లేకుండుట అతఁడు 1915 లో గ్రహించెను. మార్పుచేసి దుకాణమున విశేషముగ అమ్మకముజరిగి గొప్ప లాభములు కలుగునట్లు చేయవలెనని అతఁడు సంకల్పించెను.

సంకల్పము గలుగుటయే తడవుగ అతఁడొక తోట యజమానివద్దకుపోయి రైల్వేవాన్ నిండిన పీచ్ పండ్లను కొనెను. అతనిదగ్గర సొమ్ములేదు. ఏనాఁడు అమ్మిన పీచ్ పండ్లసొమ్ము ఆనాఁడు చెక్కు రూపముగ పంపుటకు ఖరారు చేసికొనెను.

సరకు తన దుకాణమునకు ఇంకను చేరకుండగనే అతఁడా విషయమును కరపత్రముల ద్వారా పట్టణమంతయు ప్రచారముచేసెను. పెద్ద మొత్తముగ కొన్న కారణమున అతఁడు వానిని కొద్ది ధరకు అమ్మజూపగలిగెను.

పీచ్ పండ్ల వాగన్ స్టేషన్‌కు చేరుసరికి కొనుగోలుదారులు నెట్టుకొనివచ్చిరి. అక్కడే అప్పుడే ఆపండ్లు విక్రయమైపోయెను.

ఆ అమ్మకపుసొమ్ము పీచ్ వర్తకునకు పంపివైచి మఱిమూఁడు పీచ్ పండ్ల వాగన్‌లకు

ఆర్డరిచ్చెను.

పిమ్మట కాబేజీలను రైల్వేలో వాన్ల కొలది తెప్పించెను. అమెరికాదేశపు రైలు వాన్లు మిక్కిలి పెద్దవి. మన రైలువాన్లకు అవి నాలుగురెట్లుండును. సరకు అట్టి వాన్ల కొలదిగ వచ్చుచుండెను.

చిరకాలముననే వారమునకు ఆరువందల పౌనుల అమ్మకముగల వ్యాపారమునకు అతడు స్వానుదారుడయ్యెను.

'ఈపుడమున నాకు ఇంకను దుకాణములున్నచో ఇంకను హెచ్చుసరకు అమ్మగలిగి యుండును.' అని అత డనుకొనెను.

అప్పటినుండియు అతడు దుకాణములనే కొనుటకు ప్రారంభించెను. 1930-వ సంవత్సరమునాటికి అతడు మూడువందల యేబది యేడు దుకాణములను కొనెను. పండ్లను తోటలలోనే పెద్దపెద్ద మొత్తములకు అతడు కొనుగోలు చేయుచుండెను.

'కాతాదారులు దుకాణమున ఏసరకైనను విస్తారముగ నుండుటను కాంక్షింతురు. నలుబది నారింజలుగల ఒక తొట్టి కంటె అట్టివి నలుబదితొట్లు దుకాణమును ఎక్కువ ఆకర్షవంతముగ చేయగలవు.' అని స్కాగ్సు అనును.

స్కాగ్సు దుకాణములందు వెనుకతట్టున ఒకే గల్లాపెట్టి యుండును. అక్కడనే సరకు తూచబడి పొట్లములలోగాని సంచులలోగాని జాగ్రత్తచేయబడి కాతాదారులకు ఒసంగబడును.

దుకాణమున మధ్యభాగమున సరకు గుట్టలు గుట్టలుగా, రాసులు రాసులుగ పోయబడి యుండును. పర్వతములవలె పండ్లగుట్టలు–

తక్కువ ధరకు ఎక్కువ వస్తువులను కొనుటను కాతాదారులకు స్కాగ్సు నేర్పెను. కాలు పౌను తేయాకు, కాలుడజను అరటిపండ్లు— ఈమాదిరిగ అమ్ముట అతనికి వచ్చదు. పూటబత్తెముగ కొను పద్ధతియు అతనికి కిట్టదు. పెద్ద మొత్తముగ సరకును కొనుటను కాతాదారులకు అతడే నేర్పినాడు.

పలుసరకుల దుకాణములనుండి వెలువడు పరిమళమును అతడెంతయో ప్రేమించును. అన్నిటికంటె అతనికి కాఫీవాసన అనిన ఆప్యాయత హెచ్చు.

తన మూడువందల యేబదియేడు దుకాణములలో ప్రతిదానియందును ప్రతి అరగంటకును ఒక్కొక్కపౌను కాఫీ పొడిచేయబడుచుండవలసినదే అని అతని ఆజ్ఞ.

అందరును కాఫీవాసనకు ప్రియముపడుదురు. కాఫీవాసన తగులుటతోడనే ప్రతివారి దృష్టియు భోజనపదార్థములపైకిపోవును. ప్రతివారిదృష్టియు భోజనపదార్థములమీదికి పోవుటయేగదా! పలుసరకులమ్ము దుకాణదారు కోరదగినది, కోరునది!

మూడువందల యేబదియేడు పలుసరకులమ్ము దుకాణములకు స్వానుదారుడు, నిర్వాహకుడు అయిన స్కాగ్సు విశేషమేధావి కాడు. అతని ఛాయాపటము చూచితిమేని అత డతిసాధారణుడగుట తెలియవచ్చును. ముఖము అతని దృఢసంకల్పమును వెల్లడిచేయును. దుస్తులు సామాన్యమైనవి కాని విశేషమైనవి కావు. పెట్టినటోపీ గుడ్డతో తయారైనది.

అయినను అతడు పెద్దవ్యాపారము చేయుటకు సాహసించినాడు. చిన్న వ్యాపారమును చేయుటతో నాతడు తృప్తిపడియుండలేదు. కావుననే అతడు ఏడాదికి ఏబదియారు లక్షల పౌనుల విలువగల సరకును విక్రయించుచున్నాడు.

అతని పద్ధతి ఇది : 'తాను అమ్మకలిగిన సరకుకంటె హెచ్చుసరకును కొనును. కొని దానిని విక్రయించును.'

అనాస

[అనాస చెట్టు, పండు; దాని చరిత్ర, విలువ.]

అనాస కాండములేని చెట్లజాతిలోనిది. అంచులయందు ముళ్ళవలె గరుకుతేరిన ఆకులతో గులాబిపువ్వు రూపముగ ఈచెట్టు ఉండును. అమెరికా ఖండమునందలి ఉష్ణప్రదేశములు దీని జన్మస్థానము. ఇందు ఐదు, ఆరు రకములు గలవు.

దక్షిణ అమెరికాలో దీనిని 'నానాస్' అందురు. ఆనామము యూరపియన్ భాషలకు మాతృకయగు లాటిన్ భాషలో అనాస అయినది. ఆ అనాస నామమే ప్రపంచమునందలి అన్ని స్త్రీభాషలయందును వాడుకలోనికి వచ్చినది. శబ్దార్థచంద్రికవలన దీనికి తెలుగున 'మొగలిపనస'అనికూడ పేరు ఉన్నట్లు తెలియుచున్నది.

అమెరికాఖండము కనుగొనబడిన తరువాత ఇది అక్కడనుండి ప్రపంచమునందలి ఉష్ణప్రదేశములకన్నిటికిని చురుకుగా వ్యాపించెను. యూరపు, ఆశియా, అరేబియా, ఈజిప్టు మున్నగు దేశముల ప్రాచీనభాషలలో దేనియందును అనాసకు మరియొక పేరులేదు.

అమెరికాఖండము కనుగొనబడుటకు పూర్వము యూరపు, ఆఫ్రికా, ఆశియా ఖండములందలి వారికి అనాస తెలియనివస్తువు. అమెరికాఖండమునందలి బ్రెజిల్ దేశమునుండి మొదటిసారి 1518-వ సంవత్సరమున హెర్నాన్డజ్ అనువాడు దీనిని యూరప్ ఖండమునకు గొనివచ్చెను. పోర్చుగీసువారు 1594-వ సంవత్సరమున ఈఫలవృక్షమును వంగదేశమునప్రవేశపెట్టిరి. 1605 నాటికే హిందూదేశమున అనాస విశేష వ్యాప్తిగాంచినట్లు క్రిస్టొఫర్ యకాస్టా అను వృక్షశాస్త్రజ్ఞుడు చెప్పుచున్నాడు. ఆనీ అక్బరీ గ్రంథకర్తయగు అబుల్ ఫజాల్ను, దారాషికోయిల్ గ్రంథకర్తయూ హిందూదేశమున దీని ప్రవేశమును స్పష్టముగ వర్ణించియున్నారు. యూరపు, ఆశియా, ఆఫ్రికా ఖండములందు ఇది శీఘ్ర వ్యాప్తినొందిన తీరు మరిఏపండుయొక్క చరిత్రయందుగాని కానరాదు.

ఇంగ్లండు దేశమునకు కొనిరాబడిన మొదటి అనాసపండ్లు క్రామ్వెల్నకు బహుమానము చేయబడెను. పిమ్మట 1688 జూలై 19-వ తేదీని రెండవ ఛార్లెసునకు బార్బడాస్ నుండి మరికొన్ని ఫలములను తెచ్చి బహుమానము చేసిరి. ఈకాయలమీది పిలకలనుండియే ఆంగ్లదేశమున మొదటిసారి అనాస పండ్లు పండింపబడెను. యూరపు ఖండమున దీనిని శాస్త్రీయముగ మొదటిసారి వ్యవసాయముచేసినవాడు లీకూర్ అను డచ్చివర్తకుడు. ఆంగ్లదేశమున పెంచబడిన అనాసపండ్లలో మిక్కిలి పెద్దది పదునాలుగు పౌనులు తూగెను.

అనాసలోగల రకములను గురించియు, దానిని వ్యవసాయముచేయు పద్ధతిని గురించియు, దానిని మార్కెట్టులకు పంపి అమ్ముటను గురించియు ఇటీవల విశేష పరిశోధనలు గావింపబడెను. హిందూదేశమున దీనికృషికి అనుకూలమైన ప్రదేశములు పెక్కు గలవు. మొత్తముమీద ఇది ఈదేశపు ఫలమువలెనే ఇచ్చట పైరు అగుచున్నది. కాని ఇచ్చట దీనిని ఉత్తమరీతిని కృషిచేయుటకుగాని, దీనితోతగు పరిశ్రమను పెంపొందించుటకుగాని ప్రత్యేకముగ పరిశోధన సాగినట్లు కనిపించదు.

అనాస ఇప్పుడు హిందూదేశమునం దంతటను కనిపించుచున్నను అది ఆదిలో కలకత్తా ప్రాంతములనుండి వంగదేశములోని తూర్పుభాగమునకును, ఉత్తరభాగమునకును, అటు అస్సాము బర్మాదేశములకును వ్యాపించినది. ప్రస్తుతము హిందూదేశమున

అనాస విస్తారముగ పైరగుచున్న ప్రాంతములు అవియే. పశ్చిమ కనుమల దక్షిణభాగములందును అనాసపైరు విస్తారమే. అస్సాములో కొన్ని భాగములందు ఇది సహజముగానే అడవులలో పెరుగుచున్నది. వర్షము ఎక్కువగా కురియు కొండలచెంత గల ఇసుక నేలలో ఇది విస్తరించి పెరుగుచున్నది.

హిందూదేశమున పెరుగు అనాసలో రెండు రకములు మాత్రము పేర్కొనబడుచున్నవి. కళ్లు పెద్దవిగానుండు చిన్నకాయల రకము ఒకటి; తెల్లని కళ్ళలో నునుపు తేరియుండు రకము ఒకటి.

నీరు నిలవ ఉండక ఎప్పటికప్పుడు తంచుకొని పోవు ఇసుకపాలు కలిసిన బంకమట్టి నేలలు అనాసకు ప్రశస్తమైనవి. వీని తరువాత ఇసుక నేలలు, కంకర నేలలు తగినవి. బురద నేలలు దీనికి ఎంతమాత్రమును తగవు. నేలలో సున్నము కలిసియుండుట దీనికి మంచిది. బాగుగా చీకినగాని పశువుల ఎరువు అనాసమొక్కల మొదట వేయకూడదు. అట్లు వేసినచో మొక్కల పెరుగుదలకు నష్టము కలుగును. కొందరు అనాసమొక్క మొదట ఎంత సారము చేర్చిన అంతమంచిదని చెప్పుదురు. ఎండిన ఉప్పుచేపల ఎరువు దీనికి చాల మంచిదని కొందరి మతము. ఆకు చెత్తతో గుల్లగా చేయబడిన నేలకు బాగుగా చీకిన పశువుల యెరువు తగిలిన నేలలందు అనాసపైరు ఏపుగనుండునని పలువురి యభిప్రాయమైయున్నది.

అనాసచెట్లకు ఎట్టినీడకాని పనికిరాదు. నీడను పెరిగిన అనాసచెట్టు పెద్దకాయలను కాయునుగాని ఆకాయలకు అనాసకు సహజమైన సువాసన, రుచి యుండనేరదు.

చెట్టున కాయ ఎదుగుచున్న కొలదియు తఱచు నీరు పెట్టుచుండవలయును. అనాసలకు తఱచు ప్రదేశము మార్చుచుండుట ముఖ్యము. ఒకచోట ఒకే చెట్టును మూడునాలుగు సంవత్సరములు ఉంచినచో ఏపు తగ్గిపోవును.

తల్లిదంటుమీద కాయ ఏర్పడినతోడనే చెట్టు పెక్కు పిలకలను పెట్టుటకు ప్రారంభించును. కొత్తతోటలను పెంచుటకు ఈ పిలకలు ప్రశస్తమైనవి. కాయలమీదనుండు పిలకలుకూడ ప్రవర్థనమునకు అనుకూలము అయినవే. అనాసపండులోనుండు నల్లని గింజలను నాటి కూడ అనాసను పెంచవచ్చును.

అనాస విస్తారముగ పైరగు వెస్టు ఇండీస్ దీవులలో మూడు అడుగుల దూరమునకు ఒక్కొక్క మొక్కను నాటుదురు. ఇట్లు నాటినచో యకరమునకు ఐదువేల మొక్కలు పట్టును. నికొల్సు అను శాస్త్రవేత్త ఆరు అడుగుల దూరమున చాళ్లు ఏర్పఱచి ఆ చాళ్ళమీద మూడేసి అడుగులకు ఒక్కొక్క మొక్కను వేయుట ఉత్తమపద్ధతి అని అనుచున్నాడు. ఈపద్ధతిని యకరమునకు రెండువేల ఐదువందల మొక్కలుమాత్రము పట్టును. మొదటి పంటకు ఈ రెండువేల ఐదువందల మొక్కలు మాత్రము ఫలములనిచ్చును. రెండవపంటకు ఈ రెండువేల ఐదువందల మొక్కలకు మొక్క ఒకటికి నాలుగు పిలకల చొప్పున ఉండనిచ్చినచో పదివేల కాయల దిగుబడియగును. చాలుకు చాలుకు నడుమ హెచ్చు దూరమే ఉండుట మంచిది. ఆకుల అంచులు గఱుకుగానుండును కావున చెట్లనడుమ నిలిచి పనిచేయుటకు తగు సావకాశముండవలయును. అదియునుగాక కొత్తతోట వేయునపుడు అంతవఱకు ఖాళీగా ఉన్నచోట కొత్తపిలకలు పాతి పాతవానిని తవ్వివేయవచ్చును. అట్లు తోట ఒకే పొలమున మార్చుచు బహు వత్సరములు సాగింపవచ్చును.

వెస్టు ఇండీస్‌లో మొక్కపాతిన ఎనిమిది తొమ్మిది నెలలలో పండు తయారగును. హిందూదేశమున అనాసమొక్క పాతుటకు అగస్టుమాసము అనుకూలమైనదని ఫర్మింగర్ అనుచున్నాడు. ఫిబ్రవరి మార్చి మాసములందు అనాస పుష్పించును. జూలై అగస్టు మాసములందు కాయలు పెద్దవై

పండ నారంభించును. సెప్టెంబరు, అక్టోబరు మాసములందు బాగుగా పండిన ఫలములు లభించును.

ఇందునకు విరుద్ధముగా అనాసచెట్లు ఫిబ్రవరిమార్చి మాసములకు పిమ్మట ఆలస్యముగా పుష్పించుటయూ గలదు. ఇట్లు ఆలస్యముగా పుష్పించినవి శీతాకాలములో ఫలించును. విస్తారము ఎండలేనిచో అనాసకాయ పండదు. అగుటచే శీతకాలపు అనాసకాయలు బాగుగ పండక పుల్లగ ఉండును. అయినను బొంబాయి రాజధానిలో జనవరి మొదలు మార్చివఱకు కూడ అనాసపిలకలను నాటు ఆచారము కలదు.

చెట్టునుండి కాయను కోయుటకు పదునైన కత్తి నుపయోగించవలెను. కాడ కొంతకాయను అంటి పెట్టుకొని ఉండునట్లుగ కోయవలెను. కాయను దోరస్థితిలోనే కోసివేయవలయును కాని చెట్టునే బాగుగ పండిపోనియకూడదు. దూరప్రదేశములకు రవాణా చేయు ప్రతి కాయకు గడ్డికాని కాగితముకాని చుట్టి విడివిడిగా పాక్ చేయవలయును.

అనాస ఆకులనుండి చక్కనినార తీయవచ్చును. ఆనారతో ఫిలిపైన్ దీవులయందు చక్కని బట్టలు చేయుదురు. ఉత్తర వంగదేశమునందలి రంగపూర్ జిల్లాలో చమారీవాండ్లు చెప్పులు కుట్టుటకు అనాస నారతో పేనబడిన త్రాడు నుపయోగింతురు. గోవా ప్రాంతములందు అనాస ఆకుల నారతో ఒక విధమైన లేస్ తయారుచేయుదురు. కొన్ని తావులయందు అనాస ఆకుల నారతో సంచులు చేయుదురు. ఈ నార ఉపయోగము హిందూదేశమున ఇన్ని విధముల తెలిసియున్నను దాని విషయమున విశేషకృషి సాగుటలేదు.

నారతీయుటకు అనాస ఆకులను పదునెనిమిది దినములు నీటిలో నానవేయవలయును, నార సున్నితముగను అందముగను ఉండును కాని తీయుట మాత్రము చాలకష్టము.

ఈనార ఒకపట్టున చీకదు. అగుటచే స్త్రీలు వల్లవూసలు మొదలైనవి గ్రుచ్చుకొనుటకు దీనిని ఉపయోగింతురు. పట్టుకు ప్రత్యామ్నాయముగ ఈ నారను ఉపయోగింపవచ్చును. ఉలు తోను, నూలుతోను కలిపి అనాసనారతో బట్టలు నేయవచ్చును. కుట్టుటకు దారముగ, పురికొసగ, త్రాళ్లుగ ఇది యెంతయు నుపకరించును. ఎల్లగిసె నారకంటె కూడ ప్రశస్తమైన నార అనాస ఆకులవలన లభ్యమగును.

సుమారు మూప్పాతిక అంగుళము చుట్టుకొలతగల అనాసనార త్రాడు నలుబదిరెండు క్వార్టరు వెయిటుల తూకమును సులభముగ ఎత్తినది. ఏబదిఏడు క్వార్టరు వెయిటుల బరువుకుకాని అది తెగలేదు. ఈవిషయము ట్రాపికల్ ఎగ్రికల్చర్ అను పత్రికలో తెలుపబడినది.

నీటిలో నానబెట్టుటచేగాక మరియొక పద్ధతిని కూడ అనాస ఆకులనుండి నారతీయవచ్చును. పచ్చిగా ఉండగనే ఆకులను ఒక పలకమీదనుంచి క్రిందను మీదను పైతోలు కత్తితో తీసివేయవలెను. పిమ్మట వెడల్పు కత్తితో నారను చిప్పచిప్పలుగా కోయుచు, చేతితో లాగివేయుచుండవచ్చును. ఈ మాదిరిగ అనాస ఆకులనుండి నారతీయుట ఈస్టు ఇండీసులో విశేష ప్రచారమున నున్నది.

నారను ఉతికి తెలుపుచేయుటవలన వాని జిగురు పోయి ఎల్లగిసె నారవలె ఇదికూడ బట్టలు నేయుటకు అనువగును. ట్వైన్, పగ్గము, చేపగేలముల త్రాడు మొదలైనవి దీనితో చేయుదురు. తఱుచు నీటిలో నానుచుండినను అనాసనార త్రాడు శీఘ్రముగ చీకిపోదు.

అనాసవలన ఇట్టి పరిశ్రామికోపయోగములేగాక వైద్యోపయోగములుకూడ గలవు. బాగుగా పండిన అనాసఫలము యొక్క రసము జ్వరములో కలుగు ఉదరవాయువును తగ్గించును. ఆకుల రసమున పంచదారకలిపి ఇచ్చినచో ఎక్కిళ్లు కట్టును. పచ్చి అనాసకాయల రసము గర్భపాతమును కలిగించును. అనాసపండు రసము పచ్చకామిల రోగమున గుణకారిగనుండును. పానకమున ఈపండు ముక్కలు

హైచి నిలవచేసి యునానివైద్యులు రసాయనముగ వాడుదురు.

ఉష్ణదేశములందు పెరుగుచు మధురమైన ఫలముల నిచ్చువానిలో అనాస పేర్కొనదగినది. అయినను ఇందు దుర్గుణములు కొన్నియున్నవను నమ్మక ముండుటచే పలువురు ఉడకబెట్టికాని అనాసను తినరు. ఉడకబెట్టకయే తినువారు ఉప్పులోగాని పంచదార అద్దుకొనిగాని తిందురు. అనాస ఫలరసము వలన ఒకవిధమగు సారాయమును తయారుచేయ వచ్చును. దీనినుండి తయారైన చమురు పిప్పరమెంటు బిళ్ళలు మొదలగు కన్ఫెక్షనరీలకు సువాసన అబ్బుటకై వాడబడుచున్నది.

అనాసపండు రసమునకు మహా తీవ్రమైన శక్తి యుండుటను కొంతకాలమునకు పూర్వమే కనుగొన బడినది. ఒకడు కొన్నిగంటలుగ అనాసపండ్లను ముక్కలుగ కోయుచుండెను. కోత అయినపిమ్మట చూడగా అతని వేళ్ళ చర్మముయొక్క పైపొర తిని వేయబడియుండుట తెలియవచ్చెను. పరీక్ష సాగించిన వైద్యుడు అనాసకుగల ఈ గుణమును నిర్ణయించెను. దీనినిబట్టి పెప్సిన్ కువలెనే అనాసకుకూడ జీర్ణము కలిగించు గుణము కలిగియుండుటను కనుగొనిరి. అజీర్ణరోగికి భోజనానంతరము అనాసరసము ఇచ్చుచో జఠరాగ్నిని వృద్ధిచేయుటయేగాక గొప్ప రసాయనముగ కూడ పనిచేయును. పూర్వము సన్నిపాత జ్వరములందు అనాసరసము ఇచ్చుచుండిరి. ఇట్లు ఇచ్చుటవలన సన్నిపాతజ్వర కారకములగు క్రిములు నశించునని నమ్మిరి.

ఇటీవల అనాస ఆరోగ్యప్రదమైన ఆహారమను విషయము బాగుగ వెల్లడికి వచ్చెను. విటమినులను గూర్చిన విజ్ఞానము ప్రబలినకొలది అనాస విలువ హెచ్చుచున్నది. డబ్బాలలో నిలవచేయబడిన అనాస పండ్లలో ఎ, బి, సి, డి విటమినులు నాలుగును కల వని కనుగొనబడినది. ఎ విటమిను మానవుని అంటు వ్యాధులనుండి కాపాడి వాని రోగనిరోధక శక్తిని పెంపొందించును. సంగీతపాఠకులు పలువత్సరములుగ కంఠసంబంధమైన దోషములను పోగొట్టుటలో అనాస ప్రశస్తమైనదని నమ్మియుండిరి. గొంతుక నొప్పికి ఇంతకుమించి మందు లేదని అనుభవజ్ఞులగు సంగీతపాఠకులు చేయెత్తి చెప్పుదురు.

ఒక్కొక్క ఫలమునగల లోహములుకూడ దాని ఆహారపు విలువను హెచ్చించును. ఈఫలమున ఇంచుమించుగా అన్నిలోహములు కలవని తెలిసికొన వలసియున్నది. ముఖ్యముగా రాగి, ఇనుము, మాంగనీస్ కలవు. కావుననే అనుభవవైద్యులు రక్తహీనతను పోగొట్టుటకు అనాసను ప్రధాన సాధనముగ గ్రహించిరి. రక్తము ఆరోగ్యస్థితిలోనుండుటకు ప్రధానముగ కావలసిన వస్తువులు ఇనుము, రాగి, మాంగనీస్ లే.

అనాసలోగల మరిరెండు ప్రధాన పదార్థములు కాల్షియము (ప్రవాళము), ఫాస్ఫరస్ (భాస్వరము) ఈపదార్థములు శరీరమున అన్నిభాగములందును గలవు. ముఖ్యముగ వీని యునికి ఎముకలందును, నరములందును. అవి ఆరోగ్యమును నిలుపుటకేకాదు ప్రాణములను నిలుపుటకును అత్యవసరమైనవే. ఆహారమున కాల్షియము, ఫాస్ఫరస్ లోపించుచో ఎముకలు నిస్సారములై దంతములు మొదలయినవి చెడుటయేగాక నరములు, కండరములు వీనికి సంబంధించిన వ్యాధులుకూడ సంప్రాప్తమగును. దేహమున ఈ లోహములు వలయు స్థితిలోనుండినకాని ఆరోగ్యము తాజాస్థితిలో నుండదు. (శరీరమునకు ఈలోహములను సమస్థితిలో సరఫరాచేయుటకు అనాస ఫలములు సాటిలేనివి.

పండు తినినతోడనే కనిపించు సుగుణము జఠరాగ్నిని పెంపొందించుటయే అయియున్నది. జీర్ణమును సరిగ చేయుటకు జఠరమునకు కావలసిన హైడ్రోక్లోరిక్ ఆసిడ్ ను, ప్రొటీన్లను జీర్ణస్థితికి తెచ్చు ప్రొటీజ్ అను పదార్థమును కలిగించుటలో పుదరస్థమైన అనాస సమర్థమైనది. ప్రొటీనులు విస్తరించి

తీయుండు మాంసము, చిక్కుడు, గ్రుడ్లు, చేపలు మున్నగు పదార్థములను జీర్ణమగునట్లు చేయుటలో అనాస ఫలరసము మంచి గుణకారి.

అమ్లపిత్తమును పోగొట్టుటలో అనాస పెట్టినది పేరు. రక్తమున వుండు క్షారగుణమును తాజాస్థితి యందు నిలుపుటకు అనాస లెస్సగ నుపయోగించును. విధిప్రకారము అనాసను ఆహారపదార్థముగ వాడు వారికి అమ్లపిత్తము కలుగ నేరదు.

సోఫరోగమున అనాస చేయుమేలు కొలది ఇడరానిది. సోఫరోగమున చెడియుండు గుండెను కాని, మూత్రపిండమును కాని బాగుచేసి వానిపని యవి యథాప్రకారము నిర్వహించునట్లు చేయుటకు ఔషధములో పనిలేని ఒక్క అనాస రసమే సమర్థమై యున్నదని చిరకాలమునకు పూర్వమే వైద్యులు తెలిసికొని యున్నారు. మూత్రాశయమునకు చులుకు పుట్టించి దాని పనిని అది సక్రమముగ నిర్వహింప చేయుటలో అనాస అతి సమర్థమైనది.

మధుర పదార్థము హెచ్చుపాళ్లుగల ఫలములలో ద్రాక్ష తరువాత చెప్పతగినది అనాసయే. ద్రాక్షలో నూటికి పదునెనిమిది పాళ్లును, అనాసలో నూటికి పదునాలుగు పాళ్లును మధురపదార్థము గలదు.

—'మన ఫలవృక్షములు' నుండి.

వైద్యయోగరత్నావళి

(రెండవ కూర్పు : మిక్కిలి పెంపొందింపబడినది.)

450 పుటలు. వెల రు 3—౦—౦.

సంపాదకులు : పండిత ములుగు రామలింగయ్యగారు.

ఈ కూర్పునందు గవర్నమెంటువారు 1936-వ సంవత్సరమున నూతనముగ ప్రకటించిన అథరైజుడు లిస్టు (List of Raw drugs & Medicinal preparations of Indian Medicine for use in the institutions of Indian Medicine issued under G. O. No. 2411, P. H., dated 4th October 1929) 3-వ కూర్పుప్రకారము ఆయుర్వేదౌషధముల ప్రకరణములన్నియు చేర్పబడి వివరింపబడినవి. అనుబంధములో మరికొన్ని ఆయుర్వేదయోగములును, కొన్ని ముఖ్యమగు యునాని సిద్ధయోగములును చేర్పబడినవి. మరియు నింను వ్యాధుల కేయేయౌషధము లుపయోగింపవలసినదియు వివరింపబడినది.

మీ ప్రతికొఱకు వెంటనే వ్రాయుడు.

ఆంధ్రభూమి బుక్ డిపో—వేపేరి, మదరాసు.

మీ రా బా యి

రచయిత :

నిడమర్తి సత్యనారాయణమూర్తి, బి. ఏ, బి. ఇడి.

తమ యసమాన కవితామాధుర్యముచేతను, నిస్తుల భక్తి భావముచేతను, అనిందిత పతిభక్తిచేతను, ప్రసిద్ధిగాంచిన వారిలో నీమెయొకతె. వింధ్య హిమాచలమధ్యస్థమై గంగాసింధుజలార్ద్రమగు నార్యావర్తముసంతెల్లను జనసామాన్యమునఁ బ్రాకిన పాటలలో నీమె మోహనగీతికలు వినఁబడగలవు. కదుపుల మేపు గోపాలకులును, బురవీధులఁ బాడుచుఁబోవు హరిదాసులును, రమ్యహర్మ్యాంతరముల నానందగీతముల వినిపించు నిపుణవతులును, పూరింటియందున్న నిరుపేద బాలికలును అందరును మీరాయొక్క సుకుమార భావ గర్భితగీతములను బాడుచు నానందింతురు.

ఈమె చిత్తూరురాణాయొక్క కుమారుని వరించి పెండ్లాడెను. ఇరువురు నపురూపసుందరులు. ఇరువురును కవితాభాసురులు. అయినను రాజకుమారుఁడు పదార్థలోలుడగుచుండ నీస్త్రీకులపుష్పము పరమార్థచింతావిలోల కాఁజొచ్చెను. సకలనారీహృదయరంజకుడును, బృందావనారణ్యసీమలమధురగీతాస్రవంతిని బ్రవహింపఁజేసిన నిపుణుఁడు నగు శ్రీకృష్ణుఁ డామె మనోనేత్రమున నిరంతమును నిలచిహర్ష దాయకుడాయెను.

ఆమె రాణియైన యనంతరము కూడ నీవిధములనే యుండెను. గృహకృత్యము కాని హోదా కాని యామెయందుఁ బరివర్తనము దేఁజాలకపోయెను. దినములు గతించిన కొలదిని ఆమె పారవశ్యతి యతిశయించుటయు, గీతారచన తీవరించుటయు జగెరిను. ఆమె ప్రావ్యకంఠమును, మృదుపదములును, అలితశయ్యయు విశాలభారతభూమియం దెల్లెడలను వ్యాపింపఁజొచ్చెను.

ఆసమయమున ఢిల్లీ సింహాసన మక్బరుచే నలంకరింపఁబడియుండెను. అతఁడు కవిత్వము నెడలఁ బ్రియముకలవాఁడు. మాధహృదయములఁగికురింతలు పెట్టసాహసించు నామె గీతములక్బరుని వశందునిగాఁ జేసెను. అతఁడామెనుజూచి ధన్యుఁడుగాఁ దలంచెను.

కాని మీరా హిందూవనిత. అందు చిత్తూరురాణి. మానమే ప్రాణముగానెంచు రసపుత్రవనితలు మహమ్మదీయుల దృష్టిపాతమును సహింపక చితాగ్నులకు దమశరీరముల నర్పించియమృత కాయములను గొనియుండిరని పాదుషా యెఱుంగును. అయిన నాతడు దృఢనిశ్చయుఁడై యాస్థాన కవియగు టెల్ సేల్ తోగూడి ప్రచ్ఛన్నముగ వెడలెను. వారు మీరాను దేవాలయమున దర్శించి ధన్యులైరి. పవిత్రసుమపత్రములబోలి యామె మాపులాతనిజయించెను. తోడనే యక్బ రామెపాదములకొరిగి దాచియుంచిన యమూల్యమణిహారమును బయలువెడలించి దేవతా

కైంకర్యార్థమని యామెకొసంగెను. పేదవేషధారియగు నాతఁడట్టినిస్తులసర మొసంగుట కాశ్చర్యపడి యామె యదెచటిదన దనకు నదియందు దానమాచరించుతఱి దొరికెనని యతఁడనెను. మీరాయు వారిభక్తికి వారి నభినందించెను.

ధనమెప్పుడును భక్తి భావమునకు ప్రతిబంధము. ఈసర మామెపై దుఃఖమును గ్రుమ్మరించెను. ఆ యద్భుతపారితోషికము సంగతి జగమంతటను వ్యాపించెను. అంతటి వస్తువు నీయఁగలవారు సామాన్యులుగారని యనుమానింపఁబడెను. తుదకది యక్బరు పాదుషాహాదని నిరూపింపబడెను. మ్లేచ్ఛుని దృష్టిపథమునఁబడి యామెదేహము పతిత మాయ్యెను. నిర్మలరసపుత్రవంశమునకుఁ గళంకము వచ్చెను. రాజు దానిని సహింపఁజాలక యామెకు మరణదండన విధించెను.

కాని రాణా యనుచెరులెవరు నాయాజ్ఞ నెరవేర్ప నిచ్ఛగించలేదు. చివరకు చేయునది లేక ఆతఁడామెను చావవలసినదని చీటినంపెను. మీరాయును నిశ్చలయై "హైందవనారీమణీ నాథునియాజ్ఞోల్లంఘన మాచరింప"దనుచు ప్రాణత్యాగమునకు సన్నద్ధురాలాయెను. ఈదారుణశాసనము చెలికత్తెలకు హృదయవిదారణముగ నుండునని యెంచి యామె నిశీథియందు యమునాతీరమున కరిగి నాట్యమాడు నక్షత్రముల మినుకుకాంతిలో నామె గర్భమున డాగెను. అపుడామె కండ్లయెదుట నొకదివ్యకాంతి వెలిఁగి 'మీరా! నీ నాథుని యాజ్ఞ నెరవేర్చితివి. ఇకనీవు బ్రతికియుండి జనులకు బోధించవలసియుంటి' వనెను.

మీరా కళ్లు తెరచుసరికి సూర్యభగవానుడు దిక్చక్రమున పైకి లేచుటయు, దాను నదీసైకతమున నూతనభూమియందుబడియుండుటయు గాంచెను. అపుడామె లేచి భగవత్కీర్తనల బాడుచు బోవుచుండ గోపాలకులామెకుక్షీరములొసంగి బృందావనమునకు గొనిపోయిరి. ఆగీతములందలి యమృతమాధుర్యమునచటివారిమనముల హరింప వారామెను సన్మానింపఁ దొడఁగిరి. కొందరు విలువగలవస్తువులను గొనిరా వానినెల్ల నిరాకరించి రాజమహిషోచితభంగులఁ బాసి ముక్తిదాయకమగు పేదరికము నూని అక్షయపాత్రమును మోహనగీతములను గొనిపో జొచ్చెను. ఈమె సంచారము మాటవిని చిత్తోరిలోనివారు కొందరు తమ సంసారములను విడిచి యామెను జేరిరి.

పూర్వానువాసనాధరితమగు నాబృందావనారణ్యసీమల నాకాలమున రూపగోసాయి యను సన్యాసియుండెను. 'ముక్తిని కోరుదువేని స్త్రీనెన్నఁడును జూడకు' మనుటే యాతని నియమాదర్శము. అదివిని మీరా యీమాటలు వ్రాసి యాతనికి బంపెను: 'ఈబృందావనినున్న పురుషుఁడు శ్రీకృష్ణుఁ డొకఁడే. ఇతరులెల్లరు నాతని ప్రేమచే జీవింతురుగాన వారాతనిభార్యలు. ఈసంగతి గోసాయి యెఱిఁగియుండవలెను. అటుగాక రూపగోసాయి పురుషుఁడయి యుండియు నీరాణివాసమునకు రహస్యముగా వచ్చినచో వెడలవలసిన తరుణము మించుచున్నది' ఈపలుకుల కలరి యాతఁడామె మహిమకచ్చెరు వంది రాననుజ్ఞనిచ్చెను. మీరాయు నాతనికి నమస్కరించి యాతనితో నుండుట కనుజ్ఞవడసెను. గోసాయి యామె శిష్యుఁడననుచుండ మీరా తానే యాతని శిష్యురాలననుచు భక్తిపుష్పముయొక్క సుందరము, మధురములగు తావులను జగత్తలమునందుఁ బ్రాకఁజేయుచుండిరి. మీరాపాటలు సముద్రతీరములండి హిమాలయోన్నత

భూములకుంగూడఁ బ్రాకఁజొచ్చెను.

రాణాకూడ వానిని వినెను. అజ్ఞానాంధకారమున గ్రుమ్మరుచున్న యాతని మనోద్వారముదరికి నాపాటలు వసంతోదయము భంగి వచ్చెను. అంతనతడు తన తప్పిదమును గ్రహించియామెను డగ్గరించెను. ఆలయసోపానములపై గూర్చుండి వసివాడిన పద్మపత్రములపై నృత్యమాడు అరుణోదయరక్తిమ యటులు కృశించిన చెక్కిళులపై బ్రభవించు చిరునవ్వుతోనున్న యామెను గుర్తించి రాణా యామెను క్షమాపణ మడిగెను. ఆమెయు నాతని పాదములపై వ్రాలి ప్రభూ! సన్నిట్టి కేలకు జ్ఞప్తికి దెచ్చుకొంటిరే, రనెను. ఆరు నెలలు రాచనగరునందును ఆరు నెలలు బృందావనమునందు నుండుటకు రాణాయామె కనుమతినీయగా నామె యాతనితో నేగెను.

ఈమె కవనము ముద్దుపలుకులకును, ఉచితోపమానములకును, సుఖమగు సంగీతపక్కికిని తావు. శరద్రాత్రియందు గోపికలు తన్ను జేర శ్రీకృష్ణుడు వారికి జేసిన యుపదేశమే యామె ప్రజలకుఁజేసెను. మానవుడు భగవంతుని జేరుటకు సన్యాసమే ముఖ్యముకాదు. సంసారమునందుండియు సతీసుతులను వీడకయే మురళీధరుని ప్రేమించుచు పావనుడు కావచ్చును. ఏమిచేయుచున్న నాతనికొరకే చేయుచు, నేది చూచుచున్న నాతని రూపమునే ధ్యానించుచు రామదాసు, తుకారాము, కబీరులవలె సిద్ధిని పొందగలరు. మీరాబాయి సందేశమునిదియే. నిశ్చలమగు భక్తి లేని కేవలబాహ్యాచారము వలన నిష్టసిద్ధిని గాంచజాలరు.

హిందీభాషాజ్ఞానముగలవారీమెగీతముల నాంధ్రములో వెలయజేసి యాంధ్రుల కృతజ్ఞతకుఁ బాత్రులగుదురుగాక.

'నవ్వులతీవ' బరంపురంవారి కడుపుబ్బనవ్వించు హాస్యగ్రంధములు.

వెలస్వల్పము! కొలదిప్రతులే గలవు!!

1 పెళ్లాన్ని ఎలాపిలవడం? తృతీయముద్రణం (తెలుసుకోదగినవాంశాలు ఎన్నోవున్నాయి.)
2 అనుమానాలు ఆయన-ఆవిడ (నిజంగా చదివితీరవలసిందే)
3 ధ్రువ (పౌరాణికమేగాని విషయనిరూపణ చూడదగినది)
4 చింకిజోడు (జోడుమాట్లాడ్డం బహు ఆశ్చర్యంగావుంటుంది.)
5 తాళంచెవితగాదా (ఒకఇంటి తాళంచెవి ముచ్చట. భార్యాభర్తల యందు తాళంచెవి తెచ్చిన గొప్పతగాదా.)

ఈ అయిదుగ్రంధములును 0-6-0 అణాల పోస్టుముద్రలు పంపువారికి పోస్టేజీ మేమేభరించి పుస్తకముల పంపజేస్తాము. గ్రంథాలయములవారు 1-4-6 అణాల ముద్రలు పంపినచాలును. ఆలసించిన యీతరుణము దొరకదు.

కలయువారు :—

కాంచనపల్లి వేంకటరంగారావు, 'సంపాదకుడు' నవ్వులతీవ, బరంపురం (గంజాంజిల్లా.)

యువ కార్యాలయ

ప్రచురణాలు

ఆధునిక వాఙ్మయంలో చిన్న కథ అత్యుత్తమస్థానం సంపాదించుకున్నది. కాని పత్రికలద్వారా చిన్న కథకు మంచి ప్రచారం లేకుండాఉంది. ఇప్పుడిప్పుడు కొత్త పోష్టలు రాల్సికూడా రావటంమూలాన పత్రికలలో కథల పాలు తగ్గించవలసివచ్చింది.

ఈ పరిస్థితుల్లో యువకార్యాలయ ప్రచురణాలు పాఠకలోకానికి పెద్దకొరత తీరుస్తవనటానికి సందేహంలేదు. మీ అభిమానానికి పాత్రులైన కథకులు-మీరు ఎవరికథల కొరకై పత్రికలు కొంటూవుంటారో ఆరచయితలు రాసిన కథలు నెల నెలకు ఒక పుస్తకంగా పై కార్యాలయంవారిచేత ప్రకటించబడుతూవుంటై. పత్రికల మాదిరిగా అంతర్హితమైపోవు. క్రౌనుసైజు జనషుమారు నూరుపేజీలు. వెల నాలుగణాలు మాత్రమే.

వెంటనే ఈప్రచురణాలకు చందాదార్లు కండి. సంవత్సర చందా రు. 3—0—0 మాత్రమే.

వెలువడిన గ్రంథాలు

కారుణ్యం. (ఫిబ్రవరి 1937)
కొడవటిగంటి కుటుంబరావు.

పాపం!!! (మార్చి 1937)
గుడిపాటి వెంకటచలం.

"రూ ప్ టు లె ట్." (ఏప్రిల్ 1937)
పిల్లలమర్రి బాలకృష్ణశాస్త్రి.

కాంతం కైఫీయతు. (మే 1937)
మునిమాణిక్యం నరసింహారావు.

బిడ్డల ఆరోగ్య బలమునకు

స్వామిన్ 'బాలజీవన్' (రిజిష్టర్డు)

అమృతమువంటిది.

బిడ్డలయొక్క అన్నివ్యాధులను తొలగించి నూతనజీవనము యిచ్చునట్టి అమృతతుల్యమగు ద్రావకము. బిడ్డల అజీర్ణము, కడుపునొప్పి, జ్వరము, విరేచనములు, వాంతులు, దలుబు, కఫము, మొదలగు సర్వవ్యాధులను తొలగించి ఆరోగ్యమొసగును.

వెల ఔన్సు సీసా రు. 0-6-0.
4 ఔన్సుల సీసా రు. 1-4-0.

కాల్పులు, నరకులు, నొప్పులకు

'సీతమలామా' (రిజిష్టర్డు)

సంజీవివంటిది.

అన్ని చర్మవ్యాధులకు పైనవ్రాయుట కుపయోగించు ఓషధీమలామా. కాల్పులమందుగా ప్రఖ్యాతిగాంచినది. మూలవ్యాధిని, ముఖముపై మొటిమలను తొలగించును.

వెల ½ ఔన్సు సీసా రు. 0-6-0.
2 ఔన్సుల సీసా రు. 1-4-0.

మావద్ద ఇంకను పెక్కు ప్రశస్తమైన ఔషధములు గలవు. మా ప్రత్యేక ఔషధ కేటలాగునకు వ్రాయుడు.

ఏజంట్లుగా నుండగోరువారు మాకు వ్రాసిన వివరములు తెలుపగలము.

అశ్వినీకుమార ఫార్మసీ

నర్సాపురం, పశ్చిమగోదావరి జిల్లా.

'వద్దనుకొన్న సవతిని కోరి రమ్మన్నాను'

రచయిత:

తోలేటి గంగాధరము, ఎం. ఏ.

క్రిస్టమసు సెలవులలో అయినది రిచ్చార్డు ప్రథమదర్శనం. ప్రథమదర్శనంలోనే ప్రేమ బీజాలు ఒండొరుల హృదయాల్లో హత్తుకొన్నాయి. నేను అంతవరకు చూచిన మగవాళ్ళల్లో అంతటి అందగాడు లేడని నా అభిప్రాయం. మనిషి ఆజానుబాహు విగ్రహం. జుట్టు ఉంగరాల మెలికలది.

మీనంబాకంలో మా యింటివద్ద కొన్నాళ్లు ఉన్నాడు. అతడు విమాన చోదకుడు. విమానాలన్నా, విమానచోదనమన్నా నాకు అమితభయం. అయినా అతని ముగ్ధమోహనరూపం ఎదట కనిపించినంత సేపూ అతని విమానచోదన వృత్తినిగూర్చి నేను పూర్తిగా మరిచిపోయేదాన్ని.

ఒకనాడు మేము ఇద్దరమూ కారుమీద షికారుకు పోయాము. అది వెన్నెలరాత్రి. కొంతదూరం అట్లా షికారుకుపోయి ఒక మైదానంమీద ఉపవిష్టులమై ఇష్టాగోష్ఠి చెప్పుకుంటూ వున్నాము. తన్ను పెళ్లాడవలసిందిగా అతను నన్ను కోరినాడు.

అతన్ని నేను నిండారా ప్రేమించివున్నాను అయినా అతడు విమానచోదకుడు అయిన కారణంచేత నేను మనస్సులో ఎట్లావున్నా నోటితో నిన్ను వెళ్లాడుతానని చెప్పలేక పోయినాను.

నామౌనానికి రిచ్చార్డు ఆశ్చర్యపడ్డాడు. నన్ను దగ్గరకు తీసుకుని బదులుచెప్పవా అని ప్రార్థనామృదూక్తులు వెలువరించాడు. నీకు నామీద ప్రేమలేదా అని ముదలకించాడు.

'నీమీద నాకు ప్రేమలేకపోలేదు కాని నిన్ను నేను పెళ్లాడితే నాకు నిమిషమేనా జీవితాంతంవరకూ శాంతిఅనేది వుండదు. విమానాలన్నా, విమాన చోదనమన్నా నాకు గుండెదడ. విమానచోదనం నీప్రధానవృత్తి. డబ్బుసంపాదనకు మరోవృత్తిలేదా?' అని నే నన్నాను.

'మీనంబాకంలో నిత్యమూ విమానాలను చూస్తూనేవుంటావు. విమానాలను నడపడంకూడా మోటారులను నడపడంలాంటిదే కాని మరోటికాదు. విమానాల్నికూడా ఎవరో ఒకరు నడపాలికదా?' అని అతను అన్నాడు.

'అవును. ఎవరోఒకరు నడపాలి. కాని నా భర్తమాత్రం విమానచోదకుడు కాకూడదు' అని నే నన్నాను.

'నేను నడిపినవిమానం ఇంతవఱకు ఒక్కసారికూడ భగ్నంకాలేదు.' అని అతను అన్నాడు.

'కావచ్చు. మూడేండ్లక్రితం ఒకడే ఒకడైన నాసోదరుడు విమానం భగ్నమై ప్రా

ణాలుపాశాడు.' అని నేను అన్నాను. ఆ మాటలు అంటూవుండగా నాచెక్కిళ్ళమీద అశ్రుధారలు ప్రవాహం కట్టినాయి.

అశ్రుధారలు కట్టుపడి చెక్కిళ్లు చెమ్మ ఆరేవరకు అతను నన్ను ముద్దులతో ముంచేశాడు. విమానంలో ప్రయాణంఅంటే నాకు ప్రాణంకంటె ప్రియమైంది అని చివరను అన్నాడు.

'విమానచోదనం నేను మానలేను. మానివేస్తే నేను బ్రతికివుండీ చచ్చినవాడిని అవుతాను.' అని అన్నాడు.

'అల్లాఅయితే నాకంటె కూడా నీకు అదే ప్రియతమమైంది అన్నమాట' అని అన్నాను.

ఆమెవైపు నిర్ఘాంతపోయి చూశాడు. 'నిన్ను ప్రేమించినట్లు నేను మరి ఏస్త్రీనిన్నీ ప్రేమించి వుండలేదు; ఇకమీద ప్రేమించను కూడాను. కాని విమానచోదనం మానివేస్తే నేను పంజరంలో చిలకవంటు అవుతాను. ప్రమాదసహితం కాని వృత్తియేదిన్నీ లేదనే సంగతి నీవు గ్రహించవలసివుంది. నిన్ను విడిలి నేను బ్రతకలేను. విమానచోదనం వదిలిన్నీ నేను బ్రతకలేను.' అని అన్నాడు.

జాగ్రదవస్థలోనూ, స్వప్నావస్థలోనూ, నిద్రావస్థలోనూ సుఖంగా బ్రతికివస్తాడనినమ్మడానికి వీలులేని వృత్తిలో వున్న రిచ్చార్డును భర్తగా స్వీకరించడానికి నాకు ధైర్యంచాలకపోయింది.

నానిశ్చయంవిని అతను కళ్ళకు నీళ్ళు తెచ్చుకున్నాడు. అతన్ని చూచి నాకున్నూ దుఃఖం వచ్చింది. ఎప్పటికేనా నా అభిప్రాయం మార్చగలననే ధైర్యం అతనికి వున్నట్లు అతని ధోరణివల్ల నేను తెలుసుకోగలిగాను. కాని ఎప్పటికీ నా నిశ్చయం సడలదని నాకు తెలుసు.

కొన్నాళ్ళకు అతగాడు తన స్వస్థలమైన కరాచీ వెళ్ళిపోయాడు. తఱుచు ఉత్తరాలు వ్రాస్తూ వుండేవాడు. ఆఉత్తరాల్లోని ప్రతీ అక్షరమూ నాయందు అతనికిగల ప్రేమనూ, విమానచోదనవృత్తిమీద అతనికిగల అభిమానమునూ వెదజల్లుతూవుండేది. ఒకొక్కప్పుడు నాలోనేను అతను నన్ను కంటె విమానచోదనకృత్యాన్నే హెచ్చుగా ప్రేమిస్తున్నాడనే అనుమానంతో అసూయపడేదాన్ని. కాని ఇంతలో నేను అతన్ని ఎంతగా గాఢంగా ప్రేమిస్తున్నానో అతనూ నన్ను అంత గాఢంగా ప్రేమిస్తున్నాడని తెలుసుకోగలిగేదాన్ని.

కొన్నాళ్ళకు అతను తిరిగి పనిమీద విమానం బాకం వచ్చేడు. వివాహవిషయ ప్రస్తావన తెచ్చేడు. నాతలిదండ్రులకు మనస్కరించింది. అయినా నాఅభ్యంతరానికి వాళ్లుకూడా అనుకూలపడ్డారు. విశ్వప్రయత్నం చేసినా రిచ్చార్డు తలంపు నెరవేరిందికాదు.

తుదకు అతను అన్నాడు. 'విమానచోదనంకంటె నేను దేన్నికూడా అతిగా ప్రేమించలేననుకున్నాను. కాని నిన్నువదిలి నేను ఇప్పుడు విమానచోదకుణ్ణి కాలేను. నేనుమరో వృత్తి చూసుకుంటాను. ఇప్పుడు నన్ను పెళ్లాడ్డానికి నీకు ఏమన్నా అభ్యంతరంవుందా?'

అభ్యంతరంలేదు అనడానికి సూచనగా నేను అతనిచేతుల్లో వ్రాలాను. ఇంతలో అతని మొగంకేసి నిదానించి చూశాను. తపోవిఘ్నమైన వానిముఖంమీద కనిపించే అశాంతి స్పష్టంగా అతని ముఖంమీద ముద్రితమైవుంది. కాని కాలపురుషుడు ఆ అశాంతిని తొలగించివేయగలడని నేను త్రికరణశుద్ధిగా నమ్మినాను.

పెళ్ళిముహూర్తం ఇంకా నిశ్చయం కాకుండానే వారికి రంగూన్‌లో బర్మాఆయిల్

కంపెనీలో పెద్ద ఉద్యోగం అయింది. ఉద్యోగంలో చేరటానికి ముందే పెళ్ళి అయింది. మేము అంత దూరప్రదేశానికి పోవలసివచ్చినందుకు నాతల్లిదండ్రులు మొదట్లో కొంచెం కించపడ్డారు. అయినా మమ్మల్ని మద్రాసు హార్బరులో ఓడమీదకు వాళ్లు సంతోషపూర్వకముగానే ఎక్కించి వీడ్కోలిచ్చేరు.

రంగూన్‌లో మాకు నిర్ణయించబడ్డ గృహం అతి సుందరమైంది. రిచ్చార్డు నన్ను అతి ప్రేమతో చూస్తూవున్నాడు. ఏస్త్రీకి కాని ఇంతటి ప్రేమాస్పదుడయిన భర్త వుండడని నాలో నేను సంబరపడేదాన్ని.

సర్వకాల సర్వావస్థలయందు అతనికి సంతోషం కూర్చాలనే సంకల్పంతో నేను కంటిలో వత్తిపెట్టుకుని పనిచేశేదాన్ని. కాని ఇప్పుడు అతని ముఖంమీద పూర్వంవుండే సహజమైన సంతోషముద్ర కానరావడం లేదు. నడవడిలో పూర్వపు చురుకుతనం కూడా లేదు. విమానాలను గురించి కాని, విమానచోదనాన్ని గురించి కాని అతను ఎప్పుడూ నావద్ద పరాకు నైనా ప్రస్తావించడం మానివేశాడు.

నన్ను అతను నిష్కల్మషంగా, గాఢంగా ప్రేమించాడు. నాకోసం అతను అపూర్వమైన త్యాగం చేశాడు. ఇక ఆవిషయమై ప్రస్తావించడం అతని మతంలోదికాదు. అయినా పంజరములో వుంచబడ్డ కీరానికి పూర్వపు చలాకీ ఎల్లావస్తుంది?

ఒక ఆదివారం మిత్రులతో కలసి మేము ఉభయులమూ క్లబ్బుకి వెళ్లాము. సరదాగా కాలక్షేపం చేస్తున్నాము. ఇంతలో విమానాలవరుస ఒకటి పైన ఎగురుతూవుండడం తెలియవచ్చింది. వాటిధ్వని బ్రహ్మాండ గోళాని పగిల్చేదిగావుంది. ఏమంటే అవి బొత్తిగా నేలబారుగాకూడా ఎగురుతూ పోతున్నాయి.

రంగూన్ వంటి పెద్ద పట్టణంలో వారికి విమానాలంటే వింతవస్తువు కాదు. అయినా ఈధ్వనితో అందరూ విమానాలని చూడ్డానికి క్లబ్ రూమ్‌లోనుంచి బయటకువచ్చేరు. నేను కూడావచ్చేను. రిచ్చార్డుమాత్రం రాలేదు.

బయటికి అతనురాకపోవడంచూచి అతన్ని పిలవడానికని తిరిగి నేను లోపలికి వెళ్లాను. గుమ్మంలో కాలుపెట్టేసరికి కనిపించిన దృశ్యం అపూర్వమైందిగా వుంది.

అప్పటి రిచ్చార్డు ముఖంవున్నంత వికృతంగా మానవమాత్రుడి ఎవడిముఖంగాని ఏ పరిస్థితుల్లో కాని వుండడం నేను చూచివుండలేదు. గదికి మధ్యంగా నిలిచివున్నాడు. మడిచేతులు కట్టుకుని వున్నాడు. కత్తివాటు వేసినా నెత్తురుచుక్క కనిపించనట్లు తెల్లపోయిన ముఖంతో ఇంటికప్పు పరికిస్తూవున్నాడు. చెవులకు విమానాలధ్వని వినిపిస్తూవున్నది. కళ్ళకు ఇంటికప్పే కాని విమానాలనీడైనా కనిపించడంలేదు.

ఇంతలో నాకళ్లు అతనివైపు తిరగడం అతను కనిపెట్టినాడు. శరవేగంతో కుర్చీలో కూలబడి ముఖంచాటుగా తిప్పుకున్నాడు.

అప్పటికి విమానాలనుచూడబోయినవారు లోనికి వచ్చేరు. వారుకూడా ఈవింత దృశ్యానికి ఆశ్చర్య చకితులయ్యారు. 'ఒకప్పుడు రిచ్చార్డు విమానచోదకుడు! పాపం!' అని అందులో ఒకడన్నాడు.

ఈ వాక్యం కొరడాదెబ్బవలె నాకుతగిలింది. చిత్తంవికలం అయిపోయింది. ఏస్త్రీకైనా తనభర్తని ఇల్లాచేయడానికి అధికారంవుందా? నాకుధైర్యం ఆగలేదు. క్లబ్బులో ఒకనిమిషంకూడా వుండలేకపోయాను. ఇంటికివచ్చి పడకగదిలో పరుపుమీద బోర్లా

పడుకుని వలవలవా పోవడానికి ప్రారంభించాను.

వెలవెలపోయిన రిచ్చార్డుముఖం నాగుండెల్ని తినివేస్తూవుంది. రిచ్చార్డువిమానచోదన వాంఛ నాకుసవతివలె వుంది. ఈసవతినుండి నాకు విడుమరలేదా? అరికట్టబడ్డ ఈవాంఛతో నాభర్త దినదినానికి దిగనారిపోతూ వుండడం ఇప్పటికి నాకు అవగాహనఅయింది.

అయినా కొంతధైర్యం వహించి లేచి ముఖంకడుక్కొని ముఖానికి పవుడరు అద్దుకుని తిరిగి క్లబ్బుకిపోయాను. క్లబ్బులో అందరూ కులాసాగా కబుర్లుచెప్పుకుంటూ వున్నారు. నాభర్తకూడా చెలాకీగా కబుర్లు చెబుతున్నాడు.

తరవాత ఎప్పుడుగాని మాభార్యాభర్తలము ఈవిమానముల విషయం ప్రస్తావించుకోలేదు. కాని మాప్రేమజ్యోతియొక్క ప్రకాశమును ఈవిషయం మబ్బులాగ కప్పేదుతూవుందనిమాత్రం అంగీకరింపక తప్పదు.

ఇట్టి పరిస్థితులలో ఒకసంతోష సంఘట్టనముజరిగింది. నాకు నెలతప్పింది. ఇకమా దాంపత్యానికి సుతాకారపుముడికూడా పడనున్నది.

రిచ్చార్డునకుకూడా ఈవిషయం చాలా ఆనందాన్ని కలిగించింది. ఇందు తోమునపటికంటెకూడా అతడు శాంతచిత్తుడయ్యాడని అనుకున్నాను.

మరి మూడుమాసాలు అతిక్రమించాయి. ఒకనాడు ఉన్నట్టుండి నాచిరునామాకు టెలిగ్రామ్ ఒకటి వచ్చింది. రిచ్చార్డు దానిని విప్పి చూచాడు. 'అమ్మకు ఘోరమైన మోటారు ప్రమాదం. విమానంమీద వెంటనేరావాలి' అని వుంది.

నాపని కొఱుమబ్బులమధ్య ఖైదుచేయబడ్డట్లు అయింది. ఏమైనాసరే వెళ్ళి మాతృదేవి దర్శనంచేయాలనే తహతహ నాకు ఎక్కువయింది.

'తప్పకుండా వెళ్లుదాం' అని అతను అన్నాడు.

'నాకు విమానమంటే వల్లమాలినభయం మానాన్న ఆసంగతి ఎఱుగును. అయినా విమానంమీద రమ్మన్నాడేమి చెపుమా!' అని అనుకున్నాను.

'ఏమీభయంలేదు. విమానాన్ని నేను స్వయంగా నడుపుతాను. స్టీమరుమీద వెళ్ళడమంటే కాలహరణం అవుతుంది. బహుశా మీ అమ్మని తుదిసారి చూడనేలేక పోతావేమోనని నాకు భయంగావుంది.' అని అన్నాడు.

నాగుండె సీరై పోయింది. అయినా బలువు మనిషిని అయిన నేను ఇప్పుడు విమానం మీద ఎట్లాపోగలను? విమానంమీద పోడానికి నాకు ధైర్యంచాలిందికాదు.

'మీఅమ్మను తుదిసారి చూడ్డానికయినా నీవు విమానం ఎక్కితీరాలి' అని అతను అన్నాడు. ఆసమయంలో అతని ముఖంమీద ధైర్యం వలస నెలకొన్నది. ఉత్సాహం ఉవ్వెత్తుగ తరళిస్తూవుంది.

'విమానం మీరుస్వయంగా నడుపుతానంటున్నారు. మనకు విమానంఏది? అని నేను అడిగాను.

'మనకు ఒకవిమానంవుంది. ఆసంగతి నీతో చెప్పనందుకు నన్ను మన్నించాలి. మనం ఈవూరికి వచ్చిన కొత్తలోనే ఒక విమానం కొన్నాను. చోదనంచెయ్యడానికి లీలులేకపోయినా ఒక విమానమేనా ఉండనే

కంపెనీలో పెద్ద ఉద్యోగం అయింది. ఉద్యోగంలో చేరటానికి ముందే పెళ్ళి అయింది. మేము అంత దూరప్రదేశానికి పోవలసివచ్చినందుకు నా తల్లిదండ్రులు మొదట్లో కొంచెం కించపడ్డారు. అయినా మమ్మల్ని మద్రాసు హార్బరులో ఓడమీదకు వాళ్లు సంతోషపూర్వకముగానే ఎక్కించి వీడ్కోలిచ్చేరు.

రంగూన్‌లో మాకు నిర్ణయించబడ్డ గృహం అతి సుందరమైంది. రిచ్చార్డ్సు నన్ను అతి ప్రేమతో చూస్తూవున్నాడు. ఏ స్త్రీకి కాని ఇంతటి ప్రేమాస్పదుడయిన భర్త వుండడని నాలో నేను సంబరపడేదాన్ని.

సర్వకాల సర్వావస్థలయందు అతనికి సంతోషం కూర్చాలనే సంకల్పంతో నేను కంటికి వత్తిపెట్టుకుని పనిచేశేదాన్ని. కాని ఇప్పుడు అతని ముఖంమీద పూర్వంవుండే సహజమైన సంతోషముద్ర కానరావడం లేదు. నడవడిలో పూర్వపు చురుకుతనం కూడా లేదు. విమానాలను గురించి కాని, విమానచోదనాన్ని గురించి కాని అతను ఎప్పుడూ నావద్ద పరాకు నైనా ప్రస్తావించడం మానివేశాడు.

నన్ను అతను నిష్కల్మషంగా, గాఢంగా ప్రేమించాడు. నాకోసం అతను అపూర్వమైన త్యాగంచేశాడు. ఇక ఆవిషయమై ప్రస్తావించడం అతని మతింపోదికాదు. అయినా పంజరములో వుంచబడ్డ కీరానికి పూర్వపు చెలాకీ ఎల్లావస్తుంది?

ఒక ఆదివారం మిత్రులతో కలసి మేము ఉభయులమూ క్లబ్బుకి వెళ్లాము. సరదాగా కాలక్షేపం చేస్తున్నాము. ఇంతలో విమానాలవరుస ఒకటి పైన ఎగురుతూవుండడం తెలియవచ్చింది. వాటిధ్వని బ్రహ్మాండ గోళాని పగిల్చేదిగావుంది. ఏమంటే అవి బొత్తిగా నేల బారుగాకూడా ఎగురుతూ పోతున్నాయి.

రంగూన్ వంటి పెద్ద పట్టణంలో వారికి విమానాలంటే వింతవస్తువు కాదు. అయినా ఈ ధ్వనితో అందరూ విమానాలని చూడ్డానికి క్లబ్ రూమ్‌లోనుంచి బయటకువచ్చేరు. నేను కూడా వచ్చేను. రిచ్చార్డ్సుమాత్రం రాలేదు.

బయటికి అతనురాకపోవడంచూచి అతన్ని పిలవడానికని తిరిగి నేను లోపలికి వెళ్లాను. గుమ్మంలో కాలుపెట్టేసరికి కనిపించిన దృశ్యం అపూర్వమైందిగా వుంది.

అప్పటి రిచ్చార్డ్సు ముఖంవున్నంత వికృతంగా మానవమాత్రుడి ఎవడిముఖంగాని ఏ పరిస్థితుల్లో కాని వుండడం నేను చూచివుండలేదు. గదికి మధ్యంగా నిలిచివున్నాడు. మడిచేతులు కట్టుకుని వున్నాడు. కత్తివాటువేసినా నెత్తురుచుక్క కనిపించనట్లు తెల్లపోయిన ముఖంతో ఇంటికప్పు పరికిస్తూవున్నాడు. చెవులకు విమానాలధ్వని వినిపిస్తూవున్నది. కళ్ళకు ఇంటికప్పే కాని విమానాలనిడేనా కనిపించడం లేదు.

ఇంతలో నాకళ్లు అతనివైపు తిరగడం అతను కనిపెట్టినాడు. శరవేగంతో కుర్చీలో కూలబడి ముఖంచాటుగా తిప్పుకున్నాడు.

అప్పటికి విమానాలనుచూడబోయినవారు లోనికి వచ్చేరు. వారుకూడా ఈవింత దృశ్యానికి ఆశ్చర్య చకితులయ్యారు. 'ఒకప్పుడు రిచ్చార్డ్సు విమానచోదకుడు! పాపం!' అని అందులో ఒకడన్నాడు.

ఈ వాక్యం కొరడాదెబ్బవలె నాకుతగిలింది. చిత్తంవికలం అయిపోయింది. ఏ స్త్రీకైనా తనభర్తని ఇల్లాచేయడానికి అధికారంవుందా? నాకుధైర్యం ఆగలేదు. క్లబ్బులో ఒకనిమిషంకూడా వుండలేకపోయాను. ఇంటికివచ్చి పడకగదిలో పరుపుమీద బోర్లా

పడుకుని వలవలవా పోవడానికి ప్రారంభించాను.

వెలవెలపోయిన రిచ్చార్డుముఖం నాగుండెల్ని తినివేస్తూవుంది. రిచ్చార్డువిమానచోదన వాంఛ నాకుసవతివలె వుంది. ఈసవతినుండి నాకు విడుదల లేదా? అరికట్టబడ్డ ఈవాంఛతో నాభర్త దినదినానికి దిగనారిపోతూ వుండడం ఇప్పటికి నాకు అవగాహనఅయింది.

అయినా కొంతధైర్యం వహించి లేచి ముఖంకడుక్కుని ముఖానికి పవుడరు అద్దుకుని తిరిగి క్లబ్బుకిపోయాను. క్లబ్బులో అందరూ కులాసాగా కబుర్లుచెప్పుకుంటూ వున్నారు. నాభర్తకూడా చెలాకీగా కబుర్లు చెబుతున్నాడు.

తరవాత ఎప్పుడుగాని మాభార్యాభర్తలము ఈవిమానముల విషయం ప్రస్తావించుకోలేదు. కాని నాప్రేమజ్యోతియొక్క ప్రకాశమును ఈవిషయం మబ్బులాగ కప్పేదుతూవుందనిమాత్రం అంగీకరింపక తప్పదు.

ఇట్టి పరిస్థితులలో ఒకసంతోష సంఘటన జరిగింది. నాకు నెలతప్పింది. ఇకమా దాంపత్యానికి సుతాకారవుముడికూడా పడనున్నది.

రిచ్చార్డునకుకూడా ఈవిషయం చాలా ఆనందాన్ని కలిగించింది. ఇందుతోమునపటికంటెకూడా అతడు శాంతచిత్తుడయ్యాడని అనుకున్నాను.

మరి మూడుమాసాలు అతిక్రమించాయి. ఒకనాడు ఉన్నట్టుండి నాచిరునామాకు టెలిగ్రామ్ ఒకటి వచ్చింది. రిచ్చార్డు దానిని విప్పి చూచాడు. 'అమ్మకు ఘోరమైన మోటారు ప్రమాదం. విమానంమీద వెంటనేరావాలి' అని వుంది.

నాపని కాఱుమబ్బులమధ్య ఖైదుచేయబడ్డట్లు అయింది. ఏమైనాసరే వెళ్ళి మాతృదేవి దర్శనంచేయాలనే తహతహ నాకు ఎక్కువయింది.

'తప్పకుండా వెళ్లుదాం' అని అతను అన్నాడు.

'నాకు విమానమంటే వల్లమాలినభయం మానాన్న ఆసంగతి ఎఱుగును. అయినా విమానంమీద రమ్మన్నాడేమి చెపుమా!' అని అనుకున్నాను.

'ఏమీభయంలేదు. విమానాన్ని నేను స్వయంగా నడుపుతాను. స్టీమరుమీద వెళ్ళడమంటే కాలహరణం అవుతుంది. బహుశా మీ అమ్మని తుదిసారి చూడనేలేక పోతావేమోనని నాకు భయంగావుంది.' అని అన్నాడు.

నాగుండె నీరై పోయింది. అయినా బలువు మనిషిని అయిన నేను ఇప్పుడు విమానం మీద ఎట్లాపోగలను? విమానంమీద పోడానికి నాకు ధైర్యంచాలిందికాదు.

'మీఅమ్మను తుదిసారి చూడ్డానికయినా నీవు విమానం ఎక్కితీరాలి' అని అతను అన్నాడు. ఆసమయంలో అతని ముఖంమీద ధైర్యం వలన నెలకొన్నది. ఉత్సాహం ఉబ్బెత్తుగ తరళిస్తూవుంది.

'విమానం మీరుస్వయంగా నడుపుతానంటున్నారు. మనకు విమానంఏది? అని నేను అడిగాను.

'మనకు ఒకవిమానంవుంది. ఆసంగతి నీతో చెప్పనందుకు నన్ను మన్నించాలి. మనం ఈవూరికి వచ్చిన కొత్తలోనే ఒక విమానం కొన్నాను. చోదనంచెయ్యడానికి వీలులేకపోయినా ఒక విమానమేనా ఉండనే

కులాసాయేనా పొందాలనే ఉద్దేశంతో దాన్ని కొన్నాను. అప్పుడప్పుడు పోయి దాని యంత్రసరియైనస్థితిలో వుంచడానికి తగు పనిచేసివస్తూ వుంటాను. నేను నీకు చేసిన వాగ్దానం తప్ప లేదు. ఒక సారైనా నేను దాన్ని నడిపి వుండ లేదు.'

నానోటివెంట మాటరాలేదు. విమానపు కాబిన్‌లో కూచుని పైకిఎగరడానికి కుతూహల పడుతూ నాఆజ్ఞచేబద్ధుడై ఏమీచేయలేక నిట్టూర్పువిడిచి వస్తూవుండే అతని దృశ్యం అప్పుడు నామనోనేత్రానికి తట్టింది. నాకోసం అతను చేసినత్యాగం, అతని నీతిబద్ధత నన్ను ముగ్ధురాలినిగా చేశాయి.

ఒక నిముషమేనా ఆగలేకపోయాను. వెంటనే అతని రెండుచేతులూ పట్టుకుని 'ఇదుగో సిద్ధంగావున్నాను. ఇపుడేవచ్చి నీతో విమానం ఎక్కుతున్నాను.' అని అన్నాను.

అతడు ఆనందరాశి అయ్యాడు. దడదడలాడుతున్న నాగుండెను అదిమిపడుతూ, సాధ్యమైనంత శీఘ్రకాలంలో మాతృదేవత సందర్శనం చేయగోరుతూ, రెండు ముద్దలు నోట్లోవేసుకుని ప్రయాణమయ్యాను. నా భర్త తన ఆఫీసుకు టెలిఫోను చేశాడు.

ఇద్దరం అన్యోన్య కరగ్రహణం చేసుకుని ఏరోడ్రోమ్ దగ్గరకు పోయాము. పూర్వముండే పొంగు అతనిలో తిరిగి కనిపించింది. పంజరలోని కీరము పంజరాన్ని తప్పించుకుని బయట పడుతూన్న విషయం నేను గమనించగలిగాను.

విమానం భగ్నమైనప్పటికీ నాభర్తను చింతాజ్వరంనుండి రక్షించితినిగదా అనే తృప్తితో ప్రాణాలు పాయవచ్చుననే ఉత్సాహం నాకు కలిగింది. గర్భస్థ శిశువుయొక్క క్షేమమేనా విమానయానానికి నన్ను విముఖురాలిని చేయలేదు. మాతల్లికొఱకు కంటె రిచ్చార్డు కోసమే నేను విమానయానానికి దొరకొన్నా ననిపించింది.

నాతల్లి ఆరోగ్యవిషయంలో రిచ్చార్డు కూడా చాలా అలజడి పొందుతూనేవున్నాడు. అయినా విమాన చోదనకృత్యంవలన ఆనందంతో అతని ఆ అలజడి కొంత డిందుపాటు పొందింది.

విమానంలో మేము ఇద్దరమూ ఉపవిష్టుల మయ్యాము. అతని వెనుక నేను. అతనివెన్ను చూస్తూ నేను ధైర్యం అవలంబించేను.

మేము క్రమక్రమంగా ఆకాశంపైపు ఎక్కుతున్నాము. మేము భూమిని ఎప్పుడు వదిలామో నాకు తెలియదు. క్రిందవుంటే తలయెత్తితేకాని కనిపించని పెద్దపెద్ద మేడలన్నీ ఎంతో లోతునవున్నట్లు అనిపించింది. నాకు చెప్పరాని భయంవేసింది. వెంటనే నాభర్త వెన్నుచూసుకొని ధైర్యంవహించాను.

కొంతసేపటికి విమానయానం నాకు పూర్తిగా పరిచయమై భయంపోయింది. ఖేచరులమై ఎదురుగా వస్తూవున్న గాలిని చీల్చుకుంటూ పోతూవున్నాము. ఆ ఆనందం నాకే అమందమైందిగా వుంది. ఇక నాభర్తకు ఎట్లావుండివుండునో నేను వూహించలేను. ఇన్నాళ్లుగ నాభర్తను ఇట్టి ఆనందానికి దూరంచేసిన నామంకుతనానికి నన్ను నేనే తిట్టుకున్నాను.

ఇంతలో ఆకాశాన్ని కాఱుమబ్బులు అలముకొన్నాయి. మావిమానం వాటిమధ్యగా పోతూవుంది. రిచ్చార్డు మరింత మెలకువగా చోదనంచేస్తూ వున్నాడు. కాని మేఘాలు

మమ్మల్ని చుట్టుముట్టేశాయి. విమానం గిర గిరా తిరుగుతూవుంది. నాకు విమానం భగ్న మైనట్లు అనిపించింది. నా భర్త ప్రతిజ్ఞ చెడిపోకుండ చేయుటకు భగవంతుని నేను పరిపరి విధముల ప్రార్థించుచుంటిని.

రిచ్చార్డు మొగంమీద ఇప్పుడు కొంచె ఆదుర్దా కనిపించడం ప్రారంభించింది. విమానం ఇంకా వలయాకారంగా తిరుగుతూనేవుంది. ఇంతలో విమానం భూమిమీద ఆనింది. రాత్రివేళ. కాబట్టి అల్లంతదూరాన్ని చెట్లచాటునవున్న పల్లెలోని దీపాలు స్పష్టంగా కనిపిస్తూవున్నాయి.

వెంటనే రిచ్చార్డు క్రిందకుదిగి నన్నుకూడ కిందకు దింపినాడు. 'మేఘాలు బొత్తిగా క్రిందినుంచి నడిచాయి. వానిని తప్పించుకోడానికి నేలమీదకు దిగక తప్పిందికాదు. ఆ దిగడం నెమ్మదిగా జరగడానికిగాను వలయాలు ఎక్కువగా తిరగవలసవచ్చింది. ఇక ఈ రాత్రికి ప్రయాణంవద్దు. ఈమైదానంమీదే సుఖంగా గడిపి తెల్లారడంతోటే లేచి వెళ్ళిపోదాం.' అని అన్నాడు.

ఎట్లో ఆరాత్రి అక్కడ గడిపి తెల్లవారడం తడువుగా తిరిగి ప్రయాణమయ్యాము.

మేము మీనంబాకం చేరుసరికి అమ్మ ఆసుపత్రిలో కొంచెం స్వస్థురాలయింది. ప్రాణభయంలేదని డాక్టర్లు అంటున్నారు. మేము అక్కడ మూడువారాలు ఉన్నాము. మూడువారాల్లోను ఆమె గాయాలు చాలవఱకు నయమైనాయి. నేను గర్భవతినై ఉన్న విషయం ఆమె తెలుసుకొని చాలా ఆనందించింది. తాను మనమల్ని ఎత్తనున్నందుకు ఆమె ఉబ్బి తబ్బిబ్బు అయింది.

ఇటీవల రిచ్చార్డు శాంతచిత్తుడు, సంతోషమూర్తి అయివుంటున్నాడు. తఱుచు అతను నన్ను నిదానించి చూస్తున్నాడు. ఆ చూపుల్లో ఏదో ఏర్పరింపరాని ప్రశ్న గర్భితమైవున్నట్లు నాకు తోచింది. అతనే చెపుతాడు కదా అని నాకు నేనై అతణ్ణి ఏమీ ప్రశ్నింపలేదు.

ఇక రేపు తిరిగి మాప్రయాణమనగా ఆ రాత్రి ఇద్దరమూ ఒక పక్కమీద పడుకున్నాము. అతను నెమ్మదిగాఅన్నాడు: 'మనం తిరిగి విమానంమీద పోవద్దు. ఈసారి ఓడమీదపోదాం. ఈవిమానం ఇక్కడే అమ్మేద్దాం.'

'మనం తిరిగి విమానంమీద ఎందుకు పోగూడదు!' అని నేను అన్నాను.

'నీకు నేను వెనుక వాగ్దానంచేసివున్నాను. నీకోసం నేను విమానయానం విరమించుకొన్నాను. నీకంటె విమానయానం నాకు ఎక్కువదికాదు.' అని అన్నాడు.

దానికి నేను వెంటనే ఏమీ సమాధానం చెప్పలేకపోయాను. చేతులతో అతని ముఖాన్ని నావైపుకు తిప్పుకున్నాను. 'నీవు ఆ వాగ్దానాన్ని మరిచిపోవాలి ఆవాగ్దానంవల్ల నీకు ఎంతటి మనోవైకల్యం కలిగించానో నాకు ఇప్పటికి తెలియవచ్చింది. విమానచోదనంవల్ల కాని నీజీవితానికి పూర్ణానందం లేదని నేను నిజంగుర్తించేను. కాబట్టి మనం తిరిగి రంగూన్ విమానంమీదనే పోదాము.' అని అన్నాను.

'విమానయానం చేస్తూన్నంతసేపూ నీకు వల్లమాలిన భయంగావుంది. అందుచేత తిరిగి విమానంమీద పోడానికి నాకు మనస్కరించడంలేదు.' అని అతను అన్నాడు.

'నీవు సన్నిధిని ఉండగా విమానంమీద

వున్నా నాకు భయంలేదు.' అని నేను అన్నాను. నిజానికి నాకుభయం వున్నమాట నిజమే. అయినా నాభర్తకోసం ఆభయాన్ని చంపుకోడానికి నేను కృతనిశ్చయురాలి నయ్యాను.

నాజబ్బలు రెండూ గట్టిగా ప్రేమపూర్వకంగా పట్టుకుని అతను 'మనఃపూర్వకంగా నీవు నేను వివాహం నడపడానికి ఒప్పుకుంటున్నావా?' అని అడిగేడు.

మనఃపూర్వకంగా ఒప్పుకుంటున్నానని నేను చెప్పేను.

అతడు ఆనందంతో ఉద్వేలితుడౌతూ ఆనందబాష్పాలు రాలుస్తున్నాడు. అప్పటి అతని ముద్దులు మోటుగావున్నా మధురాతి మధురములై వున్నాయి. ఇంతవఱకు అతడు త్యాగి. ఇప్పుడు నేను త్యాగిని. వివాహంచోద నాన్ని సవతినిగా చూడ్డం నేనిప్పుడు మరిచిపోయాను.

పాలవెల్లి

రచయిత:

ప్రయాగ కోదండరామశాస్త్రి

(యువ భారతి-)

*

ఈవెల్లిలో పాలు లే; వేలనో కాని,
పాలవెల్లి యటంచు బలుకుచున్నారు ?—

*

ఆ గణమ్మునకు నాయకుడు లే; డేలనో
గణనాయకుండంచు గణుతిచేసేరు ?—

*

విఘ్నముల బాపుకొని విజయమ్ము నందగా
విఘ్నేశ్వరుని గొల్చి వేడికొంటారటే !—

*

దొంగ బాముకు బాయ దొంగనే వేడికొని
దొంగకే బలమిచ్చి దొరనుజేస్తారా ?—

*

ఎలుక నెక్కేదంట ఏనిక మొకమంట
కడుబొజ్జవాడంట కదలనే లేడంట—

*

ఇట్టి సోమరిపోతు ఏలగా వలెనో ?
ఇట్టి సోమరిపోతు ఏల గావలెనో !—

*

తగదురా ? ఈజమీందారీ ప్రభుత్వమ్ము
వెనకయ్య మోసమ్ము వెనక నేయున్నాడు!—

*

కలువులంటా; రేవో తలపులంటారేమొ!
కలువు తలువుల్లోన ఘనతేమిుందిరా ?—

*

ఎవ్వరెరుగని మాట ఎవ్వరెరుగని పాట
ఈమోసమునకింక నెవడు తల వాంచురా ?—

*

ఈ వెల్లిలో పాలు లే; వేలనో కాని,
పాలవెల్లి యటంచు బలుకుచున్నారు !—

భాగ్యసాధనము

రచయిత:
శ్రీ గిడ్రాజు రామారావు

గతసంచికతరువాయి

౪
క్రమపద్ధతి

తొట్రుపాటు, గడిబిడ, గాబరాలేకుండా జరుగుటయే క్రమపద్ధతి. ప్రకృతిలో ప్రతివస్తువును దాని దాని స్థానములో చక్కగా ఏర్పడియే యున్నవి. అందువలననే సృష్టి తొట్రుపాటులేకుండా నడచుచున్నది. ఒకచోట నుండవలసిన దాచోటున నుండనిచో ప్రపంచ మొక్క అడుగుకూడ ముందునకు సాగదు. అట్లే మనుష్యుని జీవితములోకూడ క్రమపద్ధతిలేనిచో వాని జీవితము వృధాయగును.

ఎట్టి కష్టతరకార్యమైనను క్రమపద్ధతిలోనే సాధింపబడినవి. వ్యాపారముగాని, సాంఘిక పరివర్తనముగాని లేక రాజకీయాందోళనముగాని క్రమ పద్ధతితోనే సఫలమైయున్నవి.

క్రమపద్ధతిలేని మనుష్యులు సమయమును విస్తారముగా గడుపుదురు. పనిలో క్రమమున్నవానికి ఆపని సులభముగా నెరవేరును కాని యదిలేనివాడు కాలముతో యుద్ధమొనర్చినగాని కావలసిన యాలోచన దొరకదు. అటుపిమ్మట కార్యమును నుపక్రమించును కాని, కాలయాపనముగుటచే విసుగుపుట్టును. పని త్వరగా పూర్తిచేయుటకు తొందరపడును. తొందరలో త్రొక్కులాడి యలసిపోవును. ఈకారణము చేతనే మనపెద్దలు సుఖాదికార్యములలో తొట్రుపాటుపడి తుట్టతుదకు ముష్టియుద్ధమునకు గడంగుచున్నారు. వీరికిశక్తి తగ్గిపోవును.

క్రమపద్ధతిగలవారు సమయమును, శక్తిని కాపాడుకొందురు. వారుదేనినీ పోగొట్టుకొనరు అందువలన పోయినవానికై వెదుకవలసరమే కలుగదు. ప్రతివస్తువు తగినస్థానములోనే యుండును. అతడు చెయిపెట్టినవెంటనే చిక్కినను చేతికందును. వీరు శాంతస్వభావులై యుందురు. కోపమునకు, ముక్కోపితనమునకు, పిచ్చియుద్రేకమునకు, ఇతరులకష్టములను వెదకుటకును వీరికి సమయముండదు.

కచ్చితమైన క్రమపద్ధతిలో ఎంతపెద్దకార్యమైనను సునాయాసముగా చేయవచ్చును. తక్కువ కాలములో సులభముగా పనిని పూర్తిచేయుటచే చూపరుల కాశ్చర్యము కలిగించును. క్రమములేనివాడు తొట్రుపాటుపడుచు క్రిందపడి కొట్టుకొనుచుండగా క్రమపద్ధతిగలవాడు పైకెక్కి కూర్చుండును. ఆర్థిక ప్రపంచములో క్రమపద్ధతి మరింతముఖ్యమైనది. సాంఘికోన్నతికి మొదటిమెట్టు క్రమపద్ధతి కాబట్టి క్రమమును నియమమును పాటింపనిచో అభివృద్ధినే అటంకపరచినట్లగును. వాఙ్మయమున జూచుడు. సాహిత్యమున జూడుడు. వృద్ధగ్రంథము లెన్నియో తయారయి యున్నవి. ఇవియన్నియు వర్ణమాలలోని యక్షరముల కూడికయేకదా! క్రమపద్ధతియే కవిత్వమున కందమిచ్చినది! స్వరక్రమమే సంగీతమునకు రసముగూర్చుచున్నది. పదివరకుగల అంకెలే గణితశాస్త్రమున కాధారములుకదా! సామాన్య యంత్రనియమముల తోనే ఆశ్చర్యకరమైన యంత్రముల తయారుచేసి

విజ్ఞానమును వృద్ధిచేయుచున్నారు.

అయితే క్లిష్టముగానున్న పని క్రమపద్ధతివలన నెట్లు తేలికయగుచున్నది? కష్టతరమైనపని తేలిక యెట్లగును? అనేకములగు చిల్లర పనులన్నియు ఒక్క క్రమపద్ధతిలో నెట్లిమిడిపోవును? ఒక వైజ్ఞానికుడు దుర్భిణీయంత్రములోనుండి ఖగోళమును పరీక్షింప మొదలిడును. అట్లే క్రమక్రమముగా తన నిరీక్షణము నభివృద్ధిచేసికొనును. అట్లే ప్రతి వైజ్ఞానికుడును. మతము, రాజకీయము, వ్యాపారము వీనిలో గూడ ఈ పద్ధతి ననుసరించుటవలననే యది అభివృద్ధి జెందును. బుద్ధి, విద్య, ప్రయాణము, పరిపాలనము వీనిలోగూడ క్రమపద్ధతి యున్నది. కాబట్టి ఈ పద్ధతి జీవితమునే ఒక చక్కని మార్గములో పెట్టగలదు. ఒకడు బజారులో వస్తువుకొనుటకు బోవును బజారు ఏక్రమములోనున్నదో ఆక్రమము ననుసరించి తన పట్టీ తయారుచేసికొని ఒకప్రక్కనుండి బయలుదేరినచో త్వరలో సులభముగా నన్నియు కొనగలడు లేనిచో నతడు అదే బజారులో సుమారు పదిసార్లు వెనుకకు ముందునకు తిరుగుచుండును. తుదకు విసుగుపుట్టి ఖేదములో పడిపోవును.

ఏపని అయినను, ఏవ్యవహారమైనను న్యాయము, శాస్త్రము, ధర్మము, మతము, విజ్ఞానము లేక రాజకీయము- అన్నియు క్రమపద్ధతిలో నిలిచియున్నవి. వీనిలో క్రమవిధానము లేకపోలేదు కాని మనుష్యుడు వీనిని తెలిసికొనుటలోని క్రమము ననుసరింపజాలకున్నాడు. ఒక్కొక్కడు ఒక్కొక క్రమము నేర్పరచుచున్నాడు కాని అందరును గలసి ఆయున్నత విద్యల నేర్చికొనుటకు బయలుదేరు క్షేత్రో నొక్క క్రమపద్ధతి. దీనిలో భిన్నములేదు. ఆదర్శమొక్కటే స్రోత మొక్కటే కాని మానవుల అభిప్రాయములు మాత్రము భేదము. ఇందువలననే వారికి తొట్రుపాటు- చింత. వీనితో కాలము గడుపుటకు మానవుని యాయువు చాలదు. అయినను అతని యత్నములో తుదకొక క్రమమేర్పడగలదు. దానిని తరువాత వారందుకొందురు కాబట్టి ఏమహాకార్యమైనను మొదట క్రమపద్ధతికొరకే ఎదురుచూచియుండును. సంశోధమునగాని శాంతిపుట్టదు. భావనుగూర్చి ఆలజడి పుట్టిన తరువాతనే యుత్తమ గ్రంథము బయలుదేరును.

విధి, నియమము, క్రమపద్ధతి ఇవి జీవితమును గెలుపొందించును. విధిని తిరస్కరించువాడు, క్రమపద్ధతిలేక పనిచేయువాడు, నియమము ప్రకారము ఆలోచించనివాని పనులన్నియు భాగ్యమునకు తోడ్పడవు. వాని జీవితములో చింతలనేకములుండును. ప్రతి విషయమున నేదియో ఆటంకము కలుగుచుండును. విధిప్రకారము చేయనివాని మనస్సున విద్య మరుగుపడిపోవును. జీవితము పరిగెత్తుచున్నది. ఈ పరుగులాట పందెములో విధి ననుసరించువాడు వెనుకపడిపోవును. పరిగెత్తుట నియమప్రకారము అలవాటు చేసికొనువాడు నిత్యము పరిగెత్తుట అలవాటైన తపాలారన్నరు కంటె ముందు పోగలడు. ఏలయనగా తపాలారన్నరు పరుగులో క్రమములేదు, ఒక్కటే బండపద్ధతి. ఇట్లే భాగ్యమునకై పరిగెడు ప్రతిజీవియును, భౌతికముగా గాని, అంతరంగికముగాని క్రమపద్ధతి లేని కారణమున వెనుకబడియుండును. అట్టివాని పని విచిత్రముగానుండును. పనిచేయుట కుపక్రమించు సమయమున పనిముట్లు కనుబడవు లేక డ్రాయరు తాళపుచెవి కనుబడదు. పెట్టినచోట కాగితములుండవు. ఏపని పూనుకొన్నను సమయమునకు ఏవియులభింపవు. అతడు గందరగోళములో మునిగిపోవును. తన్ను తాతిట్టుకొని ఇతరులనుతిట్టును. అట్టిసమయమున నతను జాగ్రత్తగా ఆలోచించుకొన్నచో తనతప్పతనకు తెలియకపోదు.

క్రమము ననుసరించుటవలననే ప్రతివస్తువు, ప్రతి కార్యమును సఫలములగుచున్నది. క్రమక్రమముగా చేయుపనులు ఎన్నడును చెడిపోవు. రాజ్యములిట్లె ఏర్పడినవి. బుద్ధిశాలురిట్లే తయారైరి. కొండఎక్కునప్పుడొకేసారి మనము పైకెక్కుటలేదు. నిచ్చెన ఎక్కునప్పుడు ఒక్కొక్క మెట్టు మాత్రమే ఎక్కుచున్నాము గాని దుముకుటలేదు. చిన్న చిన్న ఇటుకలతోనే పెద్ద పెద్దభవనములు తయారగుచున్నవి.

క్రమపద్ధతిలో నీక్రింద నాలుగువిషయములు లిమిడి యున్నవి.

1. శీఘ్రము 2. యదార్థము 3. ఉపయోగము. 4. గ్రహణశక్తి.

శీఘ్రతసజీవమైనది. దీనికి, వెంటనే విషయము నవగాహనము చేసికొనుశక్తిగలదు. విధిక్రమము ననుసరించువానికీ శక్తియభివృద్ధియగును. జీవితములోనే క్రొత్తవిషయమైనను మానవుడు స్వీకరించుచుండును. విధి ననుసరించువాడు శీఘ్రముగా దానిని స్వీకరించును. దానివలన నతనికిభయముండదు. ఆతనికి క్రొత్తలేదు. కార్యమున జంకు దుర్గుణమే. అతనికి భాగ్యమబ్బదు సరికదా కొంతకాలమునకు బుద్ధియే చెడిపోవును. సిద్ధముగానున్నవారు, బుద్ధిసూక్ష్మత గలవారు శీఘ్రముగా ఏపనిని స్వీకరించినను క్రమప్రకారము దానిని కొనసాగింతురు. అట్టివారు భాగ్యము నభిలషించరుకాని భాగ్యమది గమనింపకయే వారియింటపడును.

వ్యాపారమునకు సంబంధించి ప్రతివిషయమందును యదార్థము చాలఅవసరము. క్రమపద్ధతి లేనివాని పనిగందరగోళముగా నుండును కనుక వానిపని యదార్థముకాజాలదు కాబట్టి వానిపై యాధారపడి యుండజాలము. సాధారణముగా యదార్థమనునది తెలిసికొనుట కష్టము. పరిశుద్ధమైన జీవితము, మనస్సు కలవారిదగ్గరనే యదార్థము బయటపడును అట్టివారి వద్ద పనిచేయువారు ఆ యదార్థమును నమ్మజాలరు కాబట్టి విధిప్రకారము నడచువానిపనులు ఎటువంటివారికి నాచారములుగా కనుపించుట సహజము.

యదార్థమును పలుకువారిసంఖ్యకూడ చాల తక్కువ. ఒక్క విషయము యధార్థమున్నను తక్కిన వన్నియు అస్వాభావికములై యుండును. దీనిలో నుండియే మోసము కపటములుకూడ బయలుదేరును. ఈవిషయమునుగూర్చి తెలియజెప్పుట కష్టము. యదార్థమును మరుగుపరచి యదార్థమువలె పల్కుటయే నేడు ఒకనీతిఅయియున్నది. దాని ననుభవముమీదగాని తెలిసికొనజాలము. యదార్థము ననుసరించువారు లేకపోలేదుకాని వారు మొదటినుండియు యదార్థమునే నమ్మియున్నారని చెప్పవీలు లేదు. వారు క్రమక్రమముగా యదార్థములోని మూలవిషయమును గ్రహించి యీస్థితికి వచ్చియున్నారు:

ఒక్కతప్పైనను చేయని వాడింతవరకెవ్వడును లేడు. కాని తనవిషయమును, తనతప్పులను తెలిసికొని బాగుపడనభిలషించువాడే ధన్యుడు. తనతప్పు తెలిసికొనలేక ఇతరులుచెప్పిన కోపగించుకొను వాని మనస్సు తప్పుత్రోవనున్నదని వేరుగా చెప్పనక్కరలేదు.

ఒకమంచిపనియొక్క ఫలితమును అనుభవించుటయే ఉపయోగము.కష్టేఫలేఅన్నాడు. ఆకష్టములో క్రమపద్ధతి యుండవలెనని పైనవ్రాయబడినది. అప్పుడే ఎవరికైనను భాగ్యములభించును. ఆనందము లభించును. కాలము ననుసరించి పంటవేసికొను వానికి సుఖము ధనముకలుగును. కాలముగాని కాలములో తొందరపడి పంటవేసికొన్నచో ఉన్నది గూడ ఊడిపోవును.

ఉపయోగమునకై మంచిమార్గమును, సులభమైన మార్గమున బోవలెను. అట్టివానికి అనవసర ఆలోచనలతో పనిలేదు. గాలిలోమేడకలు కట్టజాలడు. తనపనియొక్క ఫలితమునే చూచుచుండును. దాని యుపయోగమునే వాంఛించును.

యదార్థవాదులు పిచ్చినియమాల నేర్పరుచు కొంటలో కాలముగడపరు. వారికి కావలసినదిపని. అందులో క్రమపద్ధతి. వారుచూచునది ఉపయోగమునకు పనికివచ్చు వస్తువులేక పనిలేక ఏదియైననుసరే.ఒకడు తన యూలోచనప్రకారము పనిచేయ గానందులో పడిపోవును కాని యంతటితో దానినివిడువడు. అతడు యదార్థము సాధించువాడు. కాని యతడు తనపతనమునకు ఆశ్చర్యపడకూడదు.

మానవుడుచేసినపని అతని యనుచరులకు ఉపయోగముగానుండును కాని అతను చెప్పినసంగతులు

కావు. చక్కగా తయారయిన వస్తువు, మంచి అందమయినఇల్లు, పెద్దయంత్రము, గుణవంతుడు మనకు ఆదర్శప్రాయములుగాని వానిని గురించిన నీతులు పుస్తకములలో వ్రాయబడియేయుండును లేక సామెతలరూపమున నోళ్ళలో మెలగుచునే యుండును.

అనేక చిన్నచిన్న విషయములను, వానినిగూర్చి ననియమములను చక్కగా తెలిసికొంటయే గ్రహణశక్తి. ఇదియొక సద్గుణము. వ్యాపారి అనేక చిన్న విషయములను క్రమప్రకారము అర్థముచేసికొని ఒక్కొక్కదానిని యాచరణలో పెట్టును. ఇట్లేవైజ్ఞానికుడును. కవితన చిన్నచిన్న యాలోచనలను తన అసలు ఉద్దేశ్యమునకుజేర్చి గొప్పగ్రథమును తయారుచేయును. కాబట్టి గ్రహణశక్తి వివిధములగు చిన్న విషయముల కూడికయే. ఇట్టివి ఒకనిలో నిమిడియేయుండును. అట్లు మనసులో ప్రాపంచక విషయములనేకముల మరుగుపరచుకొన్నవాడే గొప్పవాడు- ఆదర్శప్రాయుడు. ప్రతివాడును ఆదర్శప్రాయుడు కాజాలడు కాని ప్రతివాడును తానుగ్రహించు ప్రతి విషయమును జ్ఞప్తియుంచుకొని, వానిచే తనపని సక్రమముగా అభివృద్ధిచేసికొనవచ్చును. అట్లభివృద్ధిచేసికొన్నవాడే తెలివిగలవాడగును- బుద్ధిమంతుడగును- భాగ్యవంతుడగును.

భాగ్యసౌధమునకు నాల్గుస్తంభములు పూర్తిఅయినవి. మిగిలిననాల్గును లేకుండగనే సౌధమునిలువబడగలదు. శక్తి, పొదుపు, శుద్ధి, క్రమపద్ధతి- ఈలక్షణములు గలవానికి జీవితములో జయము కలుగక తప్పదు. శక్తినిగ్రహముకలవాడై, ధనమును, సమయమును పొదుపుగా వాడగలవాడై, ఆత్మశుద్ధిని బొందినవాడై, మనసును. క్రమపద్ధతిని యలవాటు పరచుకొన్నవానికే కష్టమునుగలుగదు. అట్టివానికి సంఘములో మర్యాదకల్గును. అతనికి సర్వము సమానమే. మూర్ఖుని ముఖమాతడు చూడడు. అతడు బీదవాడైననుసరే, వలుగురిలో పలుకుపడి లేకపోయిననుసరే, సంఘములోపడి మునిగిపోడు. ధైర్యముతో నిలువబడి జీవనసంగ్రామములో గెలుపొందును.

౫

సానుభూతి

సానుభూతి అనగా నేమి? పరిమళమును వెదజల్లి రాలిపోవు పుష్పములను, ఏకమాత్రమున వర్షించి యంతరించిపోవు మేఘములను చూచి జాలిచెందుట సానుభూతికాదు. బంధుమిత్రాదులను విడనాడి వారికై విలపించుటయుకాదు. ఇంటివద్ద రాక్షసత్వమును వహించినవాడు బయట దయాస్వరూప డెట్లగును? బయట 'భూతదయ'ను చూపించువాని హృదయము మరియొకతోట కఠోరమై యెట్లుండును? ఇంటలేనిదయ బయట పుట్టునా? ఒక మనిషిని తెలిసికొనవలె నన్నచో అతని పనులనుండియే గ్రహించవలెను. కన్నీటితో సానుభూతిని తెల్పినచో, కన్నీరు స్వార్థము అను గుంటలోనుండి పుట్టినదేమో! స్వార్థమున కేదిరైన నష్టమువచ్చినప్పుడుగూడ కన్నీరు పొంగి బయటపడును.

సానుభూతి గంభీరమైనది. నుడువజాలనిది. ఆత్మను మరచిన సద్గుణుడకే ఈప్రేమరసము చిందిపడును. సానుభూతిగలవారు దృఢమనస్కులై, శాంతమూర్తులై, నవ్వుమొగము కలవారై యుందురు. వారి శాంత మితరులకు అనగా వెలితి మనసుగలవారికి బూటకముగా కనుపించును కాని కొలదిమంది మాత్రమే వాని సహృదయతను తెలిసికొనగల్గుదురు.

సానుభూతి లేనివానికి స్వార్థమెక్కువ. ఎంత సేపూ తన గొడవే చెప్పుకొనుచుండును. తనబాధలే తనకుగాని ఇతరులబాధ లతనికి గొడవగానుండును. స్వార్థము ప్రపంచజ్ఞానము లేమిచేకల్గును. కాని సానుభూతి ప్రేమలోనుండి జనించును. ప్రేమలో జ్ఞానమున్నది. వానిలో ప్రేమ జ్ఞానము ఇచ్చ సమముగానుండును. ప్రేమలేని ఇచ్ఛ మోహము, జ్ఞానము లేనిప్రేమ మూర్ఖము. మూర్ఖునకు దేవుడులేడు దయ్యములేదు. అట్టివారు తమనుతామే గొప్పవారిగా జూచుకొందురుగాని! సానుభూతి గలవానికందరు సమానమే. తాను సంఘములో మానవసేవకై జన్మించినట్లు

తలంచును. "నేను జబ్బుగానున్నవానిని బాధపర్చింపమనియడుగను ఏలనన ఆబాధ నేనే అనుభవింతును" అని ఒక డాక్టరు పల్కియున్నాడు. అట్టిదియే సానుభూతి.

స్వార్థమున్నచోట సానుభూతి నశించును. తన మంచిగుణములను వర్ణించుచు. అందువలన తనకు కల్గినకష్టములను తెలుపుచు నితరులను దూషించువారు సానుభూతినిగూర్చి ఇంకను నేర్చుకొనవలసియున్నది. సానుభూతికలవాడు తాను ఒక్కడుగనే భావింపజాలడు. దోమ మొదలు బ్రహ్మవరకు తానే యనుకొనును. ప్రతివిషయమును అన్నియుద్దేశ్యములతోను స్వీకరించునుకాని ఒకేఉద్దేశ్యముతో కాదు. దీనినే భూతదయయని మనపెద్దలు నిర్వచించియున్నారు. భూతదయయనగా తోడిజీవులకు సేవజేయుట. సేవయనగా దాసీపనికాదు.

ఈతత్వమునే మనవారు ఒక్కవాక్యములో "ఆత్మఒక్కటే" అని పల్కియున్నారు. అప్పుడే ఒకని బాధ మనలనుకూడ పీడించును. ఒకరి సంతోషము మనలనానందపెట్టును. ఒకరిశిక్ష మనలనంధకారములో ముంచును. ఒకరిమూర్ఖత మనకుదుఃఖము కల్పించును.

ఇట్టిసానుభూతి సంపాదించుటకొరకతడు తన జీవితములో ఎన్నియో సుఖదుఃఖములకు లోనైయుండవలెను. అప్పుడే వాని కదియబ్బును. అతని కీయనుభవములో స్వాభిలాష, అనాలోచన, ఈర్ష్య ఎగిరిపోవును. అనేకకష్టములకు లోనైయున్నవానికి, కొంతకాలమునకా కష్టములు బండబేలిపోవును. అతనికి గుండెధైర్యమెక్కువ. ఇతరుల కష్టదశనుజూచి అతడు ధైర్యమునే బోధించును.

ఇట్టిదియే సానుభూతి. అది లేనంతకాలము అతడు కఠినహృదయుడై యుండును కాని కష్టములలో కడతేరినపిమ్మట సానుభూతి తలచూపును. దీనితో యతనిమనసులో నున్నయుద్రేకము, దుర్మార్గము, స్వార్థము క్రమక్రమముగా నతనిని విడచిపోవును. అప్పుడుతను ప్రపంచముతో సంబంధము వదలుకొనును. గురువై యుపదేశములకు బయలుదేరును. వృద్ధనారీ పతివ్రతాపద్ధతికూడ ఒకందుకుమంచిదే.

వ్యాపారస్థులకీ సానుభూతితప్పక భాగ్యమునుచేకూర్పగలదు. ప్రతివాడును ఈసానుభూతిచే ప్రతివానిని ఆకర్షింపవచ్చును. లోపనొకటి పెట్టుకొని బయటకు నవ్వువారుందురు కాని యతని యనుచరులు తాత్కాలికముగా నమ్మినను కొంతకాలమునకైనను నిజము తెలిసికొట కష్టమే అంగానను హృదయము మానవున్ని కళాహీనముగా చేయుచు నేయుండును. అదియాతనికి తెలియదు.

ఒకవ్యాపారినీతులు బోధించుచున్నను, ఒకప్రచారకుడు మతమును బోధించుచున్నను లేక ఎవ్వరైనను తమపనినిగూర్చి వదికాక ఇతరములేవిబోధించుచున్నను, ఆబోధించు విషయములు తనవృత్తియందే విధముగా నుపయోగించుచున్నాడని ప్రజలు యూహించునే యుందురు. ఇది స్వాభావికము. ఈదృష్టినుండి వారు తప్పుకొనజాలరు.

ఇతరుల యివస్థలయాదుదు తన్నుతా కాపాడుకొనువాడే స్వార్థపరుడుకాని సానుభూతికలవాడు తాను అవస్థలపాలై యితరులకాపాడును. స్వార్థమువలన సంతోషములేదు గాని సానుభూతివలన ఆనందమెక్కువ. అయితే వ్యాపారము నభివృద్ధిచేసికొనదలచువాడు నిస్స్వార్థపరుడై ఎట్లుండగలడు? ప్రతివాడును తనవృత్తిలోనే, తనకు అర్హమైనంతవరకు సానుభూతిచూపవచ్చును. తనవ్యాపారముతోపాటు ప్రక్కదుకాణమువాని వ్యాపారముకూడ వృద్ధిచేయదలచువానికి లాభమెక్కువ. ఏలయనగా అతనివాడు కదారులకు అతనియందు సానుభూతిఎక్కువ. లాభము నాశించి విడిగా వ్యాపారముచేయువానికంటె పదిదుకాణముల నడుమనుండి వ్యాపారము చేయువానికే లాభమెక్కువ. ఇది వ్యాపారములోని ముఖ్యసూత్రము. వ్యాపారములో ముఖ్యముగా సంపాదింపవలసినది ప్రజలసానుభూతి. దీనినే గుడ్‌విల్లు అంటారు. దీనిఖరీదు లెఖ్ఖ కట్టజాలము. ఇది సానుభూతివలన సంపాదింపదగినదే. (సశేషము.)

ఆంధ్రరాష్ట్రభావన అంతరించిందా?

రచయిత:

కె. రామమూర్తి, యల్. యం. ఇ.

పద్మము బాలభాస్కరుని లేతకిరణములకు సంతసమంది తన కౌగిలియందుగల భృంగమును విడనాడుచున్నది. కాని సహస్రకిరణుడు బలిసి దాని మృదుత్వము హరించుచున్నాడు. ఆంధ్రులగతియు నంతియేకదా! నాయకులు ఆంధ్రయువకుల మనస్సులను లోబరచుకొని బలియుటతప్ప వారి యెడ వారి కెట్టిభావముకలదో ఎప్పటికప్పుడే తేలుచున్నది. కమలములు, చకోరములు, చంద్రకాంతి స్ఫటికలు ఆశీతకిరణునిజూచి ఆనందమయడోలికల తూగుచున్నవికాని అతడు వారిని మోసముచేసి పక్షాంతమున అంతరించుచున్నాడు. మన ప్రముఖులుకూడ ఆంధ్రమాతకు యింతకన్న ఎక్కువ చేసినదేమి?

ఏనాడు శీతకరుడు తన స్వజనమునకు హానిచేసినాడో ఆనాడు చిన్నచిన్నవగు నక్షత్రసమితి మిక్కిలిగా ప్రకాశించును. క్రూరులు, దొంగలు సంతసమందుచుందురు.

సింహము నిద్రించుచున్నచో మాయావి ప్రబలునుకదా! ఆంధ్రకేసరిని ఎవరైనా మళయాళమంత్రముచే బంధించిరా లేకనిజముగా నిద్రయందున్నదా? ఆంధ్రసోదరసోదరీమణులారా! లెండు, లెండు. మీఘోరనిద్ర వీడి వెలుగులోనికిరండు ఆంధ్రమాత దశపరికింపుడు.

మాంత్రికుడు నాగస్వరముపాడిన ఆలలిత గానమును ఆస్వాదించి పాము సంతసమందుచుండును కాని అతడు దానిని బుట్టలో పెట్టుటకని అది తెలిసికొనలేదుగదా! జ్ఞానము కలిగియు ప్రకృతిలో ప్రధమస్థానమువహించి మనుజులై విష్ణుమాయలో బడినట్లు ఈ వైష్ణవునికి దాసులగుట అతిహేయమైనదిసుమా! నీకు స్వతంత్రత లేదా! తోటిసోదరుడు నీలో చిరకాలమునుండి అణగియున్న (15 సంవత్సరములు) కోరికను బయట పెట్టినప్పుడు అప్రస్తుతమను ఆచార్యుని ఆజ్ఞలకు బద్ధుడవగుట నీకు నీచమని తోచుట లేదా! ఆచార్యునికిఉన్న మాతృభక్తి నీకు లేకపోయెనే! అతడు శేలం జిల్లాలో చేయు ఉపకారమును నీవు చూచుట లేదా! నీవు ఆంధ్రరాష్ట్రముకొఱకేల దీక్షవహింపరాదు? మధుకరివలె ఎండఅనక కొండఅనక శ్రమపడి మకరందమును ప్రోగుచేసి యితరుల కప్పజెప్పు దానకర్ణులు మనలో ప్రబలి యుండుటవలన కలిగినఫలమిదికదా! లేకయున్న ఆంధ్రకేసరిని తోసిరాజనుశక్తి యీలోకమున మరి ఎవ్వరికైనకలదా! ఆంధ్రుడా! నీవురాజహంసవై నీరాష్ట్రమున విహరింపలేవా ఈమురికి గుంటలోపడిమ్రగ్గుట నీకుహితవా! నీఉద్రేకమును వేడినాంబారు యిడ్లీ కలసి ఒక్కసారిగా చల్లార్చినవాదేమి! 'ఉష్ణేన

ఉష్ణేనశీతలం' అను లోకోక్తి కలదుగా మరి!

నీలకంఠము మేఘనినదమునకు ఆనంద సాగరమున మునిగియుండును. భీతిచే కూయును. కాని కాలసర్పము కంటబడినచో విడువదుసుమా! దానిని చూచియైనా నీవీరత్వము ప్రజ్వలింపజేసికొనరాదా! చిరకాలము నిన్ను పెంచు మాతృదేవిని పూజింపరాదా! ఆమెను పరాధీనముచేయుట నీకున్యాయమా? నిన్నుగాని నీచదువునుగాని ఎవరైనా ఆమోదించుచున్నారా! దీనికి తార్కాణము వైజాగు మెడికల్ కాలేజీయే.

కుక్కుటము కొక్కొరోకోయని కర్షక బృందమును మేలుకొలుపుచున్నది. ఏఫలమును కోరకయే అదిఅట్లు చేయుచున్నది. కాని దానివల్ల సేద్యగాండ్రు లాభముపొందుచున్నారు. అట్లనే మేలుకొలుపువిని నీప్రక్కరాష్ట్రములు తెప్పరిల్లినవి. ఒరిస్సా చెట్టెక్కినది. అరవలు నీస్వాతంత్ర్యమున కడ్డునిలచినారు. కోడికనదమున కాలుపెట్టినచో హరియనువరకు పోరువిడువదు. ఆవీరత్వము నీవు ఎందుకు అలవరచుకొనరాదు ప్రత్యేకాంధ్ర రాష్ట్రాందోళనమును పదవీ పిశాచము సమయము జూచి మ్రింగుచున్నది కదా!— బెబ్బులివంటి బొబ్బిలిరాజు, మంధరపర్వతమును మోసిన ఆదికూర్మమువంటి వెంకటరెడ్డినాయుడుకూడా ఆంధ్రరాష్ట్రము తేలేకపోయినారంటే అది వారిఅవివేకత అందమా! లేక ఆంధ్రులపాపఫలమా!

'ఖండాంతరమున ఖ్యాతిగాంచిన' పుత్రులను కలిగియు ఆంధ్రమాత పరాధీనతకు కారణము తెలియుటలేదు. దేశభక్తులగు నాగేశ్వర, గిరి, ప్రకాశం, పట్టాభి, వెంకటప్పయ్య, రాధాకృష్ణ, రామలింగారెడ్డి, సాంబమూర్తి, గోపాలునివంటి ప్రముఖులు కలిగియు యిట్లుండుట ఆంధ్రుల దౌర్భాగ్యముగాని వేరుకాదు. ఇందుకుగాను రానున్న విజయదశమికి ఆంధ్రసోదర సోదరీమణులంతాకలసి భక్తిపూర్వకముగా దుర్గాపూజగావించి ఆంధ్రరాష్ట్ర సంపాదనకొరకు కంకణముగట్టుకొని విజయయాత్రనెగింపవలెనని కోరుచున్నాము జై! ఆంధ్రరాష్ట్రమునకు జై!!!

ఆంధ్రభూమి సంచికలు సంపుటములుగా కట్టబడియున్నవి.

మొదటి సంవత్సరపు పంద్రెండు సంచికలుగల సంపుటము :	రూ 3—0—0.
రెండవ సంవత్సరపు పంద్రెండు సంచికలుగల సంపుటము :	రూ 3—0—0.
మూడవ సంవత్సరపు పంద్రెండు సంచికలుగల సంపుటము :	రూ 1—8—0.
నాలుగవ సంవత్సరపు పంద్రెండు సంచికలుగల సంపుటము :	రూ 1—8—0.

9–0–0 వెలగల ఈ నాలుగు సంపుటములు ఒకేసారికొను గ్రంథాలయములకు రూ 7–0–0 కు కే ఈయబడును.

ఆఖరుకు అంతా దొరికింది.

రచయిత :

మొదలి వెంకటరామయ్య

౧

అప్పుడే తొలికోడి కూసింది.

'ఏమండర్రోయ్! మీయింట వానకురవా! లేవండర్రా తెల్లారొస్తోంది. కొండామీద పోవాల!' అనే ఒక పెద్ద పొలికేక, మావీధి కుంభకర్ణ సమూహాన్నంతా లేపింది. ఉలిక్కిపడి లేచారందరూనూ. తీరా చూస్తే పేరావధాన్లు. మోకాళ్ళపైకి పంచా, మొలకొక గావంచా, తలగుడ్డగా మరొకగావంచా. ఎడంచేతులో ఆకుచెంబూ, కుడిచేతిలో కర్ర, తాడెత్తున ఉంటాడు. హఠాత్తుగా చూస్తే గుండె పగిలేవిగ్రహం- కర్రపొడుచుకొంటూ నిద్రపోతున్న వాళ్ళనందర్నీ కర్రతోపొడిచి లేపుతున్నాడు. అందరూ నిద్రాభంగానికి ఆయన్ను శత రాల్చిపోస్తూ- పైకి తిడితే ఏమనుకొంటాడోనని- ఒళ్లువిరుస్తూ మంచాల మీద లేచి కూచున్నారు. కొందరు లేచి లఘుశంకకు వెడుతున్నారు.

పేరావధాన్లు ఇంకా తనయాత్ర సాగిస్తూ 'ఒరే కన్నయ్యా లేవరా! నీయింట పీనిగ వెళ్లా! మీ వెంకడేడీ!' అంటూ ముందుకు సాగబోతున్నాడు. కన్నయ్య రుద్రుడై లేచి, 'ఏమిటయ్యా! ఆ అశుభ వాక్కులూ? ఉదయాన్నే! పెద్దవాడివే ఆమాత్రం జ్ఞానం లేదూ?' అని తగులుకున్నాడు. పేరావధాన్లు వెనక్కితిరిగి గొంతు సర్దుకొంటూ, 'పెద్దవాణ్ణి! ఆమాత్రం అనగూడదుట్రా! నీలాంభానికేలే!' అంటూ చల్లగా జారుకున్నాడు. ఆ అక్షింతలు నెత్తినపడగానే ఊరుకోవచ్చునా? మరాడో మంచందగ్గిరికిపోయి, 'ఒరే వెంకా! లేరా! పోతున్నారందరూనూ!' అంటూ గాఢనిద్రలోఉన్న భ్రమరాంబను, కర్రతో, 'టక్కు'న మోచేతి ఎముకమీద ఒక్కదెబ్బ వేశాడు. ఆమె ప్రాణాలు పుచ్చుకుంటూ లేచి. తేరిపారజూచి, 'అబ్బ! ప్రాణంతీస్తివి గదయ్యా!' అంది. పేరావధాన్లు నిర్ఘాంతపోయి, 'అమ్మా! భ్రమరాంబవా? వెంకడను కున్నానులే!' అంటూ అడుగు ముందుకు వేశాడు. 'నీకేం పొయ్యేకాలంవచ్చిందయ్యా! ఆడదో మొగాడో, కనపడలే?' అంటూ ఇంకా ఏవేవో పారాయణంచేస్తోంది. పేరావధాన్లకు కంట్లోమెరిసింది. ఎవర్నీ లేపకుండా దాటిబట్టాడు.

ఎలానయితేనేమి. అగ్రహారీకులంతా చేరారు రాములవారిగుడిదగ్గరికి. ఒకొక్కడు రెండేసిగావంచాలూ, ఒకపంచా, ఒక ఆకుచెంబుతో తయారయ్యారు. ఒక అరగంటసేపు ఒకటేగోల. 'ఒరేయ్! గోవిందం! త్వరగారారోయ్! వెనకబడతావ' నీ, 'నాయనా! నాకొక ఆకుచెంబు తెచ్చావా?' అనీ,

'వినాయకం! మనిద్దరం ముసలాళ్ళం. వాళ్ళతో వేగలేము. వెనక తిన్నగా డేకుదాము' నీ 'ఏమండోయ్! ఇటుచూద్దురూ; రామంగాడు మీతో రావాలని, నాకు చిక్కకుండా పరుగెత్తుకొచ్చాడు' అని ఒకగృహిణి రిపోర్టు చేస్తే ఆరామంగాడిని కేకలువేసి ఇంటికి పంపే గృహస్థాకమూ, నానాగందరగోళంగా ఉంది.

'ఏమర్రోయ్! కాలకృత్యాలు తీర్చుకొని పోదామా?' అని ఉపపాదించాడొకవృద్ధు. 'దారిలో గుండ్లకమ్మ ఉంది రావయ్యా!' అని దాన్ని భగ్నంచేశారు కొంచెం శరీరపటుత్వం గలవాళ్లు. ఆఖరుకు ఈసమూహమంతా— పెద్దలు ముప్పైమందీ, పిల్లలు ఇరవైమందీ-బయలుదేరారు, గంగమ్మజాతర చేసుకొంటూ దారిలో సమూహమంతా కొన్ని భాగాలుగా చీలింది. యాభై సంవత్సరాలకు పైబడ్డ వాళ్ళంతా ఒకజట్టు పాతికేండ్లకూ, నలభై ఏండ్లకూ మధ్యవాళ్లు— పిక్కబలంకలిగి, 'దూకుతామంటే దూకుతాము' నేవాళ్లు—ఒకజట్టు మన కిష్కింధాపుర సంబంధీకు లొకజట్టు. కొంతదూరం పోయేసరికి వీరందరి ముఖానా, తెల్లంగా తెల్లవారింది. మధ్యజట్టు నుండీ. విశ్వనాథం అనేఆయన, ఆఖరు జట్టులోని, పురుషోత్తం అనే అపర ఆంజనేయులతో, 'ఒరే పురుషోత్తం! ఆవెధవ గుండ్లకమ్మ ఒడ్డున చెట్లేమీ అట్టేఉండవు. మీసమూహాన్ని కమ్మించి మాంచి వేప్పుల్లలు విరుచుకొస్తేవా, నీపేరు చెప్పుకొంటూ అందరూ తోముకుంటారు. అన్నాడు. ఆమాట వినీ వినకముందే పురుషోత్తం ఉబ్బిపోయాడు. తననే ఇంతమందిలో పెద్దనుజేసి అడిగినందుకు. నిమిషమాత్రంలో మూడోజట్టులోని శాఖామృగాలు పరిసరాల ఉండే వేపచెట్లు అధిరోహించాయి. మరునిమిషంలో వేప కొమ్మలు 'పెళ, పెళ' విరిగి గుట్టలు గుట్టలుగా పడ్డాయి. పిల్లమూకంతా వానిని దంతధావన యోగ్యంగా చిన్నపుల్లలుగా విరిచింది. ఆ పుల్లలన్నీ ఒక కట్టగట్టి, పురుషోత్త మోచించి మోచించి, శివరాముడి నెత్తిన వేశాడు. నాయకుడి ఆజ్ఞానుసారం శివరాముడు దాన్ని చర్చీ చెడ మొయ్యడం మొదలెట్టాడు.

ఇంతలో భగీరథుడికి గంగలాగా, వీరందరికీ, గుండ్లకమ్మ ప్రత్యక్షమైంది. అందరూ కాలకృత్యాలు తీర్చుకున్నారు- వేపపుల్లల కట్ట సక్రమంగా వినియోగపడ్డది. మూడో జట్టులోని కుర్రకుంకలు కొందరు చద్దెన్నమూ, కొందరు ఉప్పుపిండీ మూటకట్టుకొని తెచ్చుకున్నారు. వాళ్లుకాస్త నోళ్లు సరిజేసుకొని, మంచిమాట చేసుకొందామని మూటలువిప్పేసరికి, ఈవాసన ఎలాతగిలిందోకాని, రెండో జట్టువారికి తగిలింది. అంతటితో, వారిని అదివరకూ లేని జఠరాగ్ని బాధించడం మొదలెట్టింది. వారుగూడా కుర్రసమూహం దగ్గరకు తయారయి, వారిని బెదిరించి ఆపాథేయాన్ని కాజేద్దామని ప్రయత్నించారు. కాని ఆకుర్రాళ్లు మరీ గడుసువారవడంచేత, వీరి ఆటలేమీ సాగలేదు. కొంతకుస్తీ అయిన తర్వాత రెండు జట్లూ రాజీకొచ్చాయి. చద్దెన్నమంతా ఒక రాశిగా పోశారు. ఉప్పుపిండంతా ఒకరాశిగా పోశారు. అన్నంతినేవాళ్ళనూ, పిండీ తినేవాళ్ళనూ వేరుచేశారు. సమభాగాలు చేసి, తలాః పిడికెడు ప్రాణాహుతు వేసుకొన్నారు. కొందరు మళ్ళీ ఆకలవుతుందేమోనని, తమ భాగాన్ని 'ద్వేధావిభజ్య' అని, ఒకభాగం ఆత్మకు సమర్పించి, రెండోభాగం మూట కట్టుకున్నారు. మొదటిజట్టులోని శ్రోత్రియులు మాత్రం ఈ పాథేయాన్ని స్వీకరించలేదు.

పొద్దుపొడిచి కొంచెమెక్కింది. ఇంకా పన్నెండుమైళ్లుంది గమ్యస్థానం. గావంచాలు నెత్తికి చుట్టుకోని, దారిలో దాహమవుతుందో ఏంఖర్మమోనని, తలాచెంబెడు మంచి నీళ్లు చేతబట్టుకోని, అదేపోక పోతున్నారు తిరిగి చూడకుండా. తీరా పెద్దఅగ్రహారం పొయ్యేసరికి, మొదటిజట్టులోని వృద్ధజంబుకాలూ, మూడోజట్టులోని కేవలం పిల్లకోతులూ, తట్టగిలపడ్డాయి. వారంతా 'ఇక తామక్కడనుండీ కదలలేమనీ, సాయంత్రం, ఆసమయానికి అందుకోంటామనీ' చెప్పి, ఆపూట అక్కడే మకాంవేశారు. మిగిలిన రెండోజట్టూ, మూడోజట్టులోని కొందరు హేమాహేమీలూ, బయలుదేరారు, 'భోజనసమయానికి అందుకోలేక పోతామా?' అనే ధీమాతో. పైనా కిందాకూడా కాలుతోంది. అయినా వారు దీక్షతో యాత్రసాగిస్తున్నారు. ఒళ్ళంతా చెమటలు పోశాయి. రొజుకుంటూ, ఒంటిగంట అయేసరికల్లా బ్రహ్మదేవపురం చేరుకున్నారు.

౨

వీథులన్నీ కిటకిటలాడి పోతున్నాయి బ్రహ్మదేవపురంలో. ఏయింటిముందు చూచినా బోరువల్లాగా బ్రాహ్మలు కూచోనున్నారు. పెద్దలందరూ ముందుగానే వచ్చి, దొరికినమట్టుకూ మంచాలన్నీ స్వాధీనంచేసుకోని, పండుకోనున్నారు. ఏయింటిముందు చూచినావారే! ఇంటివారి సంగతి దేవుడికెరుక. కుర్రకారుకు మంచాలు దొరకక, చాపలన్నీ స్వాధీనంచేసుకోని పడుకున్నారు మరెవరైనా సర్దుకోంటారేమోనని. ఈసమూహంలో అక్కడక్కడ చతుర్ముఖ, షణ్ముఖపారాయణాలు జరుగుతూన్నాయి. కొన్నిచోట్ల బాతాఖానీలు జరుగుతున్నాయి. కొందరు- చెంబులు తెచ్చుకోని వారు- తదర్థమై ఊరంతా గాలిస్తున్నారు. మీరుమళ్ళీ పాత్రలను భద్రంగా స్వంతదారులకు చేరుస్తారో లేదో అనే సందేహంతో, ఊరిపెద్దలు, 'ఇప్పుడే, మీవారే, ఆరు చెంబులు పట్టకెళ్ళారండీ!' అనీ, 'మాయింట్లో ఉండేదే ఒకచెంబు నాయనా! మా అమ్మాయి ఇప్పుడే దొడ్డికి పట్టికెళ్ళింది!' అనీ, 'మాచెంబులకన్నిటికీ చిల్లులేనండీ! పాపం మీరు వాటితో నీళ్లు తాగలేరు!' అనీ, 'మా చెంబులన్నీ మకిలిపట్టి ఉన్నాయి. మేమే వానిని ఉపయోగించడంలేదు' అనీ, 'చెంబుకేం! ఇస్తాముగాని, అది మారిపోతే, ఒప్పుకోము. కాబట్టి ఈబాధంతా మీకెందుకు' అనీ, ఆ వచ్చినవాళ్ళను సాగనంపుతున్నారు. కొందరు బలిచక్రవర్తులు మాత్రం 'తుభ్యమహం సంప్రదతేనమః' అనుకోంటూ— నువ్వులువినాగా— ఇచ్చేస్తున్నారు పాత్రలను.

ఈలోపల కొందరు గృహిణులు, మూతులమీద చేతులువేసుకోని, 'ఏమయ్యోయ్! బ్రాహ్మలూ! ఆరుగురు కూర్చున్నారే! ఆ మంచం ఉండాలనా? విరగాలనా? లేవండీ?' అనగానే ఒక గడుసువాడు, 'ఇంతమంది నియింటిముందు కూర్చున్నందుకే సంతోషించవమ్మా! అదీ గాక మేమేం ఊరికా కూచున్నామా? పొద్దుపోక పేకాటవేసుకున్నామని తెలియడంలేదూ? నులకల్లో కూచుంటే మంచం విరుగుతుందనే పట్టెలమీద కూచున్నాము. అసలీ మంచం మీదని గుర్తేమిటి? 'అంటూ పేకాట ధోరణిలో పడ్డాడు. ఈజవాబువల్ల ఆ గృహిణికి ఒళ్లుమండి,' ఉండండి! మా ఆయన్ను పిలుస్తాను అంటూ చరచరా లోపలికెళ్ళింది.

మనమూడు జట్లల్లో మొదటిజట్టు తప్ప మిగిలిన రెండుజట్లూ కూడబలుక్కొని, విశ్వ

నాథం యాజమాన్యక్రింద, తలా ఒకఅణా చందా వేసుకొని, కొంతనిధి పోగుచేశారు. ఉదయం పాథేయం చాల్లేదెవ్వరికిని. చందా నిధితో బియ్యంవగైరా సామాన్లుకొన్నారు. సరుకులు కొనేలోపల, కొందరు ఒక అవ్వగారికి టోపీవేసి, వాళ్ళింట్లో వంటచేసుకోవడానికి ఒప్పించి, ఆసామానంతా పట్టించారక్కడికి. ఇక వంటచేసేదగ్గర వచ్చింది తగాదా! ఎవరూ ఆపనికి పూనుకోలేదు. 'అందరూ ఆ కలివల్ల బాధపడుతున్నారనీ, వంటజేయడానికి తగిన స్థితిలో లేరనీ, 'మహాజరు పెట్టుకోగా, అవ్వగారు కటాక్షించి వంటచేయడానికి ఒప్పుకుంది. అదేసందని, ప్రతీవాడూ తలాఒక పడక తయారుజేసుకొని, బైటాయించారు. ఆ అవ్వ చచ్చి చెడి వంటపూర్తి జేసి, ఒక్కపాలి కేకబెట్టింది. ఆదెబ్బతో అన్నాతురులందరికీ మెళుకువచ్చింది—అసలువాళ్లు నిద్రపోతూంటేగా. తాము వెళ్ళగానే, క్రొత్తగ్రహాలు మంచాలను ఆవేశిస్తాయనే ఉద్దేశంతో, అందరూ కూడబలుక్కొని, ఇరవై మంచాలుతీసి, ఆపక్కన శెట్టిగారి ఎద్దుల కట్టేసే ఇల్లుంటే దాంట్లో పడేసి, అవ్వగారింటి తాళంబిగించారు దానికి అందరూ భోజనానికి తయారయ్యారు.

'మామంచం పోయిందంటే, మామంచం పోయిందని' గోలబయలుదేరింది. ఈగోలవిని విశ్వనాథం 'ఒకేయ్! ఏమైనాసరే! రేపు ఉదయంవరకూ మంచాలు కనబడగూడదు' అని ఉత్తరువుచేశాడు.

తలా ఇంత తిష్ట వేసుకొని లేచారు. నలుగురు పెరటిదోవను గోడదూకి ఇంట్లో ప్రవేశించి, మంచాలన్నీ బయటికి ఉద్ధరించారు—మామూలుగా తాళంతీసి లోపలికి వెడితే అందరూ చూస్తారనే భయంతో. ఆమంచాలన్నీ అవ్వగారి సావిట్లో వేసుకొని, 'ఎవరి మట్టుకు వారు గురకలు ప్రారంభించారు, భోజనాలకు పిలుపు వచ్చేదాకా నిద్ర పట్టిస్తామని.

మొదటిబట్టులోని శ్రోత్రియులకు ఆరోజు, అరుణోదయంమొదలు ఇంతవరకూ అన్నప్రాశనలేనుగదూ? వారి ప్రాణాలు అంతరిక్షమార్గాన ఎగిరిపోతున్నాయి. కన్నయ్య 'అర మోడ్పుకనుదోయితో' ఉండీ, హఠాత్తుగా లేచి, 'వెంకా! వంటఎక్కడరా? చెయ్యడం!' అని పృచ్ఛించాడు. వెంకయ్య తలగీరుకుంటూ, 'కందులవారి చావిట్లోనట' అని వినీ వినపడనట్లు సణిగాడు. 'అయితే ఎంతవరకూ వచ్చిందో కనుక్కోరారా! మూడుఝాములు తిరిగింది. స్నానమన్నా ఏడిపించుకొంటాను' అని విసుక్కున్నాడు, వెంకయ్య అవ్వశ్రీకం తననెత్తినే పడినందుకు అఘోరిస్తూ, నెత్తిన గుడ్డ వేసుకొని, ఆమొట్రటి ఎండలో బయులుదేరి, వేంచేశారు వంటశాలకు. అక్కడ సంభాషణ :—

'నాగభూషణం! ఎన్ని గుండిగలు వార్చావు?'

'మూడు వార్చానండీ! ఇదుగో వంకాయ కూర ఉడుకుతోంది. పప్పు పూర్తయింది. ధప్పళం ఒక్కటే తరవాయి.'

'షుమారు మూడువందలమంది ఒచ్చారు. మూడు గుండిగలేం చాల్తాయి నీమొఖం! ఆఖరుకు ఏడెనిమిదైనా వార్చకపోతే ఎలా?'

'బాబోయ్! ఏడెనిమిదే? నావల్లగాదండీ! మీరిచ్చే రెండురూపాయల భాగ్యానికి నేనింతవంట చెయ్యలేనుబాబూ! ఆఖరుబేరం నాలుగురూపాయలైనా ఇస్తే చేస్తాను. లేక

పోతే, ఈపళంగా, వంట వదిలేసి వెళ్ళి పోతాను.'

'అబ్బో! నాలుగే! పోతేపో! బెదిరిస్తావా ఏమిటి? ఇంకెవరూ లేరనుకున్నావా?'

'సరేబాబూ! మీకునమస్కారం!' అని వార్చేవార్చే గుండిగ వదిలేసి, గావంచా పైనేసుకొని పోతూ, 'నాకిస్తానన్న రెండు రూపాయలూ, ఇవ్వమ'ని పేచీపెట్టాడు.

అంతట శెట్టిగారు దయచేసి, 'పోవయ్యో! మహా; నీవొంటోళ్లు లచ్చమంది. వంటంతా చేస్తే అనుకున్నప్రకారం ఇస్తాను. లేకుంటే దమ్మిడీ ఇయ్యను.' అని సవాలుచేశారు.

ఈదృశ్యం చూచేసరికి, 'వంట ఎంతవరకయిందో చూచివస్తామని' వచ్చిన బ్రాహ్మలకందరికీ గుండెపగిలింది. ఇక ఈరోజు భోజనం సున్న అని నిశ్చయించుకున్నారు. తాము కొద్దిగా కలగజేసుకోకుంటే పిండాకూడు పడదనుకొని, గొంతులు సర్దుకుంటూ, రంగంలోకి దిగారు. ఒక పావుగంట, కుస్తీఅయింతర్వాత, శెట్టిగారూ, నాగభూషణంగారూ రాజీకొచ్చారు, మూడురూపాయలకు వంటంతా పూర్తి జేసే షరతుమీద. ఆ అపరపాకశాసనుడైన నాగభూషణం మళ్ళీ గరిట చేతికి తీసుకున్నాడు.

* * *

మూడుఝాములు తిరిగింది. అప్పుడు భోజనానికి పిలుపొచ్చింది. గురకల మహాశయులంతా అప్పుడే కడుపునిండినట్టు సంతోషిస్తూ, చెంబులుతీసుకొని స్నానాలకు తయారయ్యారు. మన రెండోజట్టువారు మంచాలను మళ్లీ ఖైదులోబెట్టి, రెండోసారి నాపాటుకు—ఉదయంనుంచీ లంఖణం చెడగొట్టుకొని వాండ్లతోసహా—తయారై బయలుదేరారు.

స్నానాలఘట్టం ఒకదిగుడుబావి. కొందరు పరాక్రమవంతులు, యీతలో తమనైపుణ్యాన్ని ప్రదర్శిస్తున్నారు. కొందరు యోగవిద్యాకుశలులు, నడిబావిలో ఆసనాలువేస్తున్నారు. కొందరు చెంబులకు మెరుగుపెడుతున్నారు. కొందరు పెద్దపన్నావాళ్లు, నీళ్లల్లో దిగితే మరిబయటికి ఈడ్చేవాళ్లుదొరకరని, నీళ్లఅంచున ఒక శిలాఫలకంమీద తమస్థూలశరీరాన్ని ప్రతిష్ఠించి, చెంబుతో తమకుతామే అభిషేకించుకొంటున్నారు. కొందరు స్నానాలుపూర్తిజేసి ఒడ్డున బట్టలుఆరవేసుకొంటున్నారు. కొందరు, గాలికి బట్టలనుపట్టుకుంటే, అవి ఆరి చేతుల్లోనించి ఎగిరిపోగా వానిని, వెతుక్కుంటున్నారు. కొందరు అతిమడివల్ల ఆఖరుకు మైలబడుతున్నారు. కొందరు స్నానంజేయనివాళ్లు, మడివాళ్లను అపవిత్రంజేసి, వాళ్లవల్ల మంగళహారతులు పొందుతూ, తమ అదృష్టానికి తమనే అభినందించుకొంటున్నారు. కొందరు, జపంజేసుకోవడానికి కిందకూచుంటే తడిబట్టకు మట్టిఅంటుతుందనే ఉద్దేశంతో క్రిందపరుచుకొని కూచోడానికి, పరిసరంలో ఉండేమర్రిచెట్టున ఆకులుకోస్తూ, ఆపాలన్నీ వంటినిండాపడి అసహ్యంగా ఉంటే పునః స్నానానికి ఉపక్రమిస్తున్నారు. కొందరు జపంయావత్తూ పూర్తిఅయినతర్వాత, భోజనశాలకు వెడుతూ, త్రోవలో దేనిమీదనో కాలువేసి, తమ దురదృష్టాన్ని నిందించుకొంటూ, మళ్లీ గంగాసంయోగానికి దయచేస్తున్నారు. ఇలా ఆదృశ్యమంతా ఒకసినిమాలాగఉంది. అచ్చటిధ్వని, కృష్ణవంతెనమీద, ఎక్స్‌ప్రెస్ పోతూన్నట్టుగాఉంది.

వారివారిఇబ్బందులన్నీ తీర్చుకొని.అందరూ విస్తళ్లముందు హాజరయ్యారు. భోజనసమ

యంలో ఒకాయన 'విస్తట్లో పిండివంట నైరు హాజరయిందే!' అనగానే, ప్రక్కవారు 'మీరు ఇక్ష్వాకులకాలంలో ఉండవలసినరువా! ఇది శెట్టిగారిసంతర్పణ అని తెలియదుటయ్యా?' అని జవాబు.

'ఏమండోయ్! పప్పుగావాలి'

'ఏం నాకు నాలుగు చేతులున్నాయటయ్యా? ఇక్కడ వడ్డిస్తూండడం కనపడలా?' 'అవునులే! అవసరమున్నప్పుడె వెయ్యకపోతే తర్వాత నీపప్పెవడికిగావాలి! పులుసుఎవడికిగావాలి! అసిస్టెంటును పెట్టుకోకపోయావా? అంతచేలిగాని వాడివి?' 'మాటలు మిగుల్తున్నాయిజాగర్త' 'ఏంజేస్తావేం? నీతాతసొమ్మేమైనా పెడుతున్నావా?' అంటూండగానే ఇద్దరికీ చేతులుచేతులూకలిశాయి. నలుగురూ బ్రతిమాలుకోని విడిపించారు. 'సందట్లో సడేమి' అని, ఈసమయంలోనే, పప్పుఅడుగు బట్టిందనేవార్త అతిథులకందరికీ కర్ణాకర్ణి తెలిసింది.

'ఇందాక పప్పుపెయ్యంది ఇందుకేనా ఏమిటయ్యా? ఆమాట ఇందాకనే వడ్డిస్తేనీకు దేహశుద్ధి తప్పేదిగదా! ఇప్పుడు వెయ్యి ఏం వేస్తావో నీపిండాకూడు!' అని ఇందాకటి పేచీకోరు సవాలు.

తన్నులుతిన్న వడ్డనబ్రాహ్మడు, కండ్లెర్రజేస్తూ, కోపమూశోకమూ దిగమింగుకోవడంలోనే తన అసమర్థతను వెల్లడిస్తూ వంటపందిట్లోకి నిష్క్రమించాడు.

3

ఇంతకూ అసలు విషయమే మరిచిపోయాను. యీబృందమంతా ఎందుకుదిగుమతీ అయిందయ్యా బ్రహ్మదేవపురానికీ అంటే, ఆ వూళ్ళో 'వరహాలు' శెట్టిగారి కనిష్టభ్రాతగారు, అంతకుపూర్వమే కళత్రవియోగంవల్ల నిస్సంతుగలవారై, తన్నివారణార్థమై రంభాసంభోగానికి వెళ్ళి అప్పటికి పన్నెండురోజులట! ఆతరుణాన్ని పురస్కరించుకోని, వరహాలు శెట్టిగారు బ్రాహ్మణులకు 'యావచ్ఛక్తి షోడశోపచార పూజాంకరిష్యే' అంటారనే వార్త ఆచుట్టుపట్ల పదామడవరకు ఒక నారదులవారు తమపర్యటనంలో ఊదొచ్చారట. ఆరోజుమొదలు, కాలిపాటుగలవారందరూ ప్రయాణసన్నాహం చేశారట. ఇది పూర్వ విషయం.

సాయంత్రందాకా అందరూ ఒక్క నిద్రతో భుక్తాయాసాన్ని తరిమేశారు. మధ్యరకం వాళ్లు సాయంత్రం పికారు కెళ్లొచ్చారు. పెద్దలు సంధ్యావందన విధులు తీర్చుకున్నారు. ఊరిసావిట్లో సభజేసి కులాసాగా కబుర్లు చెప్పుకొంటున్నారు. కామయ్యగారు పిచ్చయ్యగారితో 'వరే పిచ్చిగా! కామధేనువు ఏమాత్రం పిండుతుందంటావు?'

'ఏమాత్రంగూడానా! గొర్రె 'బే, బే' అని రెండుమార్లు నేసరికే బ్రహ్మరంధ్రం అదురుతుంది.'

'ఇంతేనాభాగ్యం! ఏమో మహాకిరీటాలు పెడతాడని రెండామడ డేకితిమే?'

'అంతగాకమరి! మనకు 'నక్షత్రం' తప్ప పైని చిల్లిగవ్వగూడా ముట్టదు.'

'పోనీ 'శ్వేతార్థం' అనదూ?'

'అయ్యో! అంత అదృష్టమైతే ఇంకేమి! ఇందాక వంటపందిట్లో శెట్టిగారికీ వంటాయనకూ పోటాపోటీలు చూడలేదూ? అంతే ఇదిగూడా!'

ఈ సంభాషణ ముగియకముందే సమను జారీఅయింది. 'ప్రతిఊరినించీ, వచ్చినటువంటి బ్రాహ్మలపేర్లన్నీ పట్టీలువ్రాసి (ఏఊరివాళ్లు వాళ్ళపట్టీ) ఇవ్వవలసిందని శెట్టిగారిహుకుం'

అని. అందరికీ చురుకుదనంపుట్టిందప్పుడు. ఆ పళంగా నిద్రపోయేవారిని కూడా బలవంతాన లేపి— ప్రమాదంవల్ల పేరు పట్టీలోపడదేమోనని— ఊరికొక పట్టీ అతి జాగ్రత్తగా తయారుచేశారు. ఈపట్టీలన్నీ శెట్టిగారికి రవాణాఅయినాయి. ఇవన్నీ చూచేసరికి వారిగుండె ఝల్లుమంది. మొత్తం గ్రహాలు నాలుగు వందలపై చిలుకున్నాయి. అంతట శెట్టిగారు సకుటుంబ సపరివార సమేతంగా, తమయింటి నాలుగుగోడలమధ్యా ఒకచిన్న సభ జేశారు. ఈసభలో శెట్టిగారి పట్టమహిషి. 'పెద్దలకు బేడా కుర్రాళ్ళకు అణాఇవ్వాల'ని ప్రతిపాదించింది. దాన్ని తత్పుత్రుడు బలపరిచాడు. ఇంతలో సభాధ్యక్షులూ, 'పాయకపాకశాసనికి భారతఘోరరణంబునందు, నారాయణునట్లు'గా వరహాలుగారికి చేయూతగాఉండే, వీరన్న శ్రేష్ఠిగారు శెట్టిగారి కళత్రాన్ని, శెట్టిగారి ప్రతిబింబాన్ని— 'ఆత్మావై పుత్రనామాసి' గదండీమరీ— మందలిస్తూ, పెద్దలకు నత్త్రిం, పిల్లలకు తదర్థంఇచ్చి, తెల్లారకుండానే, వీరికందరికీని, 'ఆసీమాంతం' చెప్పాలనీ, మళ్ళీ తెల్లారి వీరుంటే పునః భోజనానికి తయారవుతారనీ, ఉపపాదించారు. ఈఉపపాదన ఏకగ్రీవంగా ఆమోదింపబడింది.

* * *

శెట్టిగారు, 'ఆశీర్వచనానికి బ్రాహ్మలసందర్శీ రమ్మని ప్రార్థిస్తున్నార'ని కబురొచ్చింది చాలామంది పన్నాలు వల్లెవేసినవాళ్లు, తమకేమైనా అగ్రతాంబూలం ముట్టుతుందనే ఉద్దేశంతో ముందుగానే వెళ్లారు. కొందరు సమయానికి వెడదామని మానేశారు. శెట్టిగారి గుమ్మంముందు పందిట్లో అందరూ పీఠం వేశారు. శెట్టిగారు వచ్చి కూర్చున్నారు సభకు నమస్కారంచేసి. 'ఇక ఉపక్రమించండోయ్!' అన్నది ఒక అశరీరవాణి. ఆఉత్తరువుతో కప్పలు 'బెక, బెక' లాడాయి.

ఆశీర్వచనాలు పూర్తయినాయని, అచ్చటికి రానివారు పసికట్టి సమయాని కంటుకున్నారు. సంభావనల ప్రసంగంవచ్చింది. శెట్టిగారు ఉండూరివారైన బ్రహ్మయ్యగారిని సలహాఅడిగారు రహస్యంగా. బ్రహ్మయ్యగారు,' తమ ఊరివాళ్లు చాలారోజులనుండీ, శెట్టిగారిని కనిపెట్టుకొని ఉన్నారనీ, ఉండూరిమీద శెట్టిగారి అభిమానముండాలనీ' తనగోడవేదో వెళ్ళబోసుకొని, 'ఉండూరివారికి శ్వేతమిచ్చి, మిగిలినవారికి శెట్టిగారి ఇష్టానుసారం ఇవ్వమని సలహాఇచ్చారు. ఇతరులు దీన్ని కనుక్కుంటే ఎలాగనే సందేహంవచ్చింది. బ్రహ్మయ్యగారు యీవిషయాన్ని గోప్యంగా ఉంచుతామని వాగ్దానంచేసిన మీదట శెట్టిగారు సమ్మతించి, తమ ఊరివాళ్ళకు ఇరవై అరుమందికీ, ఇరవై ఆరు రూపాయలు బ్రహ్మయ్యగారి చేతులో బెట్టారు.

బ్రహ్మయ్యగారూ శెట్టిగారూ లోపలికి వెళ్ళి మథించుకోవడం విశ్వనాథం కనిపెట్టి, అవ్వగారింట్లోంచి శెట్టిగారి పెరటి గోడదగ్గరకొచ్చి పాముచెవులతో అంతావిని, సంగతి సందర్భాలన్నీ అవగాహనచేసుకొని, మరి ముగ్గురిని సాక్ష్యానికై పిలుచుకొనివచ్చి, వారిచేతగూడా వినిపించి మరీపోయాడు. ఈవిషయం ఘడియలో బ్రాహ్మణసమూహానికంతా ఎగబాకింది. ఎవడిమట్టుకు వాడు పైకిచెప్పకుండా సమయంవస్తే నోరుచేసుకొందామని కాచుకొనున్నారు.

తదనంతరం బ్రహ్మయ్యగారు శెట్టిగారిసమేతూ సభలోకివచ్చి, ఖణాయించి నిలబడి 'జలదస్వన గంభీరత నెలుగొప్పగ దంతదీప్తు లెసగ......అలరు చెవుల సభలజనంబులు

విన' ఈవిధంగా ఉపన్యాసం ప్రారంభించారు. 'అయ్యా! శెట్టిగారు, తమ్ముడి దుర్మరణం చేత తపిస్తున్నారు. వారికుటుంబం పారంపర్యంగా ఉదారతకు ప్రసిద్ధికెక్కింది. వారుగూడా ఆకీర్తిని పోగొట్టుకోకుండా, తమ యావచ్ఛక్తిని వినియోగించి, ఇక్కడికి వచ్చిన బ్రాహ్మణులకు అర్ఘ్యసన్మానంచేస్తారని నమ్ముతున్నాను. అయితే...' అని ఇంకేమో మాట్లాడుతున్నారు. ఆధోరణి సాగలేదు. గుంపులోనించి కొందరు 'ఇకచాలు ఊరుకోండి, చాలాశ్రమతీసుకున్నారు.' అనీ, 'తమరికి గుప్తదానం ఏమాత్రం!' అనీ, 'చేతికి తడి బాగా తగిలిందా?' అనీ, 'మీసంగతి మీరు చూచుకోండి ఇతరులదెందుక'నీ, 'ఈపురుషుడటోయ్! తగుదునని ఏకో మాట్లాడుతున్నాడు' అనీ ఆక్షేపణా పరంపరలు తీవ్రంగా తగిలాయి. ఆయన ఇక మాట్లాడలేక తనవిషయం బయటపడిందని, తోకముడుచుకున్నాడు.

రంగంచెడేటట్టుందని, శెట్టిగారే ఆవిషయాన్ని అందుకోని, 'అయ్యా! శాంతించండి! ఇప్పటి సందర్భాన్ని మాట్లాడుతున్నాను. మీకు సంభావన పూర్తిగా ఇవ్వడానికి నాదగ్గర శక్తిలేదు. కాబట్టీ పెద్దలకు అర్ధా, కుర్రాళ్ళకు పావలా ఇవ్వదలచుకున్నాను.' అని ముగించాడు. శెటి విరమించీ విరమించకముందే, 'అయ్యో! మీకు శక్తి లేకపోతే, ఉండూరివారికి ఇరవై ఆరు రూపాయలెలా ఇవ్వగలిగారు?' అని ఒక జబ్బసత్తువగల పొడుగాటాయన వాక్రుచ్చాడు. 'మాకూ ఆప్రకారమిస్తేగాని ఒప్పుకోము' అని మరొకభేతాళుడు కోపంలో. 'ఒకరికిరొట్టా? మరొకరికి తుంపా ఇస్తారా?' అని వేరొకరుద్రయ్య. ఈఅధిక్షేపణలతో శెట్టిగారి పోరు పడింది. తమ రహస్యం అప్పుడే ఇంతమంది కెలా తెలిసిందా? అని శెటిగారూ బ్రహ్మయ్యగారూ ఆశ్చర్యపడ్డారు.

అంతట వీరన్నశ్రేష్ఠిగారు రంగంమీద ప్రత్యక్షమై—చాలామథన అయినపిమ్మట—'పెద్దలకు ముప్పావలా, కుర్రాళ్ళకు అర్ధణాలు, ఇస్తామని నిశ్చయించుకున్నారు శెటిగారు. అంతకుపైన దమ్మిడీఇవ్వరట' అని చాటించారు. అందుమీద, 'ఈశెటిగాడెవరోయ్!' అని ఒకరూ, 'శెట్టి నీకుగూడా ఏమైనా ముట్టజెప్పాడా?' అని ఇంకొకరు, 'నీకెందుకయ్యా ఈబాధ' అని మరొకరు, 'నీకువారు వకాల్తిచ్చారా? ఏమిటి?' అని నాలుగోఆయనా, అన్నమీదట వీరన్నగారు నిష్క్రమించారు.

శెటిగారి పుత్రరత్నం 'సంస్కృతమాత్రశ్య' 'అయ్యా! మాచిన్నాయన చచ్చి నిండా దుఃఖంలో ఉంటాము. మీరు బాదపెట్టవద్దు' అంటూ ఏకరువుపెడుతున్నాడు. ఇంతలో వకనాగయ్య అందుకోని, 'ఏంధర్మపన్నాలయ్యా? దుఃఖమట వీడిపిండాకూడు. చిన్నాయన నిస్సంతుగాచస్తే ఆ ఆస్తినీకు సంక్రమించింది. అందుకు ఏడవడమెందుకు? ఆయన బతికుండి పంచుకుంటే ఏడవ్వాలిగాని. చాలు, ఈ పాటికిదయచెయ్యి!' అన్నాడు. చిన్నశెట్టి కలగ దెలుపుకోని, అక్కడినించీ దూసుకున్నాడు.

శెట్టిపట్టమహిషి, ద్వారబంధనం ఆనుకోని నిలబడి, చేతులూ, మెడా లయకుదిరేటట్టు తిప్పుతూ, 'ఏంబామ్మలయ్యా! ఇచ్చింది తీసుకోవాలగాని' అని అంటూంది. నమూహామధ్యంనించీ, 'ఊరుకోఅమ్మా! అంతగా చేతులూ మెడాతిప్పి తేనరాలుపట్టుకుంటాయి. ఆడవాళ్లకెందుకీగొడవ. గరిటపనిఒచ్చినప్పుడు తమర్ని ఆహ్వానిస్తాము. అంతవరకూ ఘోషాలోఉండుతల్లీ!' అని వకశబ్దం. ఆ

మెకు మరినోటమాట లేదు.

ఇంక తెరంకుదరదనీ, రేపుఉంటేగాని లాభం లేదనీ, తేల్చుకోని, బ్రాహ్మణులందరూ అప్పటికేసగం రాత్రిఅయినందున, పడకలు వేశారు. గ్రామచావిట్లో కొందరూ, ఆంజనేయుల దేవళంలో కొందరూ, ప్రతిగృహస్థు ఇంటిముందూ, అఖరుకు ఊరిబయట చింతతోపులో కొందరూ, ఎవరికిదొరికిన మంచాలు వాళ్లూ, ఎవరికిదొరికిన చాపలు వాళ్లూ వేసుకోని, ఆనిశాశేషాన్ని గడిపి, ఉదయం ఎక్కడి మంచాలక్కడా, ఎక్కడిచాప లక్కడా ఒదిలేశారు. కొందరు దూరం ఊళ్ళకు వెళ్ళవలసినవారు ఆరాత్రే ఆ ముప్పావులా చేతులో వేసుకోని, ఆఊరికొక సలాంచేశారు.

మన మూడుజట్లవారూ మాత్రం మర్నాటిదాకా ఉన్నారు. మిగిలినవారు 'చచ్చినవాడి పెండ్లికి వచ్చిందేలాభం' అని దొరికిన మట్టుకు జమచూచుకోని, మర్నాడు కంటికి కనపడకుండా దాడుతీశారు.

౪

మర్నాడు తొమ్మిదిగంటలవరకూ మన మూడుజట్లవారూ ఒక హార్మోనియం, ఒక మద్దెలా, తాళాలూ, ఎక్కడనో సంపాదించి భజనచేస్తూ శెట్టిగారు చేసిన అన్యాయమునకు ఆరోజున భోజనవిషయమై వారిని అనుగుట యిష్టములేక ముష్టెత్తుకుంటే భత్యాలు దొరక్కపోతాయా అనే ఉద్దేశంతో బయలుదేరి ప్రతీవీధి తిరిగారు. ప్రతివారూ, భజన తమఇంటిముందుకు రాకముందే, తవ్వెడుబియ్యం దానికితగినఉప్పూ, మిరపకాయా, చింతపండూ, సిద్ధంగాఉంచుకోని, ఆ భజనపరులు రాగానే, జోలెలో బియ్యంపోసి ఆబుట్టల్లో వ్యంజనసామగ్రి వేస్తున్నారు.

పదకొండుగంటలదాకా యీభజనసాగింది ఒచ్చినసరుకంతా అవ్వగారింటికి చేర్చారు. అవ్వ మడిగట్టుకోని వంట ప్రారంభించింది. కొందరు మడిగట్టుకోని నీళ్లుతెస్తున్నారు. కొందరు కూరలు తరిగి ఇస్తున్నారు. పెద్దలందరూ స్నానాలుజేసి, అపరరుద్రులలాగా ఒంటినిండా విభూతిరేఖలు ధరించి బిళ్ళగోచీలు పెట్టి, ఝారీచెంబులు చేతబట్టుకోని, సావకాశంగా శెట్టిగారింటిముందుండే వేపచెట్టుకింద సమావేశమయినారు. ఒకాయన బంకమట్టితో శివలింగాన్ని తయారుజేశాడు.

వేపచెట్టుకింద పీటవేసి, దానిమీద పళ్లెం పెట్టి, దాంట్లో శివలింగాన్ని ప్రతిష్ఠించారు. ఇంతలో బుట్టనిండా మారేడుపత్రీ, పూలూ తెచ్చాడొక మర్కటయ్య. బ్రాహ్మలందరూ ఏకకంఠంతో పనసలు వల్లెవేస్తూండగా పేరావధాన్లు ఉచ్చైస్స్వరంతో 'ఓం,ఓం' అని ఓంకారాన్ని నాదిస్తూ, పత్రి, పూలతో శివపూజ చేస్తున్నాడు. ఊరిజనమంతా తీర్థంలోలాగా పోర్లబడి, నోళ్లుతెరుచుకోని చూస్తున్నారు.

ఈ అట్టహాసమంతా చూచేసరికి వరహాలుశెట్టికి గుండెపగిలింది, వీండ్లంతా ఏంజేసిపోతారోనని. అంతట వీరన్నశ్రేష్ఠిగారితోటీ తన ఆప్తులతోటీ ఆలోచించాడు. వీరన్న మరీ భయస్తుడవడంవల్ల, పూజ ముగియకముందే వాళ్ళను కాళ్లుపట్టుకోని, వారికి గూడా ఉండూరివారితోపాటు ఇచ్చి పంపమని సలహాఇచ్చాడు.

శెట్టిగారికి కాలికిందిమట్టి ఎగిరిపోతూండగా, ఆపూజచేసే చోటికి పరుగెత్తి, అంజలి ఘటించి, కండ్లనీళ్ళ పర్యంతమై 'అయ్యా! పెద్దలకు రూపాయి, పిల్లలకు అర్థ, పూజ

చాలించండి స్వామీ.' అని అరిచాడు. పేరావధాన్లు 'ఓం' చాలించి, 'అయితే ఈపూటకు, రాత్రికి భత్యఖర్చు ఎవరిస్తారనుకున్నావు?' అని ఖంగున మోగించాడు.

శెట్టిగారు పనిజరుగుతుందని సంతోషిస్తూ 'భత్యానికి తలాపావులా, బేడా ఇస్తానుస్వామీ!' అని మరొక కేకేశాడు. 'తప్పవుగదా?' అని మరొకఆయన. 'ఆశివలింగంతోడండీ.' అన్నాడు శెట్టి. ఆమాట చెవినవేసుకోని, అగ్నిహోత్రావధాన్లగారు, పేరావధాన్లగారితో. 'పేరావధాన్లూ! లింగాన్ని విసర్జించూ! శెట్టిగారు రాజీకొచ్చారు పెద్దలకు రూపాయి పావలా, పిల్లలకు పదణాలూ ఇస్తారట!' అని తెనిగించారు.

లింగానికి విసర్జనఅయింది. లింగాన్ని పత్రితో సహా నలుగురూపట్టి, దగ్గరఉన్న దిగుడు బావిలో కలిపొచ్చారు. మళ్ళీ శెట్టి మాట తప్పుతాడేమోనని, సంభావన్లు అప్పుడే ఇవ్వమని పట్టుపట్టారు. శెట్టిగారు ఒప్పుకోని, రూపాయలసంచీతో పందిట్లో కొచ్చారు. పెద్దలందరూ వారిచుట్టూ చేరారు.

పిల్లలకు మొదట ఇచ్చేసి పెద్దలకిస్తామన్నారు. అంతట పిల్లలను పిలిచారు. ఒక కుర్రాడు. 'శెట్టీ! నాకిప్పుడిరవై యేళ్లు. మొన్ననే పుట్టినరోజు పండగకూడా జరిగింది. మీరు పదణాలిస్తే నేను ఒప్పుకోను.' అనీ, మరొక రామదండులోవాడు, 'నేను ఇరవై ఒకటికి పైబడ్డవాణ్ణని, మొన్న ఎన్నికలట, అప్పుడు మాఊరి ఓట్లజాపితాలో నన్ను చేర్చారు తెలుసునా?' అనీ, మరొకభూతయ్య 'నాకు మీసమూ గడ్డమూ వచ్చింది చూడవయ్యా! ఇంకా పిల్లల్లో జమకడతానంటావు' అనీ, ఇంకొక బ్రహ్మచారిగాడు, 'నాకు పదహారోయమాట ఒడుగయిందయ్యా! ఇప్పటికి ఆరేండ్లయింది. కావాలంటే పేరావధాన్లగారినడుగు' అనీ దబాయించడం మొదలెట్టారు.

ఆఖరుకు శెట్టిగారికి విసుగుపుట్టి, మరీ చిన్నవాండ్లందరికీ పదణాలిచ్చి, యీపేచీకోరులనుకూడా పెద్దల్లో జమకట్టి, తలా రూపాయపావలా— సాలగ్రామదానం — ఇచ్చుకోని, అంతటితో విముక్తుడై, వారికందరికీ నమస్కారంచేశాడు. బ్రాహ్మలందరూ తృప్తులై, అప్పుడు ఆకలినికూడా మరిచిపోయి, తలాఒక పనసతో శెట్టిగారిని పునః ఆశీర్వదించి, జయసూచక మందహాసాలతో విడిదికి చేరారు.

ఆరోజు మధ్యాహ్నం సుష్టుగా భోంచేసి, మిగిలిన బియ్యమూ వ్యంజనాలూ అమ్మి, తలాఒకఅణా పంచుకోని, ఎండతీవ్రంగా ఉండడంచేత మూడుగంటలవరకూ నిద్రతీసి, సాయంత్రానికి, గావంచాలు, చెంబులకోటి సహా, 'జాః పరమేశ్వరా!' అని జండా ఎత్తేశారు.

· వారు నిష్క్రమించిన తరువాత ఊళ్ళో మంచాలు పోయినాయనీ, చెప్పులు పోయినాయనీ గోలబయలుదేరి వెతకగా చింతల్తోపులో దర్శనమిచ్చాయట!

త్రోవలో మనమూడుజట్లవారి బాతాఖానీలో, 'విశ్వనాథం! చూచావా? శెట్టి తత్త్వం!'

'మరే? ఆఖరుకు అంతా లేవదీశాంగా!

'సరేగాని, యీమాటు ఆ బ్రహ్మయ్యగాడు కనిపిస్తే బొక్కపెట్టాలి!'

అని సల్లాపాలాడుతూ, ఆరాత్రి పెద్దగ్రహారంలో మకాంవేసి, మర్నాడు రఘామెండ పడేసరికల్లా, కళేబరాలను ఊరుచేరవేశారు.

తాటిబెల్లపు పరిశ్రమ

ఈ పరిశ్రమయొక్క ఆర్థికములు

ఒక నూతన పరిశ్రమను ప్రారంభింపగోరునప్పుడు, ఎవరు గాని, ఆ పరిశ్రమయొక్క లాభనష్టములు పూర్తిగా యోచించక పూనుకొనజాలరు. అందువల్ల యిందును గురించిన దిగువ అంకెలు కొంతవరకు కాబోవు ఉత్పత్తిదారులకు తోడ్పడగలవు. అయితే యీ పరిశ్రమయందు లాభములు, పనిచేయువారి జాగ్రత్తను బట్టియు ప్రదేశమునుబట్టియు మారవచ్చును. అందువల్ల లాభములు అన్నిచోట్లను ఒకేమాదిరిగా నుండవని మనము గుర్తించవలెను. కాని యీ పరిశ్రమకు దిగువ విషయములు ఆగత్యములగుటచే, ఆర్థికములు ముఖ్యముగా వీనిపై నాధారపడియుండును.

(1) భూసారము (2) నీటి సౌకర్యములు (3) రసమును గీయువానియొక్కయు, బెల్లం వండువాని యొక్కయు తెలివితేటలు, (4) బెల్లముయొక్క ధరమార్పులు.

నూతనముగా నీ పరిశ్రమను ప్రారంభించగోరువారు, తొలుతనే తమకు దిగువ అంకెల దామాషాను లాభముగిట్టనిచో నిరుత్సాహపడరాదు. తాటి, ఈత, కొబ్బరి చెట్లున్నచోట్ల పెల్ల, పరిశోధనలు జరిపి, విస్తారము లాభముపడయుటకు అవకాశములు హెచ్చుగానున్నవి.

(1) తాటిబెల్లము

ఈ దిగువ వివరములు, తోళ్లవ్యాపార సంస్థకు నూపరింటెండెంటుగా నుండి, తాటిరసము నుండి చక్కరను, శ్రేష్ఠమైన బెల్లమును గురించి నవుడూరులో (పశ్చిమ గోదావరిజిల్లా) పరిశోధనలుజరిపి తయారుచేసిన కే. శేషాచలంచౌదరిగారి నివేదిక నుండి తీసికొనబడినవి.

ఈ చెట్లను గీతగీయుకాలము సుమారు 4 నుండి 4½ మాసములు (జనవరి 15 నుండి మే 15 లేక 31 వరకు సాగును) రోజు 1 కి ఒక్కొక్క చెట్టునుండి 10 పౌన్లు రసము వచ్చుచుండును. ఈ రసమునుండి నూటికి 12 పాళ్ళ చొ॥ బెల్లము తయారయ్యెను. ఈ ఋతువునందు మగచెట్లు మొదటి అర్థభాగములోను, ఆడచెట్లు రెండవ అర్థభాగములోను రసమును ఇచ్చును.

ఋతువుయొక్క 135 రోజులలో గీత రో 1 కి 30 చెట్లవంతున 60 చెట్లఫలితము. ఈ రోజులలో తయారైన బెల్లం 10 పుట్లు లేక 5000 పౌనులు పుట్టి 1 కి రు 20 చొ॥ అమ్మకంధర రు 200 లు ఉత్పత్తిఖర్చుల (కవులు చార్జీ వగైరా). మొత్తం. రు 105. విలువ 95. ఈపరిశ్రమయందు 135 రోజులు పనిచేసినవారికి కూలి రు 85. నికరలాభం రు 10.

(2) కొబ్బరిబెల్లము

మద్రాసు ప్రభుత్వము తరఫున కొబ్బరిబెల్లమును గురించి పెక్కు పరిశోధనలు జరిపిన శ్రీ వి. విశ్వనాథం, కె. గోవిందన్ నాయరుగారలిట్లు వ్రాయుచున్నారు.

“కొబ్బరిచెట్టునుండి కల్లుతీయుటకంటెను, కాయలు కాయనిచ్చి విక్రయించుటకంటెను కూడ బెల్లము తయారుచేయుట హెచ్చు లాభకరమని తెలుపగోరెదము. కొబ్బరిచెట్టునుండి రసమునుగీసి, మురగబెట్టిన కల్లుగాని, లేక ఆమధురరసమును చెడకుండ శ్రద్ధతీసికొని బెల్లముగాని, తయారు చేయవచ్చును. రసమును తీయనారంభించునెడల, నిక నా చెట్టుకాయల ఆదాయము వదలుకొనవలసినదే. కల్లు గీయుటకు, చెట్టు 1-కి రు 7-8-0 లు ప్రభుత్వమునకు చెల్లించి, లైసెన్సు తీసికొనవలసియున్నది.’

‘ఈ పరిశ్రమను గూర్చి మనము యోచించుటకు

ముందు కొబ్బరిచెట్టునుండి వచ్చు 3 విధములగు ఆదాయములను చర్చించి, ఏది శ్రేష్ఠమో నిర్ణయింతము దామాషాను ప్రతి మంచిచెట్టునుండియూ రోజుకు 2 సీసాలు లేక 3½ పౌనుల రసము దిగుచుండును. ఈ రసమును కాచుటవల్ల ½ పౌను బెల్లము తయారై, రోజుకు 3 కౌనుల చొ॥ సంవత్సరమునకు రు 17 ల ఆదాయము వచ్చును. ఇందులోనుండి చెట్టు స్వంతదారునకు రు 2 లు, కట్టెలు సంవత్సరము పోడుగునను కొనవలసివచ్చునని తలచి దానికి రు 4-8-0 లు మినహాయించినను, చెట్టు 1-కి పాలునకు రు 10-8 లు మిగులగలవు. ఈరసమును బెల్లమునకుగాక, కల్లుగా విక్రయించునెడల, సీసా 1-కి 4 పైసల చొ॥ పాలుకు రు 15 లు రాగలవు. ఇందులోనుండి చెట్టుయజమానికి అద్దె రు 2-8-0, ఆబ్కారీపన్ను 7-8-0 చెల్లించిన పిమ్మట, గీతగీసినవానికి చెట్టు 1-కి రు 5 లు మాత్రమే మిగులును. ఈ రెండు పద్ధతులనుమాని, చెట్టును కాయలు కాయనిచ్చునెడల, పాలుకు 100 కాయలు రాగలవు. వేయి కొబ్బరి కాయల ధర రు 50 లని తలచినను, ఇందువలన ఆదాయము రు 5 లు మాత్రమే రాగలదు. (దీనికి వేరు ఖర్చులు లేనందున, యీ ఆదాయము నికరమైనదే).

"కావున యీ 3 పద్ధతులలోను, నిస్సంశయముగా గీతగీయువానికి బెల్లపుపరిశ్రమ మిగుల లాభదాయకము."

—కృష్ణాపత్రిక.

—గజానననాయకుడు.

* * *

దిగంబర సామ్రాజ్యము చూపించు ఫిలిము

కాలిఫోర్నియాలో (అమెరికాదేశము) "ఇలీసియా" అని ఒకఫిలిం తయారుచేయబడినది. ఇందు దిగంబర సామ్రాజ్యము చూపబడినది. ఒక వార్తాపత్రిక లమ్ము బాలుడు దిగంబరులుండు ఒకశిబిరమునకు పోయినపుడొక పిల్లనుచూచును. వారిద్దరి ప్రేమకథ ఈఫిలిములో చిత్రించబడినది. ఇందులో; అన్ని రంగములలోను, చిత్రములు దిగంబర సంఘములలోని సభ్యుల స్నేహితుల మనస్సులు నొచ్చకుండునట్లు సరిచేయబడినవి. దీనిని బ్రిటనులో ప్రదర్శించనీయవలసినదని దిగంబర సమాజ సభ్యు లనేకులు ఘోషపెట్టినను, బ్రిటిషుఫిలిం సెన్సరు అధికారి ఎంతమాత్రము వలనుపడదని నిరాకరించెను. బ్రిటనులో ౨౫౦౦ బ్రిటిషు దిగంబరులకు ప్రతినిధియగు "నేషనల్ సన్ అండ్ ఏర్ అసోసియేషను" యొక్క కార్యదర్శినియగు ౩౫ ఏండ్లయువతి మేరియాలిల్లీ అను ఆమెకు చాల కష్టమనిపించెను.

అయినను ఈదిగంబరులకంత నిరాశలేదు. శాసనప్రకారము వారలు బహిరంగముగ జనులందరికిని ఈ ఫిలిమును చూపించుట తప్పైనను, దిగంబర సమాజ సభ్యులకును, వారలస్నేహితులకును రహస్యముగ చూపుటకు అభ్యంతరమేమియులేదు

—గోలుకొండపత్రిక.

* * *

ఫిలిం నటునికి పెద్దసైన్యం :

హాలీవుడ్ ఫిలిం నటీనటులలో చాలామందికి అనేక తరహాల 'వెర్రి' ఉంది. ఈ 'వెర్రి' వొక్కొక్కరికి ఒక్కొక్క విధంగా వుంటుంది. వాళ్ళవాళ్ళ వెర్రికోసం ఆ ఫిలిం స్టార్స్ డబ్బును వెనుకాముందూ చూడకుండా ఖర్చుచేస్తారు.

మొరటు స్వభావంగల భూమికలు వేయడానికి విక్టర్ మేక్ లాగ్లన్ ప్రపంచఖ్యాతి గడించాడు. ఇతడికి 700 మంది సైనికులున్న స్వంత సైన్యం ఉంది. ఈ సైన్యానికి తన ఆదాయంనుంచి మేక్ లాగ్లన్ 45 లక్షల రూపాయలు మదుపు పెట్టాడు.

మంచి పొడవుగా బలంగా ముఖంలో తేజస్సు మొరటుతనం వుట్టిపడుతూవుంటే 700 మందిని చేరాడు. ఈసైనికులకు తుపాకులు వొక్కటి లేవు గాని మిగిలిన తతంగమంతా ఉంది. ఈసైన్యానికి 250 గుర్రాలు ఉన్నవి. ఇందులో కొంత అశ్వదళపటాలం. కొందరు వాయుసేనా సైనికులు. వీరంతా బూడిద వర్ణము దుస్తులను ధరించి బారులుతీరి నడుస్తూవుంటే విక్టర్ మేక్ లాగ్లన్ మంచి గుర్రంయెక్కి దర్జాగా వెళ్తూ ఉంటాడు.

విక్టర్ మేక్ లాగ్లన్ సైన్యం ఫాసిస్టు పద్ధతుల మీద యేర్పాటై వుండంటూ ఆమధ్య ఒక పత్రిక తప్పు పట్టింది. కాని అది తప్పు అభిప్రాయమనీ. అమెరికా రాజ్యాంగ విధానమునకు బలముగా నిలువడము తప్ప మరొకందుకు యీసైన్యం యెటువంటి త్యాగముకూడా చెయదని విక్టర్ సమాధానం యిచ్చాడు.

—ప్రజాబంధు.

"ఆంధ్రభూమి" పుస్తకపీఠము

౧౯ ౮. గూడుమారిన కొత్తరికం

ఇదియొక చిన్నకథ. సాంసారికమైనది. శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రిగారిచే రచియింపబడినది. శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రిగారిచే రచియింపబడిన సాంసారిక కథయనుటతోడనే ఆంధ్ర కథాపాఠకులకు దాని ప్రాశస్త్యము మనమున తట్టును. శాస్త్రిగారు ఇదివరకు వారి చిన్నకథలను 'పూలదండ' అను పేరుతో సంపుటములుగ ప్రచురించుటకు సంకల్పించి ఒక సంపుటమును 'రెడ్డిరాణి' ముఖమున ప్రకటించిరి. అనేక ప్రశస్తాంధ్ర గ్రంథములవలె యీ ప్రశస్తాంధ్ర గ్రంథముకూడ ఆంధ్రుల మెచ్చుకోలునకు గురియయ్యెనే గాని కొనుగోలునకు గురికాలేదు. అగుట 'పూలదండ' ప్రచురణము ఒక సంపుటముతోడనే కొంకాకు వైచినది. ఇకమీదట సౌలభ్యము నిమిత్తము శ్రీ శాస్త్రిగారు ఏకథకి ఆకథ విడివిడిగా ప్రచురింప తలపెట్టినారు. సులభమగు ధరకు లభ్యమగునుగాన యీ విడివిడి కథాగ్రంథములనైన విరివిగ విలిచి పుస్తకప్రియులగు ఆంధ్రులు శాస్త్రిగారికి పోషణ ప్రోత్సాహములు కలిగింతురుగాక! శాస్త్రిగారిప్పుడు తలపెట్టిన విడివిడి కథల ప్రచురణములందు 'గూడుమారిన కొత్తరికం' అనునది తొలుతటిది. తొలిసారి కాపురమునకు వెళ్లిన తొయ్యలికథ. 'సోమసుందరము మలిపెళ్లాము రాజమ్మ, ఏకసంతానము వరసమ్మ కథానాయికురాలు. రామారావు ఆమెభర్త. కూతురు కొరకు రాజమ్మపొందిన తహతహ ఇందు చమత్కారముగ వర్ణింపబడినది. పాలికాపుచేత తొలినాడు కూతురుకు పళ్లుమెందలైనవి పంపి మలినాడు తాను తనభర్తతిరిగి పళ్లుమెందలైనవి పట్టుకొని వెళ్లిన పరిస్థితుల వర్ణనమును చూడగా మాతృహృదయము యొక్కలోతును భాతునకవి లెస్సగ్రహించియుండుట తేటతెల్లమగును. నాటితల్లి, తండ్రి, కూతుళ్ళసంభావన అపూర్వముగనుండి సంసారము ససారమైనదే అని అనిపించునదిగ నున్నది. తల్లితో పుట్టింటికి వెళ్లుటకు గాని, మగనితో అత్తింట ఉండిపోవుటకు గాని నిర్ణయించుకోలేక అటమటించిన వరసమ్మస్థితి వర్ణించు సందర్భమున కవిచూపిన లోకానుభవము అసదృశమైనదిగానున్నది. ఆమెభర్తను నిత్యము ప్రణయసాగరములో సోలలాడించుతీరు కవివాక్యములందు ఎట్లున్నదో పరికింపుడు: 'రోజూపొద్దున్న ఆమె, మొగుడు స్నానంచేశేటప్పుడు 'నీళ్లు వేడిగావున్నాయా, చల్లగా వున్నాయా?' అంటూ పైకి వంకవస్తుతూ గదిలోకి వెళ్ళి వీపుతోమేసి చక్కా వచ్చేస్తుంది. జరీసు తలతడుచుకొని వచ్చి పంచెకట్టుకునేటప్పటికి తనుచు కేసలైనా కొబ్బరినూనె కలిపి చేతులికి రాసుకుని సిద్ధంగావుండి తలదువ్వి బొట్టుపెడుతూవుంటుంది. బీరువాలోవున్న షర్టుతీసి బొత్తాలుపెట్టి అందిస్తుంది. కడపరాతి బల్లదగ్గిర డబుల్ పేము కుర్చీలో యిరికి కూచుని ఇంకొస్తా- ఇంకొస్తా అని కొసురుతూ కాఫీయిస్తూ, కబుర్లుచెబుతూ తానుగూడా చాలండీ, చాలండీ అంటూ పుచ్చుకుంటుంది. భోజనందగ్గిర అతను ఏకపంక్తికి రమ్మంటే ఎవళ్లేనా వస్తారేమో బాబూ అంటూనే గునిసిగునిసి కూచుంటుంది. ఏధోరణిలో నేనా పడి అతను మరిచిపోతే ఇవాళముందు మీరు భోంచెయ్యండి. అని జ్ఞాపకంచేసి, కొసరికొసరి పిలిపించుకొని 'యిలా అలవాటయిపోతే యెవళ్ళేనా వొచ్చినప్పుడూ, యెక్కడికేనా వెళ్ళినప్పుడూ వొక్కొక్కళ్ళమే కూచుని భోజనంచెయ్యవలసి వచ్చినప్పుడు సయిస్తుందా? అంటూనే కూచుని పదార్థాలకంటే కమ్మని కబుర్లు చెబుతూ, కబుర్లకంటే కమ్మని పదార్థాలు వడ్డిస్తూ మీరు గబగబా తినేస్తారు బాబూ అని మరికాస్త ఆలస్యంచేస్తూ భోంచేస్తుంది. అతను డ్రెస్సుచేసుకునే

టప్పటికి తమలపాకులు చిలకలు చుట్టి వొక్కొక్కటే అందిస్తుంది. తరవాత నిద్రపట్టిందాకా వెళ్ళి, అతను పైకి లెక్కతూవుంటే మళ్ళీ నూరై తేకాని కనపడను అని గిరులుపడుతూ బాలిపుతిరిగేదాకా అత్యుత్తమయినాలు చేరాడేసి చేసుకుని చూసి, ఘనూరు మంటూ యింటోకి వెడుతుంది. మళ్ళీ రెండున్నర అయిందంటే డికాషన్ తయారుచేసి, తమలపాకులు చుట్టి వెండికోపాలూ, సాసర్లూ, న్యాపులూ మిఠాయీ, మినపసున్ని- ఏదివుంటే అది ఆపీసా కడప రాతి బల్లమీదపెట్టి, పాలగిన్ని కుంపటిమీద పడేసి సిద్ధంగావుండి అతనువచ్చి కాళ్లుకడుక్కు నేటప్పటికి కాఫీ చేసేసి, పొద్దున్నలాగే పేముకుర్చీలో యిరికి కూచుని, వొకళ్ళ కొకళ్ళు—తాంబూలం అయినాక గుప్పుందాకొచ్చి, మిడుతూ మిడుతూ చూసి లోపలికి వెళ్ళిపోతుంది. మళ్ళీ సాయంత్రం యింటికి వచ్చేటప్పటికి యెదురుగావుండి టోపీ, కోటూ అందుకుని స్నానంఅవగానే భోజనం- యథాప్రకారమే, ఇక చెప్పడం యెందుకూ? పల్లెటూరి పిల్లయినా ఆమెకి నాగరిక విలాసాలన్నీ తెలుసు. గూడకట్టూ, బులబులాగ్గావుండే వాలుజడా, దుగ్గులకి తోడు లోలకులూ, కుంచెళ్ళకి సాయం చెంపసరాలూ- చికిలీచేసిన మన్మథబాణంలాగ యెదట మసులుతూవుంటే అతని ఆనందం యిక చెప్పడంయెందుకూ?' ఇట్లు కథ ఉల్లాసముగా నడచిపోవుచున్నది. కాలక్షేపమునకై చదువతగిన కథలలో ఇదిఅగ్రశ్రేణికి చెందునది. క్రౌను సైజున 60 పుటలు. వెల రెండు అణాలు. దొరకుచోటు : కళాభివర్ధనీ పరిషత్తు, ఇన్నిస్ పేట- రాజమండ్రి.

౧౯౯. ప్రత్యూషము

'ప్రాచీనపద్ధతులలోని మంచి నల్లియుంచి, యు ప్రాచీనవాఙ్మయములందలి మెఱుంగులనుగూడ గ్రహించి, వానికి తెలుఁగుదనమిచ్చి, నూతనమార్గముల నిర్మించుకొనుట సమీచీనమగు కార్యమని' నమ్మి శ్రీయుత కొమరవోలు వెంకటసుబ్బారావు గారు (బి.ఏ.) నూత్నవిధమగు ప్రబంధ మొకటి వ్రాయ సంకల్పించినదాని కీ ప్రత్యూషము ఫలము. ఇతి వృత్తము కేవలము ఉత్పాద్యమైనది. పాత్రల నామము లన్నియు ప్రకృతి ననుసరించి యున్నవి. ఆంధ్రభావ యందు ఆంతరార్థముగల కావ్యములలో నిది ఉత్తమ జాతికి చెందినదిగా నున్నది. యీగ్రంథమునుగూర్చి శ్రీయుత పింగళి లక్ష్మీకాంతము ఎం. ఏ. గారిట్లు అభిప్రాయ మిచ్చుచున్నారు : 'ఇందు ప్రతిపాదింపఁబడిన విషయము ప్రకృతి సంబంధమై అతి గంభీరమైనది. అది ప్రపంచించినరీతియు చాల హృద్యముగా నున్నది. శైలియు తదనుగుణముగా పం డినపడి ప్రాచీన ప్రబంధముల శైలిని తలపించుచున్నది. సర్వథా నిర్దుష్టమును రసవంతమును అయియున్నదీకావ్యము.' శైలికి కొన్ని పద్యములు గమనింపుడు :

కం. శ్రీపుంస వ్యవహారబద్ధమగు
  నీ సృష్టిన్ సుఖంబంచు సం
తాపంబంచు ద్వైతద జీవనవి
  ధానంబుల్ విధింపంబడెన్
బాపంబందును బుణ్యమంచు విధుతే
  ర్పాటయ్యెఁ బ్రాపంచిక
వ్యాపారంబుల కిట్లు చొప్పడియె
  మర్త్యాంశంబులున్ మాయలున్.

మ. కడుపా, నిండదు; తీర దాకలియు;
  నా కొంతున్ భుజింపంగ నో
చెడుగా! నీకటు బుద్ధిపుట్టెకే నిటు
  హింసింపంగ నే నెవ్వరిన్
బుడమిన్ గానవొ? మున్మువేన్నటచి
  సమ్మోదింప నీకేల? తా
పెడబాటోర్వఁ నేర్తురేసతులు ?
  లెవిన్నా! వీడుమీ నాపతిన్.

యీమచ్చు పద్యములు రెండును చదివినంతనే శబ్దప్రాసలకొఱకు పదములు వెదికికొను ప్రయత్నము యీగ్రంథకర్తచెంత ఇసుమంతయు గానరాకుండుట తేటతెల్లమగును.

ప్రేమవిజయమును ప్రస్ఫుటముచేయు నీయుత్తమ కావ్యమును ఉచితజ్ఞులగు జయపురము రాజావారు కృతినందుట ప్రశంసనీయముగ నున్నది. డెమ్మి సైజున 120 పుటలు. వెల రు 1-0-0. ప్రతులు వలయువారు గ్రంథకర్తపేర కాకినాడ వ్రాయునది. 1987-89 సంవత్సరపు బి.ఏ. పరీక్షలకు ఇది ఆంధ్ర విశ్వ విద్యాలయమువారిచే పాఠ్యగ్రంథముగా నిర్ణయింపబడినదని తెలిసికొనుటకు ఆనందించుచున్నాము.

Printed at The Andhrabhumi Printing Works, Vepery, Madras.
Editor & Publisher: Andra Seshagiri Rao. B.A.